జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 23 జూన్ 2025 | సంపుటి : 18 | సంచిక : 107 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### హర్మూజ్ జలసంధి మూసేస్తే..

దిల్లీ

ఇరాన్‌లోని అణుస్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్, అమెరికా దాడులతో అక్కడి పరిస్థితి క్షీణించింది. దీంతో ప్రపంచ చమురు మార్కెట్‌కు జీవనాడిగా ఉన్న హర్మూజ్ జలసంధిని మూసివేసేలా ఇరాన్ పార్లమెంటు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

2

### కలిసి పనిచేస్తేనే లాభం!

న్యూఢిల్లీ

పొరుగు దేశాలతో సంబంధాలు ఎల్లప్పుడూ సజావుగా సాగాలని ఆశించకూడదని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. పాలకులతో సంబంధం లేకుండా సంబంధాల్లో స్థిరత్వాన్ని నిర్మించడానికి తమ ప్రభుత్వం ప్రయత్నించిందని నొక్కి చెప్పారు.




## స్థానిక ఎన్నికల్లో పంచాయతీ సంఘటన్ కీలకం

- పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యతను ఆ ప్రతినిధులు తీసుకోవాలి
- కాంగ్రెస్ సర్కారు అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు పార్టీ పట్ల సానుకూలంగా ఉన్నారు
- కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై క్షేత్రస్థాయిలో విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించడానికి సంఘటన్ ప్రతినిధులు తోడ్పడాలి
- ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్

హైదరాబాద్

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీ సంఘటన్ కీలక పాత్ర పోషించాల్సి ఉందని ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై క్షేత్రస్థాయిలో విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించడానికి సంఘటన్ ప్రతినిధులు తోడ్పడాలని సూచించారు. కాంగ్రెస్ సర్కారు అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు పార్టీ పట్ల సానుకూలంగా ఉన్నారని చెప్పారు. ఆదివారం - మిగతా2లో

## ఆ విమానాలు నిలిపివేయడమే మంచిది

- ఎయిర్ ఇండియా బోయింగ్ 787%-%8 విమానాలపై అత్యధికుల ఆందోళన
- సమస్యలు పరిష్కారమయ్యేవరకు నిలిపివేయాలని 56 శాతం మంది సూచన
- అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత లోకల్ సర్కిల్స్ సర్వేలో వెల్లడి






## నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

- ఆర్వోబీలు, మెడికల్ కాలేజీలు, టిమ్స్‌పై దృష్టి పెట్టండి
- అధికారులకు మంత్రి కోమటి రెడ్డి ఆదేశాలు

## ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్

- ఇరాన్‌లోని ఫ్లోర్డో, నతాంజ్ అణుకేంద్రాలపై బంకర్ బస్టర్ బాంబులేసిన ట్రంప్ సేన
- ఇస్ఫహాన్ అణుకేంద్రంపై టోమాహాక్ క్రూజ్ క్షిపణులతో దాడి
- చరిత్రచూడని స్థాయిలో ప్రతిదాడిచేస్తామన్న ఇరాన్
- ఇరాన్ యుద్ధం ఆపకుంటే మళ్లీ దాడిచేస్తామన్న ట్రంప్
- అమెరికా జోక్యంతో భగ్గుమన్న ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధాగ్ని
- అగ్రరాజ్య దాడిని ఖండించిన ప్రపంచదేశాలు



వాషింగ్టన్/న్యూఢిల్లీ/మాస్కో:

పచ్చగడ్డి వేస్తే భగ్గున మండే శత్రుత్వంతో పరస్పర దాడులు చేసుకుంటున్న ఇరాన్, ఇజ్రాయెల్ మధ్యలోకి అగ్రరాజ్యం హఠాత్తుగా వచ్చి భీకరదాడులతో పశ్చిమాసియాలో యుద్ధజ్వాలలను మరింత ఎత్తుకు ఎగదోసింది. పర్వత గర్భంలో పటిష్టంగా, రహస్యంగా ఉన్న ఫోర్డో యురేనియం శుద్ధి కర్మాగారాన్ని బద్దలుకొట్టే లక్ష్యంతో అమెరికా యుద్ధవిమానాలు వేల కేజీల బరువైన అతిభారీ బాంబులతో విరుచుకుపడ్డాయి. ఇరాన్ రాజధాని సమీప ఫోర్డో అణుకేంద్రంపై శనివారం అర్ధరాత్రిదాటాక గంటలకు జీబీయూ-57 ఏ/బీ మ్యాసివ్ ఆర్డినెన్స్ పెనిట్రేటర్(ఎంఓపీ) గైడెడ్ బాంబులను - మిగతా2లో




# సర్వే నంబర్లు గల్లంతు!

- 1.26 లక్షల.. సర్వే నంబర్ల మాయంపై భూభారతి సదస్సుల్లో రైతుల ఫిర్యాదు
- 8 లక్షల దరఖాస్తుల్లో ఈ తరహావి 15%
- ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన తర్వాత ఆన్‌లైన్‌లో నమోదు కాని వైనం
- సాదాబైనామాల కింద రిజిస్ట్రేషన్లు కోరిన వారు 2.42 లక్షలు

హైదరాబాద్

ఒకటి కాదు...రెండు కాదు.. రాష్ట్రంలోని వ్యవసాయ భూములకు సంబంధించిన లక్షకు పైగా సర్వే నంబర్లు గల్లంతయ్యాయి. పాత రికార్డుల్లో ఉన్నా కొత్త రికార్డుల్లోకి ఇవి ఎక్కలేదు. ధరణికి ముందున్న మాన్యువల్ రికార్డుల్లో నమోదైన ఈ సర్వే నంబర్లన్నీ ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన తర్వాత ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న తమ భూముల సర్వే నంబర్లు కనిపించకపోవడంతో ఆయా సర్వే నంబర్లలో భూమి ఉన్న రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులు చేసుకున్నా ఫలితం లేకపోవడం, సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన భూభారతి సదస్సుల్లో ఈ రైతులందరూ మరోమారు దరఖాస్తు - మిగతా2లో



## నక్సల్స్‌ను వర్షాకాలంలోనూ నిద్రపోనీయం

- ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి
- ప్రతిసారి రుతుపవనాల సీజన్‌లో సహజంగా నక్సల్స్ రెస్ట్ తీసుకుంటూ ఉంటారని,
- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా



## కలిసి పనిచేస్తేనే లాభం!

- పొరుగు దేశాలకు జైశంకర్ సూచన
- ఏ దేశంతోనైనా పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పుడు చేతులెత్తేయకూడదు
- చైనాతో చాలా సంక్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయి
- వాటిని ఎదుర్కోవడానికి మన సామర్థ్యాలను పెంచుకోవాల్సి వచ్చింది

## 'రేషన్'కు 76,842 మంది అనర్హులు



- ఇకపై వారికి కోటా నిలిపివేత
- గత 6 నెలల్లో రేషన్ తీసుకోనివారి వివరాలను పరిశీలించిన అధికార యంత్రాంగం
- లబ్ధిదారుల్లో 76,842 మంది అనర్హులుగా తేలిన లెక్క
- ఈ వివరాలను జిల్లాలవారీగా కలెక్టర్లకు పంపిన పౌర సరఫరాలశాఖ

హైదరాబాద్

రాష్ట్రంలో అనుమానాస్పద రేషన్ కార్డులపై క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియ పూర్తయింది. గత 6 నెలల్లో రేషన్ తీసుకోనివారి వివరాలను అధికార యంత్రాంగం పరిశీలించింది. ఈ మేరకు లబ్ధిదారుల్లో 76,842 మంది అనర్హులుగా లెక్క తేలింది. ఈ వివరాలను పౌర సరఫరాలశాఖ జిల్లాలవారీగా కలెక్టర్లకు పంపించింది. కొద్ది - మిగతా2లో




## పన్నేతర ఆదాయం పెరగాలి

- గత ప్రభుత్వ పథకాలను ఒక్కటీ ఆపలేదు
- రూ.33,600 కోట్లతో కొత్త సంక్షేమ కార్యక్రమాలు
- మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

# సంపాదకీయం

## రాజకీయ దురుద్దేశ్యాలను ఎండగట్టాల్సిందే

బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయ నాయకులు మళ్ళీ వివాదం రేపి పబ్బం గడుపుకునే ప్రయత్నంలో ఉన్నారు. గతంలో ఉమ్మడి ఎపిలో బాబ్లీ గొడవ చేశారు. అది సమిసిపోయింది. తాజాగా బనకచర్ల దొరికింది. ఇప్పుడు దీనిని సాగదీస్తూ, సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసే యత్నాలు మొదలయ్యాయి. రాయల సీమకు నీరందిస్తామని జగన్‌తో లంచ్ మీటింగ్‌లో ప్రకటించిన కెసిఆర్ పార్టీ బిఆర్ఎస్ ఇప్పుడు బనకచర్లపై విమర్శలు అందుకుంది. బనకచర్ల అనేది వృథాగా పోతున్న గోదావరి నీళ్లను మాత్రమే నిల్వచేసే ప్రాజెక్ట్. దీని నిర్మాణంతో ఎగువన ఉన్న తెలంగాణలో నీటిని తరలించుకునే అవకాశం లేదు. పైన నీళ్లు లేకుంటే గోదావరి ఎండిపోతుంది. అప్పుడు బనకచర్లకు నీరు వెళ్లడం అసాధ్యం కూడా. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు ఒక్కటే. ఉమ్మడి ఎపి అయినా, విడిపోయి రెండు రాష్ట్రాలుగా వేరయినా రైతులు, ప్రజలు ప్రయోజనాలు పొందాల్సిందే. నిజానికి గోదావరిలో ఏటా వందల టిఎంసిల నీరు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయి. ఇలా మనం ఏటా వర్షాకాలంలో వృథాగా పోతున్న నీటిని చూసి చింతిస్తున్నాం తప్ప అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నించడం లేదు. కాళేశ్వరం పేరుతో కట్టిన ఆనకట్ట వృథాగా పోయింది. కేవలం కమీషన్ల కోసం కట్టి ఇంజనీరింగ్ ప్రతిభ అని చెప్పుకున్న కెసిఆర్, ఇప్పుడేమో, దానిపై విచారణ సాగగానే మాటమారుస్తున్నారు. కాళేశ్వరం సరిగా కట్టివుంటే, సరైన ప్రాంతంలో డిజైన్ చేసివుంటే గోదావరి నీళ్లను మనం ఉపయోగించుకునే వీలుండేది. కానీ ఇప్పుడది తెల్ల ఏనుగులా మారింది. రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి ఎలా వ్యవహరిస్తారన్న దానికి కాళేశ్వరం ప్రత్యేక ఉదాహరణ. బిబిసి సహా అనేక చోట్ల దీనిని మానవనిర్మిత అద్భుతంగా ప్రచారం చేసుకున్న కెసిఆర్, ఆయన బృందం ఇప్పుడు కేబినేట్ అనుమతితోనే నిర్మించామని మాటమార్చారు. నిజానికి గోదావరి జలాలను ఎంతగా వినియోగించుకుంటే అంతమంచిది. చుక్కనీరు కూడా సముద్రంలో కలిసి పోకుండా తెలంగాణ, ఎపిలు ఉమ్మడిగా ప్రణాళికలు సిద్దం చేయాలి. అంతేగాని వివాదాలు కాదు. దీనికోసం కేంద్రాన్ని కలవడం, సుప్రీం కోర్టుకు వెళ్లడం సరికాదు. ఈ వ్యయహారంలో చిచ్చురాజేసి చలి కాచుకోవాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు కూడా ఆమోద యోగ్యం కాదు. నిజానికి బనకచర్ల అనుసంధానంపై రగడను బీఆర్ఎస్ పార్టీ ప్రముఖంగా లేవదీసింది. ఆ పార్టీ అధికార మీడియాలో ప్రతిరోజూ వరసబెట్టి ఈ అనుసంధానానికి, ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేక కథనాలు వస్తున్నాయి. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ ఉపయోగించుకోగా మిగిలిన నీరే కిందకు పోతుందనే స్పృహ లేకుండా బీఆర్ఎస్ తీరు ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంభకోణం బీఆర్ఎస్ పార్టీ మెడకు చుట్టుకోవడంతో దాన్ని పక్కదారి పట్టించేందుకు బనకచర్ల వ్యవహారాన్ని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు దెబ్బ తిని నీటిని నిల్వ చేయక పోవడానికి, అవినీతిపై కమిషన్ విచారణ చేయడంతో వ్యూహాత్మకంగా బిఆర్ఎస్ బరితెగింపు రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై న్యాయ విచారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరై ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అయితే కాళేశ్వరం ఎపిసోడ్ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ పార్టీ బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై దుమ్మెత్తి పోస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి వాదనలు తీసుకుని వచ్చే వారి రాజకీయ దురుద్దేశ్యాలను ఎండగట్టాల్సిందే. ఈ నీటిని పూర్తిగా ఎలా నిలువరించాలో ఆలోచన చేయాలి. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లు కిందకు వస్తేనే ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకొనే వీలుంటుంది. అప్పుడే బనకచర్లకు నీరు వెళుతుంది. అంతే తప్ప సముద్రంలోకి వెళ్లదు. ఈ ఆలోచన మంచిదే. మహారాష్ట్ర కట్టిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తితేనే శ్రీరామ్‌సాగర్‌కు నీళ్లు వస్తున్నాయి. గోదావరి నదిలో దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తన వాటాకు మించి ప్రాజెక్టులు కట్టుకొంటే పై నుంచి అవసరమైన మేరకు నీళ్లు రాకుంటే అవి వృథాగా ఉండాల్సిందే. బనకచర్ల ద్వారా వృధానీటి తరలింపు సఫలమైతే నదుల అనుసంధానానికి అడుగు వేసిన వారం అవుతాం. కేంద్రం కూడా ఇలాంటి సమస్యలపై సత్వరంగా స్పందించి, ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో చర్చించాలి. అంతేతప్ప తాత్సారం చేయరాదు. చోద్యం చూడరాదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటివాటాల వివాదం అపరిష్కృతంగా ఉంది. కృష్ణా విషయంలో తరచూ కీచులాటలు తప్పడం లేదు. ఒకవేళ బనకచర్ల సాకారం అయితే కృష్ణాపై ఒత్తడి తగ్గుతుంది. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించిన 1486.85 టీఎంసీల్లో 957.85 టీఎంసీల నీళు తమవని తెలంగాణ చెబుతున్నది. ఇదే నిజమైతే...ఈ నీటిని నిలవచేయడానికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మించాలి. ట్రిబ్యునల్ నియామకమైతే దాని ముందు తన వాటాను గురించి వాదించవచ్చు. ప్రస్తుతం తను చెబుతున్న వాటా మేరకు కొన్ని ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఆమోదం కోసం కృషి చేస్తున్నది. తెలంగాణ కూడా గోదావరి జలాలను ఒడిసిపట్టే ప్రయత్నం చేయడంలో తప్పు లేదు. అయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా, ఇక్కడి నుంచి నీరు కిందికి పోతేనే వారి ప్రయత్నం ఫలిస్తుంది. ఎగువ రాష్ట్రాలు నిర్మించే ప్రాజెక్టులపై సాధారణంగా దిగువ రాష్ట్రాలు అభ్యంతరాలు చెబుతాయి. ఎందుకంటే దిగువన ఉన్న తమకు నీరు వస్తుందో రాదో అన్న భయం ఉంటుంది. ఆల్మట్టి, నారాయణపూర్ , బాబ్లీ ప్రాజెక్టులు ఇలా కట్టినవే. దీంతో కృష్ణా గోదవరుల్లో సకాలంలో నీరు రావడం లేదు. ఎగువన భారీ వర్షాలు పడి, ప్రాజెక్టుల్లోకి నీరు వస్తేనే కృష్ణమ్మ గలగలలు వినిపిస్తాయి. ఇదే క్రమంలో తెలంగాణ ప్రాజెక్టులు కడితే ఎపికి నష్టం తప్ప, ఎపి ప్రాజెక్టులు కడితే తెలంగాణకు నష్టం ఉండబోదు. పోలవరం వల్ల వరద ముంపు ఉందంటున్న తెలంగాణ నేతలు, దానినీరు మరింతగా రాకుండా కిందకు వెళితే మంచిదే అన్న విషయం ఆలోచించడం లేదు. దిగువన ఉండే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు కట్టుకొంటే ఎగువన వుండే తెలంగాణకు ఏ విధంగా నష్టం కలుగుతుందో బిఆర్ఎస్ నేత హరీష్ రావు చెప్పాలి. రాయలసీమకు నీళ్లు పారిద్దామన్న కెసిఆర్ ఈ పంచాయితీపై ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలి. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులకు వాడుకోగా ఏటా అపారమైన వరదనీరు వెల్లువెత్తుతుంది. ఈ వరదనీటిని వాడుకొనేందుకే గోదావరిపై బనకచర్ల అనుసంధానం రూపకల్పన చేస్తున్నారు. ఈ వివాదం జటిలం కావడానికి బిఆర్ఎస్ కారణం తప్ప మరొకరు కాదు. దీంతో పాటు జగన్మోహన్‌రెడ్డి కూడా బాధ్యులే. 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కృష్ణ జలాలు పంపకానికి తోడు, గోదావరి జలాల వాటాలు తేల్చేందుకు ట్రిబ్యునల్ వేయాలని తీర్మానం చేశారు. అయితే కృష్ణ జలాల ట్రిబ్యునల్ కోసమే కేసీఆర్ పట్టుబట్టారు. దానితో బీజేపీ 2023 ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం కృష్ణా ట్రిబ్యునల్ వేసింది. కానీ గోదావరి ట్రిబ్యునల్ ఇంతవరకు వేయలేదు. కేసీఆర్ లాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గోదావరి ట్రిబ్యునల్ కోసం కేంద్రం వెంట పడలేదు. సంవత్సరం గడచిపోయినా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా గోదావరి ట్రిబ్యునల్‌పై అంత పట్టుదలగా లేదు. గోదావరి ట్రిబ్యునల్ నియామకమై ఎవరి వాటాలు ఎంతో తేలిపోయి ఉంటే, ఇప్పుడు గోదావరి బనకచర్ల అనుసంధానంపై తెలంగాణ వ్యతిరేకించే అవకాశం ఉండేది కాదు. పైగా ఏ నదీ పరీవాహక ప్రాంతంలోనైనా చిట్టచివరన వుండే రాష్ట్రానికి మిగులుతో పాటు వరద జలాలపై హక్కులు లభిస్తాయి. ఇది గుర్తిస్తే మంచిది.

## 86.1 కిలోమీటర్ల మేర మూడు
# కొత్త కారిడార్లు

మొదటిపేజీ తరువాయి..

మరో 4 శాతం (రూ.783 కోట్లు) పీపీపీ పద్ధతిలో సమీకరించనున్నారు.
ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే హెచ్‌ఎంఆర్ ఫేజ్ II-ఎ కు ఆమోదం తెలిపి కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపిన విషయం తెలిసిందే. ఈ ఫేజ్ II-ఎ కింద 76.4 కిలోమీటర్ల మేర ఐదు కారిడార్లను రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 19న ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో భేటీ అయిన సందర్భంగా, ఫేజ్ II-ఎ ప్రాజెక్టుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో ప్రజా రవాణా అవసరాలు పెరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో 76.4 కిలోమీటర్ల మేర చేపట్టనున్న హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్ II-ఎ ప్రాజెక్టు ప్రాముఖ్యతను కేంద్ర మంత్రికి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రోడ్లపై రద్దీ తగ్గి ప్రయాణం సులభతరం అవుతుందని, సుస్థిర అభివృద్ధికి కూడా దోహదపడుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి జాయింట్ వెంచర్‌గా చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, జపాన్ అంతర్జాతీయ సహకార సంస్థ (జైకా), ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) వంటి సంస్థల నిధులతో పాటు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో (పీపీపీ) దీనిని చేపట్టనున్నట్టు కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. కాగా, హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్ I కింద 69.2 కిలోమీటర్ల మేర మూడు కారిడార్లను సుమారు రూ.22,000 కోట్ల వ్యయంతో నిర్మించి, ఇప్పటికే అందుబాటులోకి తెచ్చారు. ఇది ప్రపంచంలోనే పీపీపీ పద్ధతిలో చేపట్టిన అతిపెద్ద మెట్రో రైల్ ప్రాజెక్టుగా గుర్తింపు పొందింది.



## ఇరాన్‌పై అమెరికా
# బాంబుల వర్షం..

మొదటిపేజీ తరువాయి..

ఇజ్రాయిల్ దాడిలో ఇప్పటివరకు ఇరాన్లో 430 మంది ప్రజలు చనిపోయారు. 3000 మందికి పైగా గాయపడ్డారని ఆ దేశ డిప్యూటీ హెల్త్ మినిస్టర్ తెలిపారు. అయితే గతంలో ఇరాన్ పై రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించిన పెద్దన్న.. ఇలా హఠాత్తుగా యుద్ధంలోకి దిగి ఇరాన్ పై దాడి చేశారు . అయితే అమెరికా ఇరాన్‌పై దాడి చేస్తే ఎర్ర సముద్రంలో ప్రయాణించే యూఎస్ నౌకలను ధ్వంసం చేస్తామని హౌతీలు నిన్న అమెరికాకు వార్నింగ్ ఇచ్చారు .ఇజ్రాయిల్ ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో అమెరికా పాల్గొంటుంది అన్న వార్తల నేపథ్యంలో ఈ ప్రకటన చేసింది. తాజాగా అమెరికా ఇరాన్ పై దాడి చేసింది. ఇటీవలే హౌతీలు అమెరికా మధ్య సీజ్ ఫైర్ ఒప్పందం కూడా కుదిరింది . ఇరాన్‌లోని మూడు కీలక అణు కేంద్రాలపై అమెరికా విజయవంతంగా దాడులు పూర్తి చేసిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. "ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్" అణు కేంద్రాలే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని ఆయన శనివారం వెల్లడించారు. ఈ మేరకు ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక "ట్రూత్ సోషల్"లో ఒక పోస్ట్ చేశారు.
"ఇరాన్‌లోని ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్‌లతో సహా మూడు అణు స్థావరాలపై మేం చేపట్టిన దాడి చాలా విజయవంతంగా పూర్తయింది. మా విమానాలన్నీ ఇప్పుడు ఇరాన్ గగనతలం నుంచి బయటకు వచ్చేశాయి. ప్రధాన స్థావరమైన ఫోర్డోపై పూర్తిస్థాయి బాంబుల పేలోడ్‌తో దాడి చేశాం. అన్ని విమానాలు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు తిరుగు ప్రయాణమయ్యాయి. మా గొప్ప అమెరికన్ యోధులకు అభినందనలు. ప్రపంచంలో మరే ఇతర సైన్యం కూడా ఇలాంటి దాడి చేయలేదు. ఇప్పుడు శాంతికి సమయం ఆసన్నమైంది! ఈ విషయానికి మీరు ప్రాధాన్యత ఇచ్చినందుకు ధన్యవాదాలు," అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. ఇరాన్‌లో జరిగిన ఈ "అత్యంత విజయవంతమైన సైనిక చర్య" గురించి జాతినుద్దేశించి రాత్రి 10:00 గంటలకు వైట్‌హౌస్ నుంచి ప్రసంగించనున్నట్లు కూడా ట్రంప్ ప్రకటించారు. "ఇది అమెరికా, ఇజ్రాయెల్ మరియు ప్రపంచానికి ఒక చారిత్రక ఘట్టం. ఇరాన్ ఇప్పుడు ఈ యుద్ధానికి ముగింపు పలకాలి. ధన్యవాదాలు!" అని ఆయన మరో పోస్టులో తెలిపారు.

కాగా, ఇరాన్ తన అణు కార్యక్రమంపై చర్చలకు రావడానికి గరిష్టంగా రెండు వారాల సమయం ఇస్తున్నట్లు ట్రంప్ శుక్రవారం విలేకరులకు చెప్పారని జిన్హువా వార్తా సంస్థ గతంలో పేర్కొంది.గత వారం, ఇజ్రాయెల్ ఇరాన్ అణు కేంద్రాలు, సీనియర్ ఇరానియన్ నాయకులపై వైమానిక దాడుల ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ దాడుల్లో అనేక మౌలిక సదుపాయాలు ధ్వంసమవగా, డజన్ల కొద్దీ ఇరానియన్ సైనిక కమాండర్లు మరియు అణు శాస్త్రవేత్తలు మరణించారు. దీనికి ప్రతిగా, ఇరాన్ ఇజ్రాయెల్‌లోని వివిధ ప్రాంతాలపై క్షిపణి మరియు డ్రోన్ దాడులు నిర్వహించింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా తాజా దాడుల ప్రకటన ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ దాడుల అనంతరం ఇరాన్ ఎలాంటి ప్రతీకార చర్యలకు పాల్పడినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇజ్రాయెల్‌తో ఇకనైనా శాంతి ఒప్పందం చేసుకోవాలని కోరారు. దాడుల అనంతరం వైట్‌హౌస్ నుంచి ట్రంప్ జాతినుద్దేశించి ప్రసంగించారు. ఇరాన్‌పై అమెరికా దాడులను 'అద్భుతమైన సైనిక విజయం'గా అభివర్ణించారు. ఇరాన్ కీలక అణు ఇంధన తయారీ కేంద్రాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని, మధ్యప్రాచ్యంలో రౌడీలా వ్యవహరిస్తున్న ఇరాన్ ఇప్పుడు శాంతి నెలకొల్పాలని పేర్కొన్నారు. శాంతికి కనుక ఒకవేళ వారు అంగీకరించకుంటే భవిష్యత్ దాడులు మరింత తీవ్రంగా ఉంటాయని తీవ్ర హెచ్చరికలు చేశారు. మూడు నిమిషాలపాటు ప్రసంగించిన ట్రంప్ ఈ రాత్రి జరిగిన దాడి అన్నింటికంటే కష్టమైనది, అత్యంత ప్రమాదకరమైనదని పేర్కొన్నారు. ఇరాన్ నుంచి శాంతి ప్రకటన రాకుంటే మిగిలిన లక్ష్యాలను కూడా కచ్చితత్వంతో ఛేదిస్తామని నొక్కి చెప్పారు. ఇరాన్ కీలక అణు కేంద్రాలపై అమెరికా దాడి అనంతరం ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పందించారు. డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాన్ని ప్రశంసించారు. భూమ్మీద మరే దేశం చేయలేని పనిని అమెరికా చేసిందని ప్రశంసించారు. ఇరాన్ అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకోవాలనుకున్న ట్రంప్ సాహసోపేత నిర్ణయం అమెరికా అద్భుతమైన, ధర్మబద్ధమైన శక్తితో చరిత్రను మారుస్తుందని నెతన్యాహు పేర్కొన్నారు.



## ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం...

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైనిక చర్యకు బదులుగా దౌత్యపరమైన చర్చలను ఎంచుకోవచ్చని మార్కెట్లు ఆశించడంతో శుక్రవారం నాడు బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. అయితే, న్యూయార్క్‌లో ట్రేడింగ్ ముగిసే సమయానికి ధరలు తిరిగి పుంజుకున్నాయి. రోజువారీ చార్టులో ఏర్పడిన లాంగ్ లోయర్ షాడో, వారాంతంలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు ముందే ఊహించినట్లు సూచించింది.
రాబోయే వారాల్లో బంగారం ధర ఔన్సుకు 3,500 డాలర్ల నుంచి 3,700 డాలర్ల శ్రేణిలో ట్రేడ్ కావచ్చని నిపుణులు భావిస్తున్నారు. యాక్సిస్ సెక్యూరిటీస్‌కు చెందిన అక్షయ్ చించాల్కర్ మాట్లాడుతూ, స్పాట్ గోల్డ్ ధర 3,314 డాలర్లపైన ఉన్నంత కాలం, అది 3,770 డాలర్ల దిశగా మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఆప్షన్స్ మార్కెట్ కూడా బుల్లిష్ ట్రెండ్‌ను సూచిస్తోందని, చాలా మంది పెట్టుబడిదారులు ధరల పెరుగుదలపై పందెం కాస్తున్నారని ఇది తెలియజేస్తోందని ఆయన



వివరించారు.బంగారం ధరల పెరుగుదల వల్ల వెండి కూడా ప్రయోజనం పొందుతుందని, అయితే దాని పెరుగుదల నెమ్మదిగా ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. వెండి ధర 40 డాలర్ల వైపు పెరగవచ్చని, 33.68 డాలర్ల వద్ద మద్దతు లభిస్తుందని భావిస్తున్నారు. గత 10 సంవత్సరాలుగా వెండి, బంగారం మధ్య బలమైన సానుకూల సంబంధం ఉందని, సాధారణంగా వెండి బంగారం బాటలోనే నడుస్తుందని చించాల్కర్ పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో అమెజాన్ ఎట్‌హోమ్ డయాగ్నోస్టిక్స్

మొదటిపేజీ తరువాయి..

నని కంపెనీ తెలిపింది. ఆరెంజ్ హెల్త్ ల్యాబ్స్‌తో కలిపి ఈ సేవల్ని బెంగళూరు, ఢిల్లీ, గురుగ్రామ్, నోయిడా, ముంబై, హైదరాబాద్ నగరాల్లో ఈ సేవల్ని తీసుకొస్తు




న్నట్టు అమెజాన్ ఒక ప్రకటనలో తెలిపింది. అమెజాన్ మెడికల్ ద్వారా కంపెనీ తన ఫార్మసీ, క్లినికల్ సేవల్ని అనుసంధానం చేస్తున్నట్టు ప్రకటించింది. ప్రైమ్, నాన్-ప్రైమ్ మెంబర్స్ అందరూ టెలీమెడిసిన్ కన్సల్టేషన్ సర్వీస్, డెలివరీ బెనిఫిట్స్ పొందవచ్చునని పేర్కొన్నది. అమెజాన్ క్లినిక్ ద్వారా కస్టమర్లు లైసెన్స్‌డ్ డాక్టర్ల ద్వారా ప్రాథమిక వైద్య చికిత్సలను అందుకోవచ్చునని తెలిపింది.

## భారత్‌లో మహిళలు ఒంటరిగా తిరగొద్దు

మొదటిపేజీ తరువాయి..

తీసుకోవాలని స్పష్టంచేసింది.ఉత్తర తెలంగాణ, తూర్పు మహారాష్ట్ర నుంచి పశ్చిమ బెంగాల్ వరకు మావోయిస్టులు క్రియాశీలకంగా ఉన్నారని తెలిపింది.



జార్ఖండ్, తెలంగాణతో సరిహద్దు పంచుకునే ఛత్తీస్‌గఢ్ గ్రామాలు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, యూపీ, బీహార్, బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లో భారత ప్రభుత్వ అధికారులపై దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నది. భారతదేశంలోని పర్యాటక ప్రదేశాలు, ఇతర లొకేషన్స్‌లో లైంగిక నేరాలు పెరుగుతున్నాయని, ఆయా ప్రాంతాలకు మహిళలు ఒంటరిగా వెళ్లొద్దని అమెరికా ప్రభుత్వం హెచ్చరించింది.

## శ్రీశైలం ప్రాజెక్టుకు పోటెత్తిన వరద

మొదటిపేజీ తరువాయి..

ప్రస్తుతం శ్రీశైలం జలాశయానికి 60,587 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందని అధికారులు చెప్పారు. అయితే, డ్యామ్ నుంచి ప్రస్తుతానికి నీటిని వదలడంలేదని తెలిపారు. డ్యామ్



పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం నీటిమట్టం 854.20 అడుగులకు చేరింది. శ్రీశైలం జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 215.7080 టీఎంసీలు, ప్రస్తుతం 89.7132 టీఎంసీలకు చేరిందని అధికారులు వివరించారు. ప్రస్తుతం కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశామని చెప్పారు.

## పశ్చిమాసియాలో పెరిగి పోతున్న ఉద్రిక్తతలు

మొదటిపేజీ తరువాయి..

చేశాను" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాగా, అనూహ్య రీతిలో అమెరికా ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలపై బాంబు దాడులు చేయడం గమనార్హం. ఈ దాడులు ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ప్రతిస్పందనలకు దారితీశాయి. ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్‌లలోని తమ అణు కేంద్రాలపై అమెరికా జరిపిన దాడులను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఇది "క్రూరమైన సైనిక దాడి" అని, అంతర్జాతీయ చట్టాలను, ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను స్థూలంగా ఉల్లంఘించడమేనని అభివర్ణించింది. ఈ దాడుల నేపథ్యంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్యసమితిని, అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ)ను ఇరాన్ కోరింది.



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 23 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 107 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:54 AM , సూర్యాస్తమయం : 06:49 PM. దిన ఆనందాది యోగము : స్థిర యోగము, ఫలితము: శుభమైన దే కాని జాగ్రత్త అవసరము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భారత్‌లో మహిళలు ఒంటరిగా తిరగొద్దు

ఉత్తర తెలంగాణ, తూర్పు మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్‌లో ప్రయాణాలపై తమ పౌరులకు అమెరికా అడ్వైజరీ జారీచేసింది. ఈ ప్రాంతాల్లో భద్రతా ముప్పు ఉన్నట్టు పేర్కొన్నది. ఇక్కడ ప్రయాణించేందుకు అమెరికా ప్రభుత్వ అధికారులు ప్రత్యేక అనుమతి

మిగతా1 2లో..

## హైదరాబాద్‌లో అమెజాన్ ఎట్‌హోమ్ డయాగ్నోస్టిక్స్

హైదరాబాద్ సహా ఆరు నగరాల్లో ఇంటివద్ద నుంచే డయాగ్నోస్టిక్స్ సేవల్ని ప్రారంభిస్తున్నట్టు అమెజాన్ ఇండియా ఆదివారం ప్రకటించింది. అమెజాన్ యాప్ ద్వారా వినియోగదారులు ల్యాబ్ టెస్ట్‌లు, అపాయింట్‌మెంట్స్ షెడ్యూల్, ట్రాక్ చేయటం, డిజిటల్ రిపోర్టులను పొందటం.. వంటివి చేయవచ్చు

మిగతా 2లో..



# ఇరాన్‌పై అమెరికా బాంబుల వర్షం..

### భీకరంగా బీ2 బాంబర్లతో దాడులు

- ఫోర్డో, నటాంజ్, ఎస్ఫహాన్ అణు కేంద్రాలపై దాడి
- దాడులు మున్ముందు మరింత భీకరంగా ఉంటాయి..
- సైనిక చర్య విజయవంతంగా పూర్తి చేశామన్న అమెరికా అధ్యక్షుడు
- ఈ రాత్రి 10 గంటలకు జాతినుద్దేశించి ప్రసంగించనున్న ట్రంప్
- ఇరాన్ యుద్ధానికి ముగింపు పలకాలని డిమాండ్
- ప్రతీకార చర్యలకు పాల్పడితే తీవ్ర పరిణామాలుంటాయని ఇరాన్‌కు హెచ్చరిక
- ట్రంప్ నిర్ణయాన్ని చారిత్రాత్మకమన్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

శాంతి.. శాంతి.. అంటూనే ఎట్టకేలకు పెద్దన్న యుద్ధంలోకి దిగాడు. ఇరాన్ పై అమెరికా దాడి చేసింది. ఈ విషయాన్ని అధికారికంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ప్రధానంగా ఇరాన్ లోని మూడు న్యూక్లియర్ సైట్లపై దాడి చేసినట్లు ప్రకటించారు. B2 బాంబర్లతో ఫోర్డో, నటాంజ్, ఎస్ఫహాన్ అణు కేంద్రాలపై దాడి చేసినట్టు అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. ఇప్పుడు తమ ప్లేన్లు కూడా సేఫ్ గా తిరిగి వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రపంచంలో మరో ఏ దేశం సైన్యం కూడా ఇలా చేయగలిగి ఉండేది కాదు. ఇప్పుడు శాంతికి సమయం అని పోస్ట్ చేశారు ట్రంప్. ఆ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే నిన్నే మిస్సోరి ఎయిర్ బేస్ నుంచి పసిఫిక్ ద్వీపమైన గువం వైపు ఆరు B2 బాంబర్లను అమెరికా తరలించినట్లు అంతర్జాతీయ మీడియా తెలిపింది. ఈ నేపథ్యంలో తాజాగా ఇరాన్ పై అమెరికా దాడి విషయం బయటకు వచ్చింది. ఇక ఈ B2 బాంబర్ ప్రత్యేకత రిఫ్యుయలింగ్ చేయకుండానే 6000 నాటికలు మైళ్ళ కంటే ఎక్కువ దూరం ప్రయాణిస్తాయి. ఇందులో ఇద్దరు వ్యక్తులు ఉంటారు. 40 వేల పౌండ్ల కంటే ఎక్కువ పేలోడు సామర్థ్యాన్ని ఇది తీసుకువెళ్తుంది. బంకర్లు సొరంగంలోకి కూడా చొచ్చుకు వెళ్తాయి. ఈ బాంబర్లను నార్త్ రోప్ గ్రుమ్మన్ కంపెనీ తయారు చేసింది. ఇరాన్ ఇజ్రాయిల్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో టెహ్రాన్, తబ్రీజ్ నగరాలపై వైమానిక దాడులు జరిగాయి. ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్ పైకి ఇరాన్ ఆత్మహత్య డ్రోన్లు కూడా లాంచ్ చేసినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. కాగా మిగతా 2లో..

## పశ్చిమాసియాలో పెరిగిపోతున్న ఉద్రిక్తతలు

### చర్చలు, దౌత్య మార్గాల్లో శాంతిని పునరుద్ధరించాలన్న ప్రధాని మోదీ

### ఇరాన్ అధ్యక్షుడితో మాట్లాడిన ప్రధాని మోదీ

ఇరాన్ పై అమెరికా భీకర దాడుల నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరిగిపోతుండడం పట్ల భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఉద్రిక్తతలు తగ్గించి, దౌత్యపరమైన చర్యల ద్వారా శాంతిని పునరుద్ధరించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు నేడు ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు.ఈ సంభాషణ వివరాలను ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పంచుకున్నారు. "ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ పెజెష్కియాన్‌తో మాట్లాడాను. ప్రస్తుత పరిస్థితిపై మేమిద్దరం వివరంగా చర్చించుకున్నాం. ఇటీవల పెరిగిన ఉద్రిక్తతల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాను. తక్షణమే ఉద్రిక్తతలు తగ్గించాలని, చర్చలు, దౌత్యం ద్వారా ముందుకు సాగాలని తెలిపాను. ప్రస్తుత పరిస్థితుల్లో అదే మెరుగైన మార్గమని తెలిపారు. ప్రాంతీయ శాంతి, భద్రత, స్థిరత్వం త్వరగా పునరుద్ధరించాలని స్పష్టం

మిగతా 2లో..



## అణు కేంద్రాలపై అమెరికా దాడులకు టెహ్రాన్ ప్రతీకారం

- ఇజ్రాయెల్ లో ఆగకుండా మోగుతున్న వార్నింగ్ సైరన్లు
- టెల్ అవీవ్, జెరూసలెం నగరాలపై ఇరాన్ క్షిపణుల వర్షం
- 27 క్షిపణులతో ఇరాన్ దాడి, 11 మందికి గాయాలు
- అమెరికా చాలా పెద్ద తప్పు చేసింది.. ఫలితం అనుభవించాల్సిందే
- ఎర్ర సముద్రంలో అమెరికా నౌకలే మా టార్గెట్..
- హెచ్చరించిన ఇరాన్ అధికారిక మీడియా

కాగా ఇరాన్‌లోని మూడు కీలక అణు కేంద్రాలపై దాడి చేసిన కొన్ని గంటల్లోనే, ఇరాన్ ఆదివారం ఇజ్రాయెల్‌పై ప్రతీకార దాడులకు దిగింది. ఇరాన్ రెండు విడతలుగా మొత్తం 27 క్షిపణులను ఇజ్రాయెల్‌లోని హైఫా, టెల్ అవీవ్ నగరాలపై ప్రయోగించినట్లు సమాచారం. ఈ దాడుల్లో కనీసం 11 మంది గాయపడ్డారు. "ఇరాన్ మరోసారి క్షిపణులను ప్రయోగించడంతో ఇజ్రాయెల్ వ్యాప్తంగా సైరన్‌లు మోగుతున్నాయి" అని ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్) ట్వీట్ చేశాయి. ఇరాన్ గగనతల నిబంధనలను ఉల్లంఘించి అమెరికా అతి పెద్ద తప్పు చేసిందని, దీనికి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఇరాన్ అధికారిక మీడియా హెచ్చరించింది. తమ భూభాగంపై వైమానిక దాడులు జరపడంపై తాజాగా స్పందించింది. 'దాడులు మీరు మొదలు పెట్టారు.. మేం పూర్తిచేస్తాం' అని పేర్కొంది. ఇకపై అమెరికన్లకు, అమెరికా సైన్యానికి పశ్చిమాసియాలో చోటులేదని తేల్చిచెప్పింది. పశ్చిమాసియాలోని అమెరికన్లను, అగ్రరాజ్యం స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటామని స్పష్టం చేసింది. కాగా, ఇరాన్ లో అమెరికా వైమానిక దాడులకు తాము ప్రతీకారం తీర్చుకుంటామని హౌతీలు శపథం చేశారు. ఎర్ర సముద్రంలోని అమెరికా నౌకలపై ప్రతీకార దాడులు చేస్తామని హెచ్చరించారు. ఈ పరిణామాలతో పశ్చిమాసియాలో ఉద్రిక్తత మరింత పెరగనుంది.

## ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం...

### బంగారం ధరలు భగ్గుమనే అవకాశం!

పశ్చిమాసియాలో తాజాగా చెలరేగిన ఉద్రిక్తతలు

ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితిని మరింత తీవ్రతరం చేయడంతో బంగారం ధరలు భారీగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా వైమానిక దాడులు జరపడం పెట్టుబడిదారులలో తీవ్ర ఆందోళన రేకెత్తించింది. దీంతో వారు బంగారం వంటి సురక్షిత పెట్టుబడుల వైపు దృష్టి సారిస్తున్నారు.వాస్తవానికి, అమెరికా మిగతా 2లో..





# సన్నగిల్లుతున్న యూఎస్ ఆశలు

## వీసా నిబంధనలు మరింత కఠినం !

### అమలులోకి కొత్తవిధానాలు!

### ఐదు వర్కింగ్ డేస్‌లో అమల్లోకి..

యూఎస్ వీసా నిబంధనలు మరింత కఠినతరం అయ్యాయి. ప్రత్యేకించి విద్యార్థి వీసాలైన F-1, M-1, J-1 వీసాలకు దరఖాస్తు చేసుకునే వారు ఇప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాలి అనుకునే ఇండియన్ స్టూడెంట్స్‌కి అలెర్ట్. యూఎస్ వీసా(US Visa) నిబంధనలు మరింత కఠినతరం అయ్యాయి. ప్రత్యేకించి విద్యార్థి వీసాలైన F-1, M-1, J-1 వీసాలకు దరఖాస్తు చేసుకునే వారు ఇప్పుడు తమ సోషల్ మీడియా అకౌంట్స్(Social Media Accounts)ను 'పబ్లిక్'గా ఉంచడం తప్పనిసరి. ఇంతకీ అమెరికా ఇలాంటి కఠిన నిబంధనలు ఎందుకు తీసుకొచ్చింది?

కొత్త నిబంధనలను రూపొందించడానికి అమెరికా తాత్కాలికంగా అన్ని దేశాల్లోని తమ రాయబార కార్యాలయాల్లో F-1 వీసా అపాయింట్‌మెంట్లను ఇప్పటికే నిలిపివేసింది. ప్రస్తుతం స్టేట్ డిపార్ట్‌మెంట్ రిలీజ్ చేసిన ఈ కొత్త, కఠినమైన సోషల్ మీడియా గైడ్‌లైన్స్ ప్రకారం విద్యార్థి వీసా ఇంటర్వ్యూలను తిరిగి ప్రారంభించనున్నారు. దరఖాస్తుదారులు అందరూ తమ సోషల్ మీడియా అకౌంట్స్‌ను 'పబ్లిక్'లో ఉంచాలని రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లకు స్టేట్ డిపార్ట్‌మెంట్ స్పష్టం చేసింది. తద్వారా ఎంబసీ అధికారులు అప్లికెంట్స్ ఆన్‌లైన్ కార్యకలాపాలను చూడగలిగే అవకాశం ఉంటుంది. ఈ కొత్త విధానాలు ఐదు వర్కింగ్ డేస్‌లో అమల్లోకి వస్తాయి. కొత్త నిబంధనల ప్రకారం వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారి ఆన్‌లైన్ ప్రజెన్స్‌ను రాయబార కార్యాలయ సిబ్బంది క్షుణ్ణంగా రివ్యూ చేస్తారు. అప్లికెంట్స్ తమ సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను 'ప్రైవేట్'లో ఉంచకూడదు. ఇలా అమెరికా పౌరులు,

మిగతా 12లో..




## శ్రీశైలం ప్రాజెక్టుకు పోటెత్తిన వరద

మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో తెలంగాణ ప్రాజెక్టుల్లోకి వరద పోటెత్తుతోంది. పైనుంచి వస్తున్న వరద నీటితో జూరాల డ్యామ్ ఇప్పటికే నిండుకుండలా మారింది. ఈ సీజన్ లో రెండోసారి అధికారులు డ్యామ్ గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. దీంతో శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు చేరుకుంటోంది. శ్రీశైలం డ్యామ్ నెమ్మదిగా నిండుకుంటోంది.

మిగతా 2లో..



# 86.1 కిలోమీటర్ల మేర మూడు కొత్త కారిడార్లు

### కేంద్రానికి ప్రభుత్వం మెట్రో ఫేజ్ II-బి ప్రతిపాదనలు

హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు రెండో దశలో భాగంగా ఫేజ్ II-బి విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలను శనివారం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ మేరకు హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్‌ఏఎంఎల్) ఒక ప్రకటనలో తెలిపింది. అవసరమైన అన్ని పత్రాలు, వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలతో (డీపీఆర్‌లు) కూడిన ఈ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఆమోదించింది. ఫేజ్ II-బి కింద మొత్తం 86.1 కిలోమీటర్ల మేర మూడు కొత్త కారిడార్లను నిర్మించనున్నారు. దీనికి గాను రూ.19,579 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ వరకు 39.6 కిలోమీటర్ల మార్గాన్ని రూ. 7,168 కోట్లతో, జూబ్లీ బస్ స్టేషన్ (జేబీఎస్) నుంచి మేడ్చల్ వరకు 24.5 కిలోమీటర్ల మార్గాన్ని రూ. 6,946 కోట్లతో, జేబీఎస్ నుంచి శామీర్‌పేట్ వరకు 22 కిలోమీటర్ల మార్గాన్ని రూ. 5,465 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు.గతంలో సమర్పించిన ఫేజ్ II-ఎ (76.4 కి.మీ. పొడవున ఐదు కారిడార్లు) ప్రాజెక్టు మాదిరిగానే, ఈ ఫేజ్ II-బి ప్రాజెక్టును కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో (జాయింట్ వెంచర్) చేపట్టాలని ప్రతిపాదించారు. కేంద్ర ప్రభుత్వ జాయింట్ వెంచర్ ప్రాజెక్టు నిబంధనల ప్రకారం ఫేజ్ II-బి మొత్తం వ్యయం రూ. 19,579 కోట్లలో తెలంగాణ వాటా 30 శాతం.. అంటే రూ.5,874 కోట్లు, కేంద్రం వాటా రూ.3,524 కోట్లు (18 శాతం) ఉండనుంది. మిగిలిన 48 శాతం నిధులు (రూ.9,398 కోట్లు) అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి రుణాలుగా, మిగతా 2లో..



# రైతు పంట పెట్టుబడి సహాయానికి బాసటగా రైతు భరోసా పథకం

- శనివారం నాటికీ 246.86 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ
- కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 22, (ప్రజాజ్యోతి) :** వర్షాకాలం సీజన్ ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద రైతులకు నిధులు అందజేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం నాటికి నిర్మల్ జిల్లాలో మొత్తం అక్షరాల 246 కోట్ల 86 లక్షల 8 వందల 90 రూపాయల (246,86,00,890) రైతు భరోసా నిధులు విజయవంతంగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. జిల్లాలో ఉన్న మొత్తం 1,86,400 మంది రైతుల్లో 1,82,896 మంది ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా నిధులు చేరాయని వివరించారు. మిగిలిన రైతులకు త్వరలోనే నిధులు జమ కానున్నట్లు తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం ఈ పథకం లక్ష్యమని పేర్కొన్నారు. పెట్టుబడి భారం తగ్గడం వల్ల సాగు పనులను ముందుగానే ప్రారంభించేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారని చెప్పారు. చివరి గుంట భూమి వరకు రైతులకు రైతు భరోసా అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని కలెక్టర్ స్పష్టంచేశారు. పంట పనుల ప్రారంభానికి ముందే నిధులు జమ కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

# మైనర్ అమ్మాయిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎనిమిది మంది అరెస్ట్, రిమాండ్







- ఇచ్చోడ పోలీస్, షీటీం బృందం స్పెషల్ ఆపరేషన్
- బాధితురాలని శారీరకంగా, మానసికంగా వేధించిన యువ కులు
- గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్‌లో నిందితులపై పోక్సో కేసు
- నిందితులలో ఇద్దరు మైనర్లు, ఆరుగురు మేజర్లు
- నిందితుల వద్ద నుండి ఏడు మొబైల్ ఫోన్‌లు స్వాధీనం
- మహిళలకు అండగా ఆదిలా బాద్ షీ టీమ్ బృందం
- షీ టీం కొరకై 8712659953 నెంబర్‌కు సంప్రదించండి
- ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 22, (ప్రజాజ్యోతి) :** మైనర్ బాలిక పై లైంగిక వేధిం పులకు పాల్పడిన ఎనిమిది మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి నట్టు ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ తెలిపారు. ఇచ్చోడ పోలీస్, షీ టీం బృం దం స్పెషల్ ఆపరేషన్ నిర్వ హించి నిందితులను పట్టుకు న్నారని ఆమె పేర్కొన్నారు. బా ధితురాలని శారీరకంగా, మాన సికంగా యువకులు వేధించార ని, గుడి హత్నూర్ పోలీస్ స్టేష న్ లో నిందితులపై పోక్సో కేసు నమోదు చేయడం జరిగిందని, నిందితులలో ఇద్దరు మైనర్లు, ఆరుగురు మేజర్లు ఉన్నారని, నిందితుల వద్ద నుండి ఏడు మొబైల్ ఫోన్ లు స్వాధీనం చే సుకున్నట్లు తెలిపారు. అదిలా బాద్ సిటీ బృందం మహిళలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుం దని షీ టీం సహాయం కొరకు 87126 59953 నెంబర్ కు సం ప్రదించాలని ఆమె సూచించా రు.

**అభి యోగము పొందిన నిందితులు :**

1) మైనర్, s/o రుక్మాజీ. వయస్సు: 16 సంవత్సరాలు.
2) మైనర్, s/o శంకర్, వయస్సు: 15 సంవత్సరాలు.

(మైనర్లను ఇద్దరినీ ప్రత్యేకంగా రిమాండ్ సీడీతో గౌరవనీయ జువెనల్ కోర్ట్ జడ్జి, ఆదిలాబాద్ ముందు హాజరు పరచడం జరిగింది).

A1) సజ్జన్వార్ వంశీ కృష్ణ(20), s/o సజ్జన్వార్ బ్రహ్మం.
A2) పవార్ తరుణ్(18), s/o పవార్ ఐనేశ్ ట దినేశ్.
A3) సాబ్లే బాలవంత్ సింగ్(18), s/o సాబ్లే లఖన్ సింగ్.
A4) గుండల్వార్ వరుణ్(18), s/o గణపతి.
A5) కారడ్ సుధీర్(28), s/o కారడ్ తుల్సిరామ్.
A6) ముర్కుటే విట్టల్(23), s/o విష్ణు.

**వివరాలిలా ఉన్నాయి :** ఒక మైనర్ అమ్మాయితో చిన్న నాటి నుండి స్నేహం పేరుతో ద గ్గరై అమ్మాయితో సోషల్ మీ డియా లో సెల్ ఫోన్ సహాయం తో మైనర్ యువకుడు చాటింగ్ చేయడం జరిగింది.ఆ మైనర్ అమ్మాయితో చేసిన చాటింగ్ ను తల్లిదండ్రులకు ప్రజలకు తెలియజేస్తానని బెదిరించి, అ మ్మాయితో నగ్నంగా వీడియో కాల్ చేయాలని బెదిరించి, దానిని రికార్డు చేసి, మైనర్ అమ్మాయి వీడియోను తన స్నే హి తులకు ఒకరి తర్వాత ఒక రికి పంపించి రాక్షసానందం పొంది, అమ్మాయిని లైంగికంగా, మానసికంగా వేధించిన ఎనిమిది మందిపై గుడిహత్నూ ర్ పోలీస్ స్టేషన్ లో పోక్సో కేసు నమోదు అయిందని ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. వివరాలలో మైనర్ బాధితురాలి తం డ్రి ఫిర్యాదు మేరకు గుడిహ త్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందని, మైనర్ బాధితురాలిని స్నేహం పేరుతో సోషల్ మీడియా లో చాటింగ్ చేసిన మైనర్ యువకుడు, ఈ చాటింగ్ ఆధారంగా మైనర్ అ మ్మాయిని వేధించడం, బ్లాక్మె యిలింగ్ కి పాల్పడుతూ, తన తో నగ్నంగా వీడియో కాల్ మా ట్లాడాలని, లేనియెడల చాటిం గ్ తల్లిదండ్రులకు, ప్రజలకు, సోషల్ మీడియా లో ఉంచు తానని బెదిరించగా, బాధితు రాలు నగ్నంగా వీడియో కాల్ చేసిన సందర్భాన్ని రికార్డు చే సుకుని తన స్నేహితులైన మి గిలిన నిందితులతో పంచుకొని రాక్షసానందాన్ని పొందారు. ఈ సందర్భంగా నిందితులు మహి ళను వేధించడం, మహిళతో అసభ్యంగా ప్రవర్తించడం, మ హిళను లైంగికంగా వేధించడం లాంటివి చేయడంతో షీ టీం బృంద సహాయంతో, గుడిహ త్నూర్, ఇచ్చోడ పోలీసులు సీఐ బండారి రాజు ఆధ్వర్యం లో పైన పేర్కొన్నటువంటి ఎని మిది మందిని అందులో ఇద్దరు మైనర్ లను న్యాయమూర్తి ముందు ఉంచగా రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలి పారు. మహిళలకు అండగా ఆదిలాబాద్ షీ టీం బృందం ఎ ల్లవేళలా సహకరిస్తుందని, మ హిళలు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా 8712659953 నెంబర్ కి సంప్రదించాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలు చేసే పనులపై ఓ కంటితో కనిపెడు తూ ఉండాలని, వారి ప్రతిఒక్క అంశాన్ని పరిగణిస్తూ ఉం డాలని తెలిపారు.

# బోథ్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరేస్తాం



- స్థానిక సంస్థల్లో నిజమైన కార్యకర్తలను గుర్తిస్తాం
- ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్




**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 22, (ప్రజాజ్యోతి) :** బోథ్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ జెండాను స్థానిక సంస్థల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి కార్యకర్తలకు అండదండలుగా ఉంటామని అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ గారు అన్నారు. ఆదివారం తల మడుగు మండలం లోని ఉమ్డం అయుషా గార్డెన్లో బోథ్ నియోజక వర్గ స్థాయి బి జెపి కార్యకర్తలు సమావేశం ని ర్వహించారు. ఈ సమావేశం లో ఆదిలాబాద్ శాసన సభ్యు లు పాయలు శంకర్, బిజెపి జి ల్లా అధ్యక్షులు పతంగిబ్రహ్మ నంద్ తో కలిసి ఎంపి నగేష్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపి మాట్లాడు తూ నియోజకవర్గంలో గడిచిన 30 సంవత్సరాలుగా తనకున్న సుదీర్ఘ రాజకీయ అనుభవం తో ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరి గురించి, కార్యకర్తల గురించి తనకు అన్ని విషయాలు తెలు సు అని, ఎవరు పార్టీకి అను కూలం, ప్రతికూలం గా వ్యవ హరించిన విషయమై నాకు అన్ని విషయాలు సమాచారం ఉంటుందని దాని ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్య కర్తలకు న్యాయం జరిగేలా చ ర్యలు తీసుకుంటామని, అండ గా ఉంటామని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌ న్సిల్ మెంబర్ మాజీ జడ్పీటీసీ తాటి పెల్లి రాజు, బోథ్ నియో జకవర్గంలోని నేరేడి గొండ, బోథ్, సోనాల, బజార్ హత్నూ ర్, ఇచ్చోడ, గుడి హత్నూర్, తాంసి, తలమడుగు, భీంపూర్ తదితర మండలాలకు చెందిన పార్టీ మండల అధ్యక్షులు, జి ల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బందిని కోల్పోవడం బాధాకరం

- గుండెపోటుతో కానిస్టేబుల్ పద్మా వార్ ప్రకాష్ మృతి
- కానిస్టేబుల్ అంతః క్రియలలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్
- తక్షణ సహాయం కింద కుటుంబ సభ్యులకు 30,000 ఆర్థిక సహాయం
- కుటుంబ సభ్యులకు జిల్లా పో లీస్ యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని హామీ



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 22, (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న 1998 బ్యాచ్ కు సంబంధించి న కానిస్టేబుల్ పద్మావార్ ప్రకా ష్ ఉట్నూరు నుండి ఆదిలాబా ద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు కోర్టు విధుల నిమిత్తం వస్తున్న సందర్భంలో ప్రయాణంలో బ స్సు లో గుండెపోటు రావడం తో ఇంద్రవెల్లి వద్దకు రాగానే అంబులెన్స్ లో ఆదిలాబాద్ లోని రిమ్స్ ఆసుపత్రికి తరలిం చారు. బస్సులో ప్రయాణికులు సిబ్బంది సిపిఆర్ చేసి బతికిం చే ప్రయత్నం చేసినా ఎలాంటి ఉపయోగం లేక పోయింది. ఆ స్పత్రి వర్గాలు ప్రకాష్ మరణిం చినట్లు ధృవీకరించారు. ఈ సందర్భంలో ఉట్నూర్ టౌన్ కు చెందిన ప్రకాష్ అంతక్రియలలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ స్వయంగా పాల్గొని పార్తివదేహానికి పూలతో నివా ళులర్పించారు. ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బందిని కోల్పోవడం బాధా కరం అని తెలుపుతూ, యుక్త వయస్సులో ఎలాంటి అనారో గ్య బారిన పడకుండా సిబ్బంది వ్యాయామం నిర్వహిస్తూ ఆరో గ్యాన్ని కాపాడుకుంటూ ఉండా లని తెలిపారు. తక్షణ సహా యం కింద కుటుంబ సభ్యుల కు అంతక్రియల ఖర్చుల నిమి త్తం 30 వేల రూపాయలను అందజేశారు. కుటుంబ సభ్యు లకు ఎలాంటి అసౌకర్యం కలిగిన, ఎలాంటి సమస్యలు న్నా జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. స్వర్గస్తులైన ప్రకాష్ కు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమా ర్తె ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు సిహెచ్ కరుణాకర్ రావు, జి మొగిలి, ఎస్సై మనో హర్ సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.



## డిజిటల్ విద్యలో ముందడుగు

- బడిబాటలో 'మైండ్‌స్పార్క్' ప్రత్యేక ఆకర్షణ



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 22, (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని వివిధ పాఠశాలలలో బడిబాట కార్యక్రమాన్ని ప్రభు త్వ ఆధ్వర్యంలో ఘనంగా ని ర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యా పట్ల అవ గాహన పెంచేందుకు, హాజరు శాతాన్ని మెరుగుపర్చేందుకు బడిబాట ప్రధాన పాత్ర పోషిస్తు న్నది. ఈ క్యాంపెయిన్‌లో మైం డ్‌స్పార్క్ ప్రోగ్రామ్ ను కేంద్ర బిందువుగా నిలిపి, డిజిటల్ లెర్నింగ్‌కు ఉన్న ప్రాధాన్యతను బలంగా ప్రతి బింబించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలు అవుతున్న డిజిటల్ లెర్నింగ్ ప్రోగ్రామ్ 'మైండ్ స్పా ర్క్' గురించి తల్లిదండ్రులు, వి ద్యార్థులకు పరిచయం చేయ డం జరిగింది. గణితం, భాషా నైపుణ్యాలపై ఆసక్తి పెంచు తూ విద్యార్థుల సొంతంగా అ భ్యసించేందుకు ఇది అవకాశా న్ని కల్పిస్తోంది. మైండ్‌స్పార్క్ ద్వారా విద్యార్థులు వారివారి స్థాయికి అనుగుణంగా అభ్య సించుతూ, తమ ప్రతిభను మె రుగుపరచుకుంటు న్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన కం ప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యా ర్థులు ఈ సాఫ్ట్ వేర్ సాయంతో క్రమబద్ధంగా అభ్యాసం కొనసా గిస్తున్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణతో ఈ టెక్నాలజీ ఆధా రిత లెర్నింగ్ మోడల్ ద్వారా విద్యా ప్రమాణాల్లో గణనీయమైన అభివృద్ధి కనబడుతోంది. పాఠశాలప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ "బడిబాట వంటి కార్యక్రమాలు విద్యార్థుల హాజరును పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని అన్నారు. మైండ్‌స్పార్క్ వంటి డిజిటల్ విద్యా పద్ధతులు వి ద్యార్థులకు సులభంగా అర్థ మయ్యేలా చేయడంతోపాటు, వారి నైపుణ్యాలు, పరిజ్ఞానం మెరుగవుతాయి" అని తెలంగాణ మైండ్‌స్పార్క్ లీడ్ మేనే జర్ వికాస్ రాజ్ పేర్కొన్నారు.

## సెక్టోరియల్ అధికారి యు తిరుపతికి సెటా ఆధ్వర్యంలో సన్మానం



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 22, (ప్రజా జ్యోతి) :** స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అ సోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా కమిటీ సెక్టోరియల్ అధికారిగా నియ మితులైన యూ. తిరుప తి ని ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని మామ్స్ కిచెన్ బ్యాంక్వె ట్ హాల్ లో సమావేశమై ఘ నంగా సన్మానించారు. ఈ స మావేశంలో సేట జిల్లా అధ్యక్షు డు, ప్రధాన కార్యదర్శిలు బుక వెంకట్, బి.శ్రీనివాస్‌లు మా ట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సెక్టోరియల్ అధికారిని కోరారు. ఈ కార్యక్ర మంలో సేట రాష్ట్ర కోశాధికారి గడుగు మహేందర్, సెటా జిల్లా గౌరవ అధ్యక్షులు చందన్ బాబు, సేట నాయకులు ప్రశాంత్, పి.శ్రీనివాస్, గోపాల్, షైనీల,లు పాల్గొన్నారు.

## కుమ్రం భీం విగ్రహంకు లక్ష రూపాయల విరాళం అందించిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ జూన్ 22(ప్రజాజ్యోతి) :** జల్ జంగల్ జమీన్ పోరాటయోధుడు ఆదివాసి అడవి బిడ్డ కొమురం భీం విగ్రహ ఏర్పాటు ఒక లక్ష రూపాయలు విరాళం అందిస్తున్నట్లు ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల ఎదురుగా త్వరలో ఏర్పాటు చేయనున్న ఆదివాసీల ఆరాధ్య దైవం కుమ్రం భీం విగ్రహంకు,ఉట్నూర్ మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో సార్మేడీలు, నిర్వహణ కమిటీ సభ్యులకు, తనవంతు సహాయంగా 1లక్ష రూపాయల విరాళాన్ని అందించారు. విగ్రహం ఏర్పాటు చేసే ఆవరణలో పూల మొక్కలు ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సార్మేడిలు మెస్రం వెంకటరావు (కేస్లాపూర్), మెస్రం దుర్గు(గిన్నెర), దేవుషావ్ నర్సాపూర్ (బి),నిర్వహణ కమిటీ అధ్యక్షుడు మెస్రం దేవురావు, కార్యదర్శి కోట్నక్ బారికరావు,సభ్యులు మెస్రం ఆనంద్ రావు, కాథ్లే ప్రభాతరావు,కోట్నాక్ కోసేరావు, తదితరులు ఉన్నారు.

## వాసవి క్లబ్ రజితోత్సవం సందర్భంగా డాన్ టు డస్క్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు



**ఖానాపూర్ జూన్ 22 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్లో వాసవి క్లబ్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన రజితోత్సవం సందర్భంగా డాన్ టు డస్క్ ప్రోగ్రామ్ లో భాగంగా ఖానాపూర్ వాసవి క్లబ్ వనిత క్లబ్ల ఆద్వర్యంలో వాసవి మాత ఆలయంలో గల గరుడ స్తంభం ఏర్పాటు, 1000 లీటర్ ల వాటర్ ట్యాంకు ఒక వికలాంగునికి నిత్యావసర వస్తువులు, ఇద్దరు రైతులకు సన్మానం, అవసరమైన విత్తనాలు, చెప్పులు కుట్టేవారి ద్దరికీ చెరో నిలువు గొడుగులు అందజేశారు ఖానాపూర్ లో వాసవి క్లబ్ స్థాపించి 25 సంవత్సరాలు నిండిన సందర్భంగా క్లబ్బును ముందుంచి నడిపించిన పాత అధ్యక్షుల అందర్నీ ఈ సందర్భంగా చీఫ్ గెస్ట్ చేతులమీదుగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వి ఎన్ గోల్డెన్ స్టార్ కేసీజిఎఫ్ అంచూరి శ్రీనివాస్ గవర్నర్ వి ఎన్ గోల్డెన్ స్టార్ గట్టు రాణి విఎన్‌కేసిజి ఎఫ్ ఎనిమల మనోజ్ కుమార్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ విఎన్‌కేజిఎఫ్ మానుక రాజేంద్రప్రసాద్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ విఎన్‌కేసిజి ఎఫ్ రావికంటి పవన్ కుమార్ డిస్టిక్ క్యాబినెట్ ఆఫీసర్ డిప్యూటీ గవర్నర్ విఎన్ కే సి జి ఎఫ్ మహజన్ జితేందర్ రీజియన్ చైర్మన్ విఎన్ కె సి జి ఎఫ్ కొత్త సునీల్ ,జోన్ చైర్మన్ గోలి పద్మజ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చిటికెశి రవీందర్, సెక్రటరీ చిటికెశి సతీష్ కుమార్, కోశాధికారి కూరగాయల సతీష్ కుమార్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎర్ర సుధాకర్ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కటకం స్వరూప రాణి, సెక్రెటరీ నీలి శ్రీలత, కోశాధికారి మార రమ క్లబ్ పాత అధ్యక్షులు వాసవి క్లబ్ వనిత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

- స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి




**దేవరకద్ర జూన్ 22 ప్రజా జ్యోతి** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని ఇందులో ఎటువంటి సందేహం లేదని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం కౌకుంట్ల మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల (చాకలి పద్మ, బోయ మండ్ల దాసమ్మ ) నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండ్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని అన్నారు, గత ప్రభుత్వం చేసిన అప్పులకు, మిత్తిలు కట్టుకుంటూనే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి, చిప్ప చేతికిచ్చిన ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తున్నామన్నారు, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనాస్, సన్న బియ్యం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల, దౌర్భాగ్య ఎమ్మెల్యే పాలనలో అప్పంపల్లి గ్రామంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని గత ప్రభుత్వ తీరుపై ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం



నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఆయన చెప్పారు. ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కథలయ్య, కురుమూర్తి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కిషన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**అడ్డాకుల, జూన్ 22 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1989-90 సంవత్సరంలో 10 వ తరగతి చదివిన (పూర్వ విద్యార్థులు) ఆదివారం క్రిస్టియన్ పల్లి లోని న్యూ గ్రాండ్ హోటల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. 35 ఏండ్ల తరువాత మళ్ళీ అందరూ కలిసి పాత జ్ఞాపకాల నెమరు వేసుకుంటూ, వారి వారి మంచి మంచి తీపి గుర్తులను ఒకరికి ఒకరు పంచుకున్నారు. అనంతరం ఆటపాటలతో అలరించారు. తోటి మిత్రుడు కే.బీ సత్యనారాయ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివదేవా చారి, రమేష్ , చంద్ర శేఖర్ కెంచే, లక్ష్మీ నరసింహ, అన్వర్ పాషా, రాజగౌడ్, రజిత, భాగ్య, మంజుల, బాలింగ,



పద్మ, రషీద, షాహీన్, షాజహాన్, ప్రభాకర్, శ్రీనివాసరెడ్డి, అచ్యుత రెడ్డి, రాజు, పెద్దరాములు, నేతాజీ, రాజగౌడ్, నారాయణ, నర్సింహులు, ప్రభాకర్, ఆదామ్, వరలక్ష్మి, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు
# పదవి విరమణ తప్పనిసరి: ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర జూన్ 22 ప్రజా జ్యోతి** ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరిగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో మండల పరిధిలోని డోకూర్ గ్రామంలో తెలుగు పండిత్ ఉపాధ్యాయులుగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ గోవర్ధన్ రెడ్డి సతీమణి దమయంతి పదవి విరమణ పొందినందుకు ఎమ్మెల్యే పాల్గొని ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు విద్య అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు. పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు ఖాళీ సమయంలో విద్యార్థులకు పాఠాలు చెప్పేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి రాఘవేంద్ర రెడ్డి పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫరూక్ అలీ, రాంపండు మండల విద్యాశాఖ అధికారి మండలం బలరాం, కొండ శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు అధికారులు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

- రేణుక హత్య ఉదాంతంపై వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి




**వనపర్తి ప్రతినిధి, జూన్ 22 (ప్రజా జ్యోతి):** పెద్దమందడి మండలం గట్ల ఖానాపురంలో ఇటీవల జరిగిన రేణుక హత్య ఉదాంతానికి సంబంధించిన వివరాలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి తెలుసుకున్నారు. ఆదివారం గట్లఖానాపురం గ్రామంలోని బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి వారితో మాట్లాడారు. గతంలోనే భర్త చనిపోయిన రేణుక నేడు హత్యకు గురికావడం వారి సంతానం ముగ్గురు ఆడపిల్లలు, ఇద్దరు మగ పిల్లలు మొత్తం ఐదు మంది అనాధలు అయ్యారని వారిని ఆదుకోవాలని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న వెల్టూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య మనవడు ఆంజనేయులు ను ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే చికిత్స నిమిత్తం రూ. 2లక్షల 50 వేల విలువగల ఎల్ఓసి అందజేశామని ఇకపైన ఏదైనా వైద్య సేవలు అవసరమున్న తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందలు మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాలనాగయ్య, మాజీ ఎంపిటిసి దామోదర్, మాజీ సర్పంచ్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- భీమ ఫేస్ 2 కెనాల్‌కు నీటిని విడుదల చేసిన దేవరకద్ర, వనపర్తి శాసనసభ్యులు
- 92,000 ఎకరాల ఆయకట్టుకు అందనున్న సాగునీరు
- ముందస్తు నీటి విడుదలతో అన్నదాతల ఆనందం



**వనపర్తి ప్రతినిధి, జూన్ 22 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అన్నదాతల శ్రేయస్సునే పరమావధిగ నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని



వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం భీమ ఫేస్ 2 స్టేజ్ 1 వద్ద వారు మోటార్లను ప్రారంభించి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో పండగ వాతావరణం నెలకొందని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ బియ్యం, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, లాంటి అనేక పథకాలతో నేడు గ్రామ గ్రామాన ప్రభుత్వ పండగ వాతావరణం నెలకొందని వారు అన్నారు. నేడు భీమ ఫేస్ 2 ద్వారా ఒక నెల ముందుగా నీటిని విడుదల చేస్తున్నామని దీంతో అన్నదాతలు ముందస్తు తుకాలు, నారుమడులు తయారు చేసుకోవచ్చని వారు సూచించారు. రామన్ పాడు ప్రాజెక్టు పూర్తిగా నిండి ఉండడంతో నేడు బీమా పంప్ హౌస్ లోని మోటార్లను ప్రారంభించామని వారు తెలిపారు. 12 మెగావాట్ల సామర్థ్యం గల ఈ మోటర్లు 750 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తాయని వారు తెలిపారు. ఈ నీటి ద్వారా దేవరకద్ర నియోజకవర్గంలోని 22వేల ఎకరాలకు, వనపర్తి నియోజకవర్గం లోని 18 వేల ఎకరాలకు, కొల్లాపూర్ నియోజకవర్గం లోని 52 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎస్ ఏ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈ కేశవరావు, డి ఈ కిరణ్ కుమార్, ఏ ఈ లు మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి, దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు పేరును శిఖరాగ్రాణా నిలబెడదాం

- పాఠశాల వజ్రోత్సవాలను విజయవంతం చేద్దాం




**దేవరకద్ర జూన్ 22 ప్రజాజ్యోతి** దేవరకద్ర నియోజకవర్గ కౌకుంట్లమండల పరిధిలో పేరూరు గ్రామ పాఠశాల వేలాదిమంది ప్రపంచస్థాయి మేధావులకు ఖారాAన.1950లో గ్రామానికి చెందిన మాజీ జడ్పీ చైర్మన్ కీర్తిశేషులు కేకే రెడ్డి స్థాపించిన ఈ పాఠశాలలో 75 ఏళ్ల క్రితం నుండి విద్యాభ్యాసం పూర్తిచేసిన విద్యార్థులు నేడు విద్యా వైద్యం పారిశ్రామిక సామాజిక రాజకీయ వ్యాపార రంగాల్లో ఓ వెలుగు వెలుగుతున్నారు. పాఠశాల ఏర్పడి 75 వసంతాలు పూర్తి చేసుకున్న వేళ నీ బడి పిలుస్తోంది. అభివృద్ధి పథం వైపు నడిపించమంటుంది.. అంటూ పూర్వ విద్యార్థులు ఆదివారము పేరూరు జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాలలో డిసెంబర్ నెలలో నిర్వహించబోయే వజ్రోత్సవాల వేడుకకు సంబంధించి తొలి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు పలు కీలక అంశాలపై తీర్మానం చేశారు. ప్రధానంగా పాఠశాల అభివృద్ధి ఇక్కడ ఉపాధ్యాయులకు ఆయ పాఠశాల పూర్వ విద్యార్థులతో భరోసా, పాఠశాల మౌలిక వసతుల కల్పన,నాణ్యమైన కార్పొరేట్ స్థాయి అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలు తీర్చిదిద్దడం.ఏడాది




చివరి మాసం వరకు వజ్రోత్సవాలను విజయవంతం చేయడానికి 75 ఏళ్ల నుండి ఇక్కడ విద్యాభ్యాసం చేసిన ప్రతి బ్యాచ్ నుండి ముగ్గురు సభ్యులుగా ప్రత్యేక కమిటీ కార్యచరణ దిశగా అడుగులు వేస్తున్నారు వీరు. ఇప్పటికే సంబంధిత కార్యచరణ బృందం సిద్ధమైంది.వజ్రోత్సవాల నిర్వహణ నాటికి కమిటీ మూడు పర్యాయాలు కీలక సమీక్ష సమావేశాలు నిర్వహించనుంది. రాబోయే తరాలకు కాబోయే మార్గదర్శక కాగడలవుదాం కలిసికట్టుగా మన బడిని అభివృద్ధి పథం వైపు నడిపిద్దాం అంటూ వజ్రోత్సవాలకు వడి వడిగా అడుగులు వేస్తున్నారు నాటి పాఠశాల పూర్వ విద్యార్థుల 75 వసంతాల బృందం సభ్యులు పాల్గొన్నారు.

# సంఘం బలోపేతానికి రోజుకు 2 గంటలు కేటాయిద్దాం

- 33 జిల్లాలలో వనపర్తి ముందు ఉంచుదాం
- "హమ్ బదిలేంగే" కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి






**వనపర్తి ప్రతినిధి, జూన్ 22 (ప్రజా జ్యోతి):** ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు రోజుకు 2 గంటలు కేటాయిస్తే 33 జిల్లాలలో వనపర్తి నియోజకవర్గం ముందంజలో నిలుస్తుందని ప్రతి ఒక్కరు సంఘం బలోపేతానికి నిబద్ధతతో పనిచేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన హం బదిలేంగే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి పలువురు రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ సంగం బలోపేతానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని, సంఘ నాయకులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తను అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మత తత్వ పార్టీలు చేసే విష ప్రచారాన్ని విద్యార్థి లోకం తరిమి కొట్టాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఒక్కొక్క విద్యార్థి నాయకుడు 100 ఓట్లు వచ్చేలా ప్రయత్నించి పార్టీ బలోపేతానికి సహకరించాలని ఆయన అన్నారు. సంఘం సభ్యత్వ నమోదులో వనపర్తి నియోజకవర్గ ముందు ఉండాలన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాలనలో నేడు విద్యా వ్యవస్థ పూర్తిస్థాయిలో పటిష్టమవుతుందన్నారు. ఇంటిగ్రేటెడ్ హబ్ నిర్మాణాలు, విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు పెంచడం, 4%ష్ట% సిటీని ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించడం లాంటి అనేక పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మొదటగా ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర నాయకులకు గౌరవస్వాగతం పలికి ర్యాలీగా బయలుదేరి వచ్చిన విద్యార్థులందరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, ఎన్ ఎస్ యు ఐ సంఘం నాయకులు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం
# పనుల కొరకు భూమిపూజ కార్యక్రమం

ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతురాజు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 22:** అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో ఆదివారం ఇంద్రమ్మ ఇల్లు నిర్మాణ పనుల కొరకు ఎర్రవల్లి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమనాద్రి పోతురాజు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనుల కొరకు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సొమనాద్రి పోతురాజు హౌసింగ్ ఏఇ ప్రియాంక, గ్రామ సెక్రెటరీ రాజు, ఇందిరమ్మ కమిటి సభ్యులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్య
# వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ లకు అవగాహన కార్యక్రమాలు

జిల్లా ఎస్పీ డి జానకి





**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 22:** జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు ఆదివారం నాడు మహబూబ్ నగర్ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో స్కూల్.కాలేజీల విద్యార్థులకు స్థానిక ప్రజలకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు వాటి చట్టబద్ధమైన పరిణామాలు వివరించారు. ప్రచార ర్యాలీలు పోస్టర్ ప్రదర్శనలు బహిరంగ సమావేశాలు ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి సామాజిక బాధ్యత. యువతను ఈ మాయాజాలం నుండి కాపాడటానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి. పోలీస్ శాఖ ప్రతి గ్రామం, ప్రతి స్కూల్.ప్రతి యువతహృదయంలో అవగాహన కల్పించే లక్ష్యంతో పని చేస్తోంది ఆమె తెలిపారు.

# “వరంగల్-కొత్తగూడేం” ఆర్టీసీ బస్సు సర్వీసు పున:ప్రారంభం!




**ఆర్టీసీ చైర్మన్ సజ్జనార్ డిఎం దరంసింగ్ ఏసీపీ సురేందర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మాజీ సర్పంచులు కాంగ్రెస్ నాయకులు**



**సంగెం,జూన్22(ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గ పరిధిలోని వరంగల్ నుండి వయా ఖిలా వరంగల్, స్థంభంపల్లి, వెంకటాపురం, కాట్రపల్లి, సంగెం, తిమ్మాపురం మీదుగా కొత్తగూడెం వరకు ఆర్టీసీ బస్ సర్వీస్‌ను హన్మకొండ డిపో మేనేజర్ దరంసింగ్ ఏసీపీ సురేందర్ తో కలిసి ప్రారంభించారు. ముందుగా గ్రామపంచాయితీ ముందు పంచాయితీ కార్యదర్శి రంజిత్ ఏసీపీ సురేందర్ తో కలిసి డీఎం ప్రత్యేక పూజలు చేసి, బస్ సర్వీస్‌ను ప్రారంభించారు. అనంతరం గ్రామం నుండి గాంధీనగర్ క్రాస్ వరకు స్థానిక అధికారులు,కాంగ్రెస్ నాయకులతో కలిసి బస్‌లో ప్రయాణించారు. కొత్తగూడెం గ్రామానికి ఆర్టీసి బస్సు చాలా రోజుల తర్వాత రావడంతో తెలంగాణ ఆర్టీసీ చెర్మన్ సజ్జనార్ సహకారం,ఏసీపీ సురేందర్ కృషితో బస్సు రావడం జరిగిందని,కొత్తగూడెం గ్రామానికి బస్సు రావడానికి కృషి చేసిన ఏసీపీ సురేందర్ కు స్థానిక మాజీ సర్పంచ్లు వాసం రజిత-సాంబయ్య, వాసం సురేష్ బాబు, ఎనపోతుల సాంబయ్య, విజయ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి చేరాలు యాదవ్, ఎస్సి ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు వాసం సాంబయ్య(డీలర్), వాసం బిక్షపతి, దడిగేల రామస్వామి, వాసం సారంగపాణి,దడిగేల హరిబాబు, రాజీవ్ రాజు రాజేందర్, సతీష్, వెంకటేష్, వర్ధరాజు, గణేష్, దేవరాజు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాదవరెడ్డి, అధికార ప్రతినిధి రమేష్, మండల సమన్వయ సమితి సభ్యులు కందగట్ల నరహరి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహ్మద్ పాషా, మాజీ ఎంపిటీసీ కాగితాల జగన్నాదాచారి, మాజీ సర్పంచ్ మాదినేని రాంరెడ్డి, తిమ్మాపురం గ్రామ అధ్యక్షులు సారంగపాణి, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతిచెందిన కుటుంబాలకు అండగా ఉంటా..!

**పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**




**సంగెం, జూన్ 22 (ప్రజాజ్యోతి) :** మృతిచెందిన కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉండి ఆదుకుంటానని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం రోజున సంగెం మండలంలో మృతిచెందిన కుటుంబ సభ్యులను ఓదార్చి పార్దివదేహాలకు పూలమాల వేసి నివాళీర్పించారు.

**సంగెం :** సంగెం బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుడు అప్పే నాగార్జున శర్మ తండ్రి శ్రీ సంగమేశ్వరస్వామి ఆలయ అర్చకులు అప్పే నాగేశ్వరప్రసాద్ శర్మ శనివారం రోజున అకాల మరణం చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అదే విధంగా ఇదే గ్రామనికి చెందిన మేదరి స్వాగత్(సన్నీ) పార్థివ దేహాన్ని సందర్శించి మాజీ ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

మృతుల కుటుంబాలకు ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.

**వెంకటాపురం :** మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొమ్మారెడ్డి రాజారెడ్డి అకాల మరణం చెందగా వారి పార్థివదేహాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులను ఓదార్చి వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# అవసరార్థులకు అండగా నిలవాలి



**తొర్రూరు, జూన్ 22 (ప్రజాజ్యోతి) :** సమాజంలో అవసరార్థులకు లయన్స్ క్లబ్‌లు అండగా నిలిచి సామాజిక కార్యక్రమాల నిర్వహణతో అందరి ఆదరణ పొందుతుందని లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వరరావు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. 2025-2026 సంవత్సరానికి సేవా తరుణి నూతన అధ్యక్షురాలిగా తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కూన పద్మావతి, కోశాధికారి వేముల మంజులతో పాటు కార్యవర్గ ప్రతినిధులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న తరుణంలో తొర్రూరులో సేవా తరుణి క్లబ్ పేరున అతివలంత కలిసి ఉత్తమ సేవలు అందిస్తూ ఎన్నో రకాల సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. నిరుపేదలకు సేవ చేయాలన్న ప్రధాన సంకల్పంతో సేవా తరుణి ప్రతి ఏటా నిర్వహిస్తున్న కార్యక్రమాలు జిల్లాలోనే అనేక క్లబ్‌లకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్,జిల్లా గవర్నర్ నిర్దేశించిన కార్యక్రమాలను ఈ ఏడాది నూతన కార్యవర్గం సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. నూతన అధ్యక్షురాలు శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ సేవా తరుణి పూర్వ కార్యవర్గాలు నిర్వహించిన కార్యక్రమాల పరంపరను కొనసాగిస్తూ మరింత సేవలను విస్తృత పరుస్తామని చెప్పారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి కనీస విద్యా అవసరాలను తీర్చే దిశగా కార్యచరణ రూపొందించుకొని జిల్లా, లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు, పూర్వ గవర్నర్లు, క్లబ్ పూర్వ బాధ్యులు, సభ్యుల సహకారంతో కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. క్లబ్ పక్షాన శాశ్వత ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణ ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. క్లబ్ ద్వారా చేపట్టే సేవా కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. క్లబ్ తక్షణ పూర్వ అధ్యక్షురాలు మాధవపెద్ది వాణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్.సుధాకర్ రెడ్డి, పి.హరికిషన్ రెడ్డి, పూర్వ గవర్నర్లు డాక్టర్ కే.రవీందర్ రెడ్డి, టి.లక్ష్మీ నరసింహారావు, కన్నా పరశురాములు, జిల్లా బాధ్యులు సిహెచ్. రఘునాథరెడ్డి, డాక్టర్ వి. శారద, ఆర్. వెంకన్న, డాక్టర్ పి. కిరణ్ కుమార్, రేవూరి రమణారెడ్డి, డాక్టర్ సురేష్ గారు,చంద్రగిరి ప్రసాద్, అజిత్, రాజమౌళి, రీజియన్ చైర్మన్ డి.సరేష్, రాజేశ్వరి, ఉషా మార్త, పెద్ది రేవతి, సంయుక్త, జోన్ చైర్మన్లు ఆర్.శ్రీదేవి, వి.దీప, క్లబ్ ప్రతినిధులు డాక్టర్ ఎస్.నాగవాణి, పి.రజిత, వి.శైలజ, ఏ.రాధిక, ఎం.మణి, రేణుకా దేవి,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్ జన్మదిన వేడుకలు




**రాయపర్తి, జూన్ 22, ప్రజా జ్యోతి :** రాయపర్తి గ్రామం బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్ జన్మదినం సందర్భంగా ఆదివారం రాయపర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలోశాలువా తో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. మరియు మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. పిఏసిఎస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, ఈ కార్యక్రమంలో కొండూరు తాజా మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పూస మధు, గరికపాడు మాజీ సర్పంచ్, మండల పార్టీ నాయకులు ఉబ్బని సింహాద్రి, మైనార్టీ సెల్ అధ్యక్షులు అక్బర్, ఎల్ల స్వామి, ఎస్టీ సెల్ సురేందర్ రాథోడ్, తిరుమలయ్య పెల్లి తాజా మాజీ సర్పంచ్ గజవెల్లి అనంత ప్రసాద్, ఎండి యూసఫ్ నాగపురి సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మైలారం మాజీ వార్డు సభ్యులు రాజును పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, జూన్ 22, ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో మాజీ వార్డ్ నెంబర్ పరుపాటి రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్‌లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసేన ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి, ఐత రామ్ చందరు, గజావెల్లి ప్రసాద్, ఎండి యూసఫ్, గబ్బేట యాకయ్య, కోలా సంపత్, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, చందు లక్ష్మన్, గారే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ

**- అధ్యక్షుడిగా ఇండ్ల సునీల్, ఉపాధ్యక్షులుగా తుమ్మేటి సుభాష్**



**చెన్నారావుపేట జూన్ 22(ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామంలో మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది అధ్యక్షునిగా ఎడ్ల సునీల్ ఉపాధ్యక్షుడిగా తుమ్మెటి సుభాష్ ప్రధాన కార్యదర్శిగా మెండే విజేందర్, కోశాధికారిగా కస్తూరి వీరన్న, క్యాషియర్ గా పిల్లల వీరన్న, సలహాదారులుగా రొట్టె జంపయ్య, సముద్రాల సుధాకర్, నూనె భాస్కర్, నూనె సాంబయ్య, కస్తూరి వెంకటేశ్వర్లు,నూనె శ్రీను, నూనె వాసుదేవ్ మరియు కార్యవర్గ సభ్యులు నూనె దామోదర్, పోలిశెట్టి సతీష్ మెండే స్వామి,మర్రి సురేష్, గందే నాగులు, ఆకుల మహేష్ ,నూనె నాగరాజు, పోలిశెట్టి దేవేందర్ లను గౌరవ అధ్యక్షులుగా సముద్రాల బిక్షపతిని ఎన్నుకోవడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికులా పనిచేసి బి ఆర్ఎస్ పార్టీ జెండాల ఎగురవేయాలి

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి ,జూన్ 22, ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు ఈ సన్నాహక సమావేశం గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న... ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.మరియు రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాయపర్తి పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, గ్రామ పార్టీ ఇంచార్జి ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, ఐత రామ్ చందర్, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, చందు లక్ష్మన్, గారే నరేష్, స్థానిక నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో అసిస్టెంట్ కేర్ టేకర్లను తొలగించడం పై ధర్నా



**భీమదేవరపల్లి జూన్ 22 ప్రజాజ్యోతి :** గురుకుల పాఠశాలలలో పని చేసిన అసిస్టెంట్ కేర్ టేకర్లను అకస్మాత్తుగా విధుల నుంచి తొలగించడం సరియైనది కాదని పార్నందుల జయేందర్, తెలంగాణ ఉద్యమకారుడిని. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో పని చేసిన అసిస్టెంట్ కేర్ టేకర్లను అకస్మాత్తుగా విధుల నుంచి తొలగించడం పై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయంపై రాష్ట్రవ్యాప్తంగా స్పందనను చెల్లించేందుకు, ఈనెల 25న బుధవారం రోజున హైదరాబాద్ ఇంద్రపార్క్ ధర్నాచౌక్‌లో భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అన్నారు. ఈ అంశాన్ని ప్రజలకు సమాజానికి వెలుగులోకి తేవడంలో మీ పాత్ర అమూల్యమైనది అన్నారు. 1)రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గురుకుల పాఠశాలలో తొలగించినటువంటి అసిస్టెంట్ కే టేకర్లను విధుల్లోకి తీసుకోవాలి,3) నియోజవర్గానికి ఒకటి చొప్పున మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను కోహెడ మండలం తంగాలపల్లి లో కాకుండా భీమదేవరపల్లిలో మండలంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జీ 4)భీమదేవరపల్లి మండలంలో ఉన్నటువంటి నాయకులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలి 5)భీమదేవరపల్లి మండలం అభివృద్ధిలో వెనుకబడింది దీనిని మంత్రి పట్టించుకోవడం లేదు ప్రజల ఓట్లు కావాలి కానీ ఇక్కడ అభివృద్ధి పట్టించుకోని మంత్రి రాజీనామా చేయాలి అన్నారు.

# సంగెం మాజీ సర్పంచ్ బాబు కుమారుడు అభినయ్‌ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



**సంగెం, జూన్ 22 (ప్రజాజ్యోతి) :** కొద్దిరోజుల క్రితం రోడ్డుప్రమాదంలో గాయపడి హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగెం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు,సంగెం మాజీ సర్పంచి గుండేటి బాబు కుమారుడు అభినయ్‌ని ఆదివారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా అభినయ్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# కడారి సూరయ్య ఎల్గూర్ రంగంపేట గ్రామానికి చేసిన సేవలు మరువలేనివి..!

**- మాజీ ఎంపిటీసీ జనగాం పద్మ-శ్రీనివాస్ గౌడ్**



**సంగెం,జూన్22(ప్రజాజ్యోతి) :** మండలంలోని ఎల్గూర్ రంగంపేట గ్రామానికి చెందిన కడారి సురయ్య చేసిన మానవతా సేవలు గ్రామ అభివృద్ధికి అందించిన సహకారం అందరికీ ప్రేరణగా నిలుస్తాయని మాజీ ఎంపిటీసీ జనగాం పద్మ-శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం రోజున సురయ్య మొదటి వర్ధంతి వేడుకలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ జనగాం పద్మ శ్రీనివాస్ గౌడ్ బందెల రమేశ్ బాబు బెజ్జెంకి వీరస్వామి అంకేశ్వరపు సతీష్ సూరయ్య కుటుంబసభ్యులు పాల్గొని సూరయ్య సేవలను, ఆయన విలువైన సలహాలు,గ్రామానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు గ్రామ ముఖ్యులు పాల్గొని ఆయన జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఉన్నారు.

# అధైర్యపడొద్దు అండగా ఉంటా..!

**- బీజేపీ పార్టీ పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళిప్రసాద్**



**సంగెం,(గీసుగొండ),జూన్22(ప్రజాజ్యోతి):** మృతిచెందిన కుటుంబసభ్యులు ఎవరు కూడా అధైర్యపడొద్దు అండగా ఉంటానని బీజేపీ పార్టీ పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు అన్నారు. ఆదివారం రోజున గీసుగొండ మండలంలోని ఎల్కుర్తి గ్రామానికి చెందిన బోయిని నరసయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చొక్కాం శ్రీనివాస్,సంగెం మండల అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి(సి.యం),ఉపాధ్యక్షురాలు గట్ల రాణి బూత్ అధ్యక్షుడు గాదం శ్యామ్ మండల సీనియర్ నాయకుడు కత్తి వెంకన్న మండల కార్యదర్శి కందికొండ ప్రదీప్‌ఆరేపల్లి బూత్ అధ్యక్షుడు తుమ్మనపల్లి వంశీ తిప్పార ప్రశాంత్ తిప్పారపు అజయ్ పేరువాళ్ళ వినయ్ బుసారి తిరుపతి మోటం విజయ్ ఏంబాడీ రాజశేఖర్ మండల ఉపాధ్యక్షుడు తుమ్మనపల్లి శంకర్రావు మండల కోశాధికారి కొట్ర తిరుపతిరెడ్డి గట్ల బిక్షపతి నల్లబెల్లి గ్రామం భూత్ అధ్యక్షులు నిరటి రాజు తదితరులు పాల్గొన్నారు

# ఫోటో ఎక్సిబిషన్”..కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు




**సంగెం,జూన్22(ప్రజాజ్యోతి):** వికసిత్ భారత్ అమృత్ కాల్ సేవా సుపరిపాలన మోడీ ప్రభుత్వం పదకొండు సంవత్సరాలు,మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గారి ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా ఆదివారం రోజున ఇంపీరియల్ గార్డెన్ సికింద్రాబాద్ లో ఏర్పాటు చేసిన ఫోటో ఎక్సబిషన్ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని సన్మానించారు. పగడాల వెంట జిల్లా కార్యదర్శి కూతురు రాజు,మాజీ ఎంపిటీసీ దేశినేని యాదగిరిరావు,పిట్టల రమేష్,దండు సురేష్,నిరటి రాజు ఉన్నారు.

# హేమాచల క్షేత్రానికి పోటెత్తిన భక్తులు



**మంగపేట, జూన్ 22 (ప్రజాజ్యోతి) :** రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి ఆదివారం రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆదివారం సందర్భంగా జరిగే తైలాభిషేకం కార్యక్రమంలో పాల్గోన్నారు. దర్శనం అనంతరం స్వామి వారి ఆలయ సమీపంలోని చింతామణి జలధార, ఎద్దుముక్కు ప్రాంతాలను సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి, ఆలయ చరిత్రను, శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి వారి మహిమల గురించి భక్తులకు వివరించారు.

## బుక్ స్టాల్స్ నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లు,టై బెల్ట్ అమ్మకాలు
- ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
- బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ



దేవరకొండ, జూన్ 22(ప్రజా జ్యోతి ) బుక్ స్టాల్స్ నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ....... ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ లు,టై బెల్ట్ లు అమ్ముతూ పేద విద్యార్థులను దోచుకుంటున్నారని ఆరోపించారు.అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ఆయన కోరారు.ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, పొట్ట మధు,జామీర్ బాబా,పేట అభి,అంజి, వెంకటేష్ , మహేష్,రవి,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన గజ్జల శివారెడ్డి



నాంపల్లి, జూన్,22(ప్రజా జ్యోతి): మండల కేంద్రానికి చెందిన కామిశెట్టి చంద్రకళ ఇటీవలే మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే..మరో పక్క మృతురాలి భర్త అనారోగ్యంతో మంచానికి పరిమితమయ్యాడు. దీంతో వారి ఇద్దరు కుమార్తెలు ఆర్థికంగా దిక్కు తోచని స్థితిలో పడిపోయారు. విషయం తెలుసుకున్న మరుక్షణం జిల్లా కాంగ్రెస్ నాయకులు గజ్జల శివారెడ్డి చిన్నారులకు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, నాగరాజు ,రాజు,పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పేదలకు భరోసా ఇస్తున్న కార్మిక భీమా

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అందించిన లేబర్ ఇన్సూరెన్స్ కార్డుతో ఎంతోమందికి ఆర్థిక లబ్ధి
- గౌడ్ చర్ల సత్యనారాయణ గౌడ్.. కార్మిక విభాగం నియోజకవర్గ ఇన్చార్జి




తుంగతుర్తి,జూన్ 22, (ప్రజా జ్యోతి): భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక సంక్షేమం కోసం కార్మిక భీమా భరోసా కార్యక్రమం ను చేపట్టి ఎందరో కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించామని భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ కార్మిక విభాగం నియోజకవర్గ ఇన్చార్జి గౌడ్ చర్ల సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన భవనం నిర్మాణ కార్మికురాలు జెర్రిపోతుల ధనమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమెకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డు ఉన్నందువల్ల ఆర్థికలబ్ది అందుతుందన్నారు.. ఆమెకు ఇన్సూరెన్స్ ద్వారా ఒక లక్ష 30000 రూపాయలు అందుతుందని తెలిపారు. నిరుపేదలైనటువంటి భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను వారి ఆర్థిక సహాయంతో అందజేయడం జరిగిందన్నారు.అందులో భాగంగానే అప్పటి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అందించిన లేబర్ ఇన్సూరెన్సు కార్డు తోనే బండరామారం కు చెందిన కార్మికురాలు అనారోగ్యంతో మరణించడం వల్ల వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత లబ్ది అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, కోడిదల వెంకన్న, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, వీరమళ్ళ ఉప్పలయ్య, ఎల్లయ్య,యాదయ్య పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




హాలియా,జూన్22(ప్రజా జ్యోతి) : మండలంలోని పూర్వ వివేకానంద విద్యాలయంలో2008 -2009 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.17 ఏళ్ల తర్వాత కలిసిన విద్యార్థులు ఆత్మీయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. పాఠశాల ప్రాంగణమంతా తిరుగుతూ చిన్ననాటి స్మృతులు నెమరు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో గుర్రం ప్రభాకర్ రెడ్డి,గుర్రం సత్యనారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సైదులు, ఉపాధ్యాయులు సయ్యద్, సోమయ్య,చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.సన్మానించారు.

# తొలకరి చినుకు.. ఆరుద్ర మెరుపు

- జూన్ 22నుంచి ప్రారంభమైన ఆరుద్ర కార్తె



నిడమనూరు,జూన్ 22, (ప్రజాజ్యోతి) :ఆరుద్ర కార్తె పేరు వినగానే మొదట గుర్తుకొచ్చేవి ఆరుద్ర పురుగులే. వాతావరణం చల్లబడి, తొలకరి జల్లులు కురియగానే నల్లని నేలపై ఇవి ఎర్రని బొట్లుగా మెరుస్తూ కనిపిస్తాయి. వర్షాలు కురుస్తుండటంతో ఈ మృగశిర కార్తెలోనే ఆరుద్ర పురుగులు నేలపై తిరుగుతూ సందడి చేస్తుంటాయి, రైతులకు ఆనందం కలిగిస్తుంటాయి. అన్నదాతలకు మేలు చేసే ఈ పర్యావరణ నేస్తాలు ఇప్పటి తరానికి ఇవేవో తెలియదు.. కానీ పల్లెటూళ్లో ఉండే పెద్దవారికి ఓ 30 ఏళ్లు పైబడిన వారందరికీ ఆ పురుగులు ఏంటో అవి తీసుకొచ్చే మెసేజ్ ఎంటో స్పష్టంగా తెలుసు.. ఇవి రైతులు దుక్కులు దున్నాక పొలాల్లో సందడి చేస్తాయి. వీటిని ఏ రైతు చంపడు.. ఎవ్వరినీ చంపనీయడు.. దేవతలకు, వరుణ దేవుడికి ప్రతిరూపంగా వీటిని భావిస్తారు.. కొలుస్తారు.. అలాంటి ఆరుద్ర పురుగులు వర్షాలు బాగపడి కాలమవుతుందనుకుంటేనే మనుషులకు కనిపిస్తాయి. ఈ పురుగులు గ్రామాల్లో కనిపించాయంటే రైతులు సంతోషంతో గంతులేస్తారు. ఎందుకంటే ఆరుద్ర పురుగులు కనిపించాయంటే ఆ సంవత్సరం సంవృద్ధిగా వర్షాలు పడతాయని సంకేతం.. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండుతాయనే ధీమా రైతుల్లో నెలకొంటుంది.

**- అరుద్ర పురుగులు కనిపిస్తే కాలమైనట్టే**

ఈసారి కాలమైనట్టే లెక్క. 'అరుద్ర'తో రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. బీడువారిన నేతలపై తొలకరి జల్లులు పడగానే బిలబిలమంటూ ఆరుద్ర. పురుగులు నేలపైకి వచ్చేస్తాయి. అలా ఆరుద్రపురుగులు నేలపై కనిపిస్తే ఆ సంవత్సరం వర్షాలు ఎక్కువగా కురుస్తాయనీ.. రైతన్నలు చక్కగా వ్యవసాయం చేసుకోవచ్చని అంటారు. అలా.. ఆరుద్ర పురుగులకు, రైతులకు అవినాభావ సంబంధం ఉంది. ఎర్రగా, బొద్దుగా. చూడ ముచ్చటగా ఉండే ఆరుద్ర పురుగు ఆగమనాన్ని రైతులు శుభసూచకంగా భావిస్తారు. ఇక వ్యవసాయం పనులు మొదలు పెట్టుకోవచ్చని ఆనందంగా పొలాలకేసి మళు తారు. ప -ఎర్రగా.. బొద్దుగా.. ఎర్రగా.. బొద్దుగా.. చక్కటి రంగులో మెరిసిపోయే ఈ అందమైన పురుగులు తొలకరి వర్షాలు కురవగానే కుప్పలు కుప్పలుగా కనిపించి కనువిందు చేస్తాయి. వ్యవసాయ పనులు మొదలు పెట్టేందుకు ఆరుద్ర కార్తె అనుకూలమైంది. ఈ కార్తెలో మాత్రమే కనబడే అరుదైన పురుగు ఆరుద్ర. అందుకే దాన్ని ఆరుద్ర పురుగు అంటారు. ఇవి ప్రకృతి నేస్తాలు. సాధారణంగా ఈ ఆరుద్ర పురుగులు ఆరుద్ర కార్తెలో కనిపిస్తాయి. ఈ పురుగులను రైతులు చూస్తే చాలు ఆనందంతో పరవశించిపోతారు. ఎందుకంటే ఆరుద్ర 3పురుగులు కనిపించాయంటే ఆ ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయని రైతుల నమ్మకం. సుబ్బారెడ్డి మనిషి స్వార్థం కోసం విచ్చలవిలవిడి ఎరువులు, రసాయనాలు వాడుతూ పుడమి తల్లిని కాలుష్యకాసారంగా మారుస్తున్నాడు. దీంతో వీటి ఉనికికే ప్రమాదం ఏర్పడింది. పణ ఆరుద్ర పురుగును కొన్ని చోట్ల.. పట్టు పురుగు అనీ, చందమామ పురుగు అనీ, లేడీ బర్డ్ అనీ, హేంద్రగోప పురుగు అని కూడా అంటారు. హోషిలా చాలా పేర్లు ఉన్న ఈ పురుగు చూడటానికి ఎర్రని మఖ్మల్ బట్టతో చేసిన బొమ్మలాంటి పురుగులా ఉంటుంది. ముట్టుకుంటేనే అత్తిపత్తి చెట్టు ఆకుల్లా ముడుచుకు పోయే స్వభావం ఉన్న ఈ పురుగులు నేలమీద కాసింత ఇసుక నేలల్లో, పచ్చగడ్డి కాసింత ఉన్న చోట్లలో విరివిగా కనిపిస్తాయి. ఈ అందమైన, మెత్తనైన పురుగులు వర్షాకాలం తొలకరి వర్షాలు కురవగానే, బిల బిల మంటూ కుప్పలు కుప్పలుగా కనిపించి కనువిందు చేస్తాయి.

## అంగన్వాడి కేంద్రం నిర్మించారు.. ప్రారంభం మరిచారు..

- ప్రారంభానికి నోచుకోని అంగన్‌వాడీ భవనం
- పది సంవత్సరాలుగా పట్టించుకోని సంబంధిత శాఖాధికారులు





మోతె జూన్ 22 (ప్రజా జ్యోతి): లక్షలు వెచ్చించి అంగన్వాడి కొత్త భవనాన్ని నిర్మించారు.కానీ దశాబ్ద కాలం పూర్తి అయి సంవత్సరాలు గడుసున్నా అంగన్వాడి భవనం మాత్రం ప్రారంభానికి నోచుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. నిర్మించిన భవనం చుట్టూ ప్రక్కల మూళ్ళ చెట్లు పెరిగి ఉండటంతో చెత్త బస్తాలకు అడ్డగా మారింది. ఇదంతా అధికారులకు తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. పలువురు చర్చించుకుంటున్నారు. ఇదంతా ఇలా ఉండగా అద్దెకు తీసుకున్న భావనల్లో రోజులు గడుపుకుంటూ వస్తున్నప్పటికీ రేకుల భవనాలు ఎండ వేడికి,వర్షాలు వచ్చినప్పుడు కురుస్తుండటంతో తట్టుకోలేక చిన్నారులు బిక్కుబిక్కు మంటూ చదువుకుంటు న్నారు.ఇది ఎక్కడో మారుమూల గ్రామంలో అనుకుంటే పొరబడినట్టే సూర్యాపేట జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న మోతె మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ వన్.ఈ గ్రామంలో అంగన్‌వాడీ భవనం లేకపోవడంతో అద్దెకు తీసుకొని అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించారు. లక్షల నిధులతో అంగన్‌వాడీ నూతన పక్కా భవనాన్ని నిర్మించారు. అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణం పూర్తయి పది సంవత్సరాలు గడుస్తున్నా ప్రారంభించకుండా శిథిలమైన అద్దె భవనంలోనే అంగన్వాడి కేంద్రాన్ని కొనసాగిస్తున్నారు. పిల్లలు ఉన్న సమయంలో గది పై పెచ్చులూడడంతో బిక్కు బిక్కుమంటూ ఉంటున్నామని అంగన్‌వాడీ టీచర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రానికి పిల్లలను పంపించేందుకు తల్లిదండ్రులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. నూతనంగా కట్టించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని టీచర్ పార్వతి సిబ్బంది,పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బాల్యంపై బ్యాగుల భారం..

- చదువు చారెడు..పుస్తకాలు బోలెడు
- చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- స్థాయికి మించిన పుస్తకాల మోత
- విద్యార్థుల్లో పెరుగుతున్న అసహనం





నిడమనూరు,జూన్ 22(ప్రజాజ్యోతి): అమ్మా ... భుజం, వెన్నునొప్పి వస్తుంది. కాళ్లు గుంజుతున్నాయి. అంటు పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన వికాస్ బ్యాగ్ టేబుల్పై పెట్టి విశ్రాంతికి ఉపక్ర మించాడు. ఇంటికి రాగానే నీరసం, ఏమీ తినలేడు తాగలేడు. అసహనానికి గురవుతాడు. ఇదీ విద్యాసంవత్సరం ఆరంభంలో ప్రతీ ఇంట్లో పిల్లలు పలికే అవస్థల పలుకులు. ఎందుకంటే వారి వయస్సుకు మించిన పుస్తకాల బరువు మోస్తున్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాలు ప్రీస్కూల్ (ఎల్ కెజీ, యూకేజీ)లోని హెూంవర్క్, డ్రాయింగ్ నోట్ బుక్స్ ఇస్తూ కేజీల కొద్ది బరువున్న పుస్తకాలను కట్టబెడుతున్నారు. వాటిని రోజు స్కూళ్లకు మోసుకెళ్లేందుకు పిల్లలు నానా అవస్థలు పడుతున్నారు. ఎల్ కేజీ లోనే సుమారు 7 కేజీల బరువు మోయాల్సి వస్తుందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్థం ఊహించుకోవ చ్చు. బుడిబుడి అడుగులు వేస్తూ హాయిగా చదువుకోవాల్సిన పిల్లలను పోటీతత్వం కారణంగా తల్లిదండ్రులు చదువుపేరుతో ఒత్తిడి పెంచుతున్నారు.దీంతో బాధను బయటకు చెప్పుకోలేక చిన్నారులు లోలోన మదనపడుతున్నారు. పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, కంపాక్స్, టిఫిన్ బాక్స్, వాటర్ బాటిల్ ఇలా వయ స్సుకు మించిన అధికభారం మోస్తునన్నారు.

**- చదువు చారెడు ..పుస్తకాలు బోలేడు**

చదువు చారెడు .. పుస్తకాలు బోలేడు అన్న చందంగా ఉంది విద్యార్థుల దుస్థితి. బరువు పెరిగే కొద్ది విద్యార్థుల్లో వెన్నుపూస నొప్పి వస్తుంది. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు భవనాల్లో ఉండటంతో మూడు నాలుగు అంతస్తులు ఎక్కాల్సి వస్తుంది. రోడ్డుపై నడవడం గగనం కాగా నాలుగు అంతస్తుల భవనం మెట్లెక్కడం ఎంత కష్టమో యాజమాన్యాలు గమ నించడం లేదు. పిల్లలు కాన్వెంట్ చదువులతో ఉన్నత స్థితికి చేరాలని ఆరాట పడుతారేమో కానీ వారి బరువు భారం గురించి కీసమంతైనా తల్లిదండ్రులు ఆలోచించడం లేదు. యశాపాల్ కమిటీ చేసిన సిఫార్సులు కూడా అమలు కావడం లేదు. ఏటా విద్యా సంవత్సరం ఆరంభంలో పుస్తకాల బరువుపై చర్చ జరుగుతుంది. విద్యార్థి సంఘాల ఆందోళనలు చేయడం షరా మామూలే. అయితే విద్యాశాఖ అధికారులు చిత్తశుద్ధితో సిఫార్సులు అమలు చేస్తే విద్యార్థులకు పుస్తకాల బరువుతో పాటు వారిలో మానసిక ఆందోళన తగ్గుతుంది.

**-తల్లిదండ్రులు ఏం చేయాలి.**

విద్యార్థుల తల్లిదండ్రులు తగిన సూచనలు పాటిస్తే మంచిది. పిల్లలు ఎన్ని పుస్తకాలు తీసుకెళ్ళాలి. బ్యాగ్ బరువు ఎంత వరకు ఉండాలో స్వయంగా చూడాలి. 1నుంచి ఐదోతరగతి విద్యార్థుల బ్యాగ్ బరువు 2 నుంచి 5కేజీల వరకు ఉండేలా చూడాలి. ఐదునుంచి 10 తరగతి విద్యార్థుల బ్యాగ్ బరువు ఏడు కేజీలలోపు ఉండాలి. సాధ్యమైనంత వరకు పుస్తకాలు బరువు ఎక్కువగా ఉండకుండా చూడాలి. బ్యాగులు కూడా తక్కువ బరువు ఉన్నవి కొనుగోలు చేయడం వల్లన బరువును తగ్గించవచ్చు.

**- నిబంధనలు బేఖాతర్..**

విద్యార్థుల పుస్తకాల బరువు ఎంత ఉండాలి.. ఎలాంటి విద్యను అందించాలి. విద్యావిధానం అమలు గురించి ఓకమిటీ చేసిన సిఫార్సులు బుట్టదాఖలు అవుతున్నాయి. ఏవిద్యా సంస్థల యాజమాన్యం కూడా సిఫార్సులను పరిగణ లోకి తీసుకున్న పాపానపోవడం లేదు. విద్యాశాఖ అధికారులు కూడా ఉదాసీనంగా వ్యవహరిస్తూ విద్యార్థులకు శాపంగా మారారనే ఆరోపణలు ఉన్నాయి. దేశంలోని విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలనే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం 1992లో యూజీసీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ యశ్పాల్ నేతృత్వంలో సిఫార్సు కమిటీని నియమించింది. వారు దేశంలోని విద్యావ్యవస్థలల్లో అధ్యయనం చేసి కేంద్రానికి పలు సిఫార్సులు చేశారు. వాటిని కేంద్ర అమోదిస్తూ ఖచ్చితంగా అమలు చేయాలని రాష్ట్రాలకు సూచించింది. 2005 నుంచి విద్యాహక్కు చట్టం ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించింది. ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులు రెండు నుంచి మూడు కిలోల బరువు, ఐదు నుంచి పదోతరగతి వరకు విద్యార్థులు 5 నుంచి 7కిలోల లోపు బరువు ఉండాలని సూచించింది. విద్యార్థులను యంత్రాలుగా చూడరాదని స్పష్టం చేసింది. అయినా ఏప్రభుత్వం కూడా ఆచరణలో అమలు చేయడం లేదు. విద్యాశాఖ అధికారులు సైతం పట్టించుకోవడం లేదు.

## రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్దే చంద్రబాబు ధ్యేయం

- తెలంగాణకు నష్టం జరిగే పని చంద్రబాబు చేయరు
- టిడిపి పార్టీ పై ప్రజల్లో నేటికీ చెరగని విశ్వాసనీయత
- తెదేపా పొలిటి బ్యూరో సభ్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కాని నర్సింలు









కోదాడ టౌన్, జూన్ 22 (ప్రజా జ్యోతి): రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎక్కడున్నా బాగుండాలనే చంద్రబాబు కోరుకుంటారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింలు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా నియోజకవర్గ కోఆర్డినేటర్ ఓరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ మిత్రుడు జగన్మోహన్ రెడ్డి ప్రగతిభవన్ లో నాడు రాయలసీమను రతనాల సీమ గా చేసేందుకు గోదావరి నీళ్లు అవసరమని అన్నాడని నేడు అల్లుడు హరీష్ రావు బనకచర్ల ప్రాజెక్టు పట్ల అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. రెండు తెలుగు రాష్ట్రాలు చంద్రబాబు నాయుడుకి రెండు కళ్ళలాంటివాని తెలంగాణకు అన్యాయం చేసే పని చంద్రబాబు నాయుడు చేయబోరని అన్నారు. 2014 రాష్ట్ర విభజన అనంతరం జరిగిన ఎన్నికల్లో కూడా 15 మంది టిడిపి ఎమ్మెల్యేలను గెలిపించి ప్రజలు ఆదరించారని ఆంధ్ర తెలంగాణ ప్రాంతీయ విభేదాల వల్ల ఆంధ్ర పార్టీ అని ముద్ర వేయడం వల్ల పార్టీకి నష్టం జరిగిందన్నారు. ప్రాంతీయ విభేదాలు బలహీనపరిచిన ప్రజల్లో నేటికీ పార్టీ పట్ల విశ్వాసం ఉందన్నారు. అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 200 మంది కార్యకర్తలకు పార్టీ కండువలు కాపీ తెదేపాలోకి ఆహ్వానించారు. కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అన్నారు. కోదాడ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఓరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి ముత్తినేని సైదేశ్వర రావు, కోదాడ నియోజకవర్గ పరిశీలకులు నాతాల రామిరెడ్డి, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ కృష్ణమాచారి, గుండ్లపల్లి ఆనంద్, మండవ వెంకటేశ్వర్లు, కోదాడ పట్టణ అధ్యక్షులు జనపనేని కృష్ణ, భయ్యా నారాయణ, వేమూరి సత్యనారాయణ, కోడె వాసు కీసర నాగయ్య, కొమ్మ గాని వెంకటేశ్వర్లు, కొల్లు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మురుగుకు దారి లేక.. ముక్కులు మూసుకోవాల్సి వస్తుంది..!

- వెంటనే మురికి కాలువలు నిర్మించాలంటూ కాలనీవాసుల నిరసన



మిర్యాలగూడ, జూన్ 22,( ప్రజాజ్యోతి ):కాలనీ ఏర్పడి 2 దశాబ్దాలు అయింది... సరైన రోడ్లు లేవు...మురుగు నీరు పోయేందుకు కాలువలు లేక... మురుగంత రోడ్లపై పారుతూ దుర్గంధం వెదజల్లుతుంది... పాలకులు మారుతున్న మా పరిస్థితి మారటం లేదంటూ ఆదివారం పట్టణంలోని పదో వార్డు రవీంద్ర నగర్ లో వెంటనే మురికి కాలువలను నిర్మించాలని కాలనీవాసులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు మాట్లాడుతూ రవీంద్రనగర్ లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందన్నారు. డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురికి నీరు రోడ్లపై వచ్చి చేరుతుందని దీని వలన కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రవీంద్ర నగర్ ఏర్పడి 20 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు రోడ్లు డ్రైనేజీ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాలువలు లేకపోవడం కారణంగా మురికి నీరు ఇల్ల మధ్యనే నిల్వ ఉండి తీవ్ర దుర్గంధ వెదజల్లుతుంద న్నారు. డ్రైనేజీ వ్యవస్థ ను మెరుగుపరచాలని గతంలో అనేకసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆరోపించారు. వెంటనే రవీంద్ర నగర్ లో డ్రైనేజీ కాలువలు నిర్మించాలని లేనిపక్షంలో కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు కొనతం నీరజ, మల్లేష్, మారోనీ,సిలివేరు వేణు, అన్వర్, కవిత, జ్యోతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## యువకులు డ్రగ్స్ నుండి అప్రమత్తంగా ఉండాలి

నాగారం జూన్ 22 ప్రజా జ్యోతి. యువకులు డ్రగ్స్ నుండి అప్రమత్తంగా ఉండాలి నాగారం మండల ఎస్ఐ ఐలయ్య అని అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా నాగారం సర్కిల్ పరిధిలోని నాగారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సై ఐలయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. యువత విద్యార్థులు బాలలు రేపటి దేశ భవిష్యత్తు అని మీలాంటి యువత మాదకద్రవ్యాల బారిన పడి భవిష్యత్తుని అంధకారం చేసుకుంటున్నారు అన్నారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల మన యొక్క నాడీ వ్యవస్థ మన ఆధీనంలో ఉండదు అని తద్వారా శక్తి నిర్వీర్యం అవుతుందని ఇలాంటి వాటి నుండి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.



## అనారోగ్య బాధితులకు
# రూ.5.79 లక్షల సిఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ




**నందిపేట్, జూన్ 22:** నందిపేట్ మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న 11 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.5.79 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సుమయ ఫాతిమా, నాయిమ్ బేగం, చేపూర్ సుకన్య, అబ్దుల్ సమద్, షాహీన్ బేగం, వేముల నవదీప్, షేక్ రిజ్వానా, ఒడ్డే లక్ష్మి, అనంత్ సుజాత, అర్సపల్లి శ్రీను, ఎర్రం లసుంబాయి లాంటి 11 మందికి ఆరోగ్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద మహిపాల్ మాట్లాడుతూ, "ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలి. సహాయం అవసరమైన వారికి అందించే బాధ్యత ప్రతి నాయకుడిపై ఉంది," అని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయి శ్రీను, జమీల్, నాగరాజ్, హైమద్, అఫ్జల్, కళా భోజన్న తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాల్వ శుభ్రం చేసిన సచివాలయ సిబ్బంది

ప్రజాజ్యోతి శీర్షిక ఎఫెక్ట్




**కమ్మర్ పల్లి జూన్ 22,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల కేంద్రం లో రైల్వే బిడ్జ్ దగ్గర వున్నా మురికి కాల్వ ను,చెట్లను , మొక్కలను ఆదివారం రోజున సచివాలయ సిబ్బంది జేసీబీ సహాయం తో శుభ్రం చేశారు. శనివారం రోజున అద్వానం గా మారిన మురికి కాల్వ, పట్టించు కొన్ని అధికారులు అనే కథనం ప్రజా జ్యోతి లో ప్రచురించడం వలన ఆదివారం రోజున అధికారులు కదిలి వచ్చారు. జేసీబీ, తో సిబ్బంది సూపర్ వైజారు రాముజీ. కుమార్ లు వచ్చి దగ్గర ఉండి చెత్త ను మొక్కలను తీసివేశారు. ఆదివారం సెలవు యినా సిబ్బంది పనిచేయడం గమనహర్గం. ఇలాంటి సిబ్బంది ని అధికారులు గురించవలసిన అవసరం ఎంత యినా వుంది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**నిజాంసాగర్ జూన్ 22 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం 2009-10 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో జరిగిన కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు. జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. 16 ఏళ్ల తర్వాత అందరం ఒకచోట కలుసుకోవడం ఎంతగానో ఆనందంగా ఉందని వారు అన్నారు. అనంతరం విద్యా బుద్ధులు నేర్పిన గురువులను జ్ఞాపిక అందజేసి సన్మానించారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఇందల్వాయి మండల జర్నలిస్టులు

- ఇంటి స్థలాలు ఇప్పించాలని వినతిపత్రం అందజేత
- ఇంటి స్థలాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే



**ఇందల్వాయి, మండల ప్రజా జ్యోతి** ఇందల్వాయి మండల కేంద్రానికి చెందిన వర్కింగ్ జర్నలిస్టులు ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి క్యాంపు కార్యాలయంలో కలిసి తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి ఇందల్వాయి మండలం కొత్తగా కావడంతో గత పది సంవత్సరాలుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ రెండో విడత లో తప్పనిసరిగా ఇంటి స్థలాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇందల్వాయి మండల వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు నీరడీ గంగాధర్, సంయుక్త కార్యదర్శి పాశం నరసయ్య, ఉపాధ్యక్షులు శ్రీపతి జితేందర్,రాకేష్, జెగ్గ రాములు, మెండే అశోక్, పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల రక్షణ కోసం బలమైన ఉద్యమాలు నిర్మించాలి

- దిప్రొ లింబాద్రి, ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్







**నిజామాబాద్ అర్బన్, ప్రజా జ్యోతి, జూన్ 22 :** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ యు సి ఐ) తెలంగాణ రాష్ట్ర మహాసభల్లో భాగంగా నగరంలోని ఆర్. ఎన్ ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ జరిగింది. ముందుగా టీయూసీఐ జెండాను రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్, మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ లింబాద్రి ప్రారంభ ఉపన్యాసం చేస్తూ పోరాటాల వల్లనే హక్కులు దక్కుతాయని, కార్మిక హక్కుల రక్షణ కోసం బలమైన ఉద్యమాలు నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్పొరేట్ కంపెనీలే కాకుండా ప్రభుత్వాలు సైతం శ్రమదోపిడికి పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని గుర్తు చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, ఒక గొప్ప సమాజ నిర్మాణం కోసం ఈ మహాసభల వేదికగా చర్చ జరగాలని, ఆ వైపుగా భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

**సామ్రాజ్యవాద శక్తులతో మతోన్మాద శక్తులు కలిసి దేశాన్ని పీడిస్తున్నాయి.**

టియుసిఐ ఆల్ ఇండియా అధ్యక్షులు అమ్రిష్ పటేల్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వనమాల కృష్ణ, కే.సూర్యం లు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదల, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. ప్రపంచాన్ని సామ్రాజ్యవాదం పీడిస్తుంటే, మన దేశాన్ని సామ్రాజ్యవాద శక్తులతో కలిసి మతోన్మాత శక్తులు పీడిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలస్తీనా గాజా, ఇరాన్ లపై ఇజ్రాయిల్, అమెరికా యుధోన్మాద దాడులను ఖండిస్తున్నామన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత ప్రజల ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్నదని ఆరోపించారు. మోడీ ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల్ని చైతన్యం చేస్తామన్నారు. దేశంలోని 40 కోట్ల మంది కార్మిక వర్గం మోడీ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా నిరసిస్తున్నదన్నారు. వచ్చేనెల 9న కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ద్వారా మోడీ ప్రభుత్వానికి కార్మిక శక్తిని తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్ ఎస్ఎల్ పద్మ, ఎం.హన్మేష్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు కే.రాజన్న, జీ.రామయ్య, సి. వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకన్న, రాజేశ్వర్, ముత్తెన్న, మల్లేష్ సత్యక్క, రమేష్, యాకుబ్ షావలి, వెంకట్, రెడ్డి, అశోక్, సాంబశివుడు, కిరణ్, ప్రసాద్, హనుమంతు, రాజు, దేవదానం, రామ్ లక్ష్మణ్ తదితరులు మరియు వివిధ జిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘంలో కొత్త శకం

రాజకీయ ప్రముఖుల సమక్షంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం!




**నిజామాబాద్, ప్రజా జ్యోతి జూన్ 22:** నిజామాబాద్ పట్టణ నగర పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం నేడు బీఎల్ఎన్ గార్డెన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. అధ్యక్షులుగా పెంట దత్తాద్రి, ప్రధాన కార్యదర్శిగా చౌటి భూమేశ్వర్ , కోశాధికారిగా మోర సాయిలు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు ఈ వేడుకలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ శుభకార్యానికి రాజకీయ ప్రముఖులు, పద్మశాలి సంఘ సీనియర్ నాయకులు హాజరై, నూతన కార్యవర్గానికి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

**ముఖ్య అతిథుల సందడి**

ఈ మహోత్సవానికి పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి, అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్ , నుడా చైర్మన్ కేశ వేణు వంటి ప్రముఖులు విచ్చేసి కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చారు.మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకార పత్రాలు అందజేత రాజకీయ ప్రాతినిధ్యంపై ఉద్ఘాటననూతన కార్యవర్గానికి పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకార పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రంగంలోనైనా సమగ్ర అభివృద్ధి సాధించాలంటే రాజకీయ ప్రాతినిధ్యం అత్యంత కీలకం పద్మశాలి వర్గం రాజకీయంగా బలోపేతం అయితేనే అన్ని హక్కులను సాధించుకోగలరు. మీరు కేవలం మీ సంఘానికే కాదు, రాష్ట్ర రాజకీయాలలో కూడా క్రియాశీలక పాత్ర పోషించాలి. అందుకు కాంగ్రెస్ పార్టీ మీకు రాజకీయంగా అవకాశాలు ఇవ్వడానికి ఎల్లప్పుడూ ముందుంటుంది అని హామీ ఇచ్చారు.

**పద్మశాలిల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అండ షబ్బీర్ అలీ**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, పద్మశాలి సమాజం రాజకీయంగా బలోపేతం కావాలన్న మీ ఆకాంక్ష మా కాంగ్రెస్ పార్టీకి అభినందనీయం. చేనేత కళాకారులుగా మీ నిబద్ధత, కష్టం ఈ దేశానికి స్ఫూర్తి. మీ సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు రాజకీయ ప్రాతినిధ్యం అత్యంత కీలకం. అందుకే, టికెట్ల కేటాయింపులోనైనా, కార్పొరేషన్లు, బోర్డులు, ఇతర కీలక పదవులలోనైనా పద్మశాలి సోదర, సోదరీమణులను ముందు వరుసలో నిలబెట్టడానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుంది. మీ గొంతును ప్రభుత్వంలో బలంగా వినిపించి, మీ హక్కులను సాధించేందుకు మేము ఎప్పుడూ అండగా ఉంటాం.

**పద్మశాలిల అండగా భూపతిరెడ్డి 10 లక్షల నిధులు, అర ఎకరం భూమి హామీ!**

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతిరెడ్డి మాట్లాడుతూ, పద్మశాలీల పట్ల తనకు ప్రత్యేక గౌరవం ఉందని, వారి అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్పష్టం చేశారు. బోర్గంలో కళ్యాణ మండపానికి 10 లక్షలు, జిల్లా సంఘానికి అర ఎకరం స్థలం కేటాయింపు ప్రక్రియ పూర్తయిందని ప్రకటించారు.

**ఉత్సాహంలో పద్మశాలి బంధువులు**

ఈ కార్యక్రమంలో నాయకులు, పద్మశాలి సంఘం ఐక్యతను, అభివృద్ధిని ప్రశంసించారు. నూతన కార్యవర్గం సంఘాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కుల ఐక్యత, రాజకీయ ప్రాతినిధ్యం, ఆర్థిక స్థిరత్వం పద్మశాలి సంఘం ప్రగతికి ఎంత ముఖ్యమో వివరించారు. పద్మశాలి సంఘ సీనియర్ నాయకులు, కుల బాంధవులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, నూతన కార్యవర్గానికి తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం పద్మశాలి సమాజంలో నూతనోత్సాహాన్ని నింపింది. నూతన కార్యవర్గం తమ బాధ్యతలను స్వీకరించడం ద్వారా సంఘంలో కొత్త శకం ప్రారంభమైందని, భవిష్యత్తులో పద్మశాలి వర్గం అన్ని రంగాలలోనూ పురోగమిస్తుందని ఆశలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో, పద్మశాలి సంఘం భవిష్యత్ కార్యాచరణకు బలమైన పునాది పడిందని చెప్పవచ్చు.

# నో ప్లాస్టిక్‌తో గెట్ టుగెదర్




**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి జూన్ 22 :** నిజామాబాద్ కాకతీయ జూనియర్ కళాశాల 2002 2004 సిఇసి బ్యాచ్ విద్యార్థులు నో ప్లాస్టిక్ తో గెట్ టుగెదర్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వాడకుండా మోదుగ ఆకులు తో తయారుచేసిన ప్లేట్స్ జొన్న వ్యర్థాలతో తయారు చేసిన గ్లాసెస్ మరియు బ్యానర్ ప్లాస్టిక్ తో కాకుండా క్లాత్ బ్యానర్ ఇలా పర్యావరణానికి హాని కలిగించకుండా విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



## ప్రజలకు ఇచ్చిన హామీల అమలు
# పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు




**బోధన్ జూన్ 22 (ప్రజాజ్యోతి)** బోధన్ మండలంలోని పెంటకుర్ద్ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ పేద ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించటం జరుగుతుందని అన్నారు. కొద్దిమంది కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు ప్రజాధనాన్ని కట్టబెడుతున్నారని అందువల్ల దేశంలో పేదరికం మరింత పెరుగుతుందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు నిధులను తగ్గించటం మూలంగా పేద ప్రజలు జీవించటమే గగనమైపోతుందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పేదల ఎకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తామని హామీ ఇచ్చి మూడోసారి అధికారంలోకి వచ్చిన పేదలను ఆదుకోవడంలో విఫలమయ్యారని అన్నారు. ప్రభుత్వ భూములను పేదలకు పంచకుండా పెద్దపెద్ద కంపెనీలకు కట్టబెడుతున్నారని అధికారంలోకి వచ్చిన తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండటానికి ఇల్లు ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ వాటిని విస్మరిస్తున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని, పెన్షన్లను పెంచుతామని, అందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చి వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఫలితంగా పేదల బతుకుల్లో మార్పులు రావటం లేదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కష్టజీవులందరూ పేదలందరూ ఐక్యంగా ప్రభుత్వాలను నిలదీసి తమ హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం సిపిఎం పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరిన వారికి కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బోధన్ ఏరియా కార్యదర్శి శంకర్ గౌడ్, రూరల్ మండల కార్యదర్శి ఏషాల గంగాధర్, అదేవిధంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు రాములు, గ్రామ కార్యకర్తలు జయమ్మ, గంగమణి, గౌతమ్, గంగమణి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
# సన్మానించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 22.** నిజామాబాద్ నగరంలో జరిగే పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు వెళ్తూ కామారెడ్డి జిల్లా కార్యాలయంకామారెడ్డి పట్టణంలోని షబ్బీర్ అలీ నివాసంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను సోమవారం సన్మానించారు. మరియు కామారెడ్డి నియోజకవర్గ ముఖ్య నాయకులతో అల్పాహార విందులో పాల్గొని స్థానిక ఎన్నికల కోసం పార్టీ బలోపేతం గురించి దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛము ఇచ్చి శాలువాతో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వం నుండి వచ్చే ఉచిత
# ఉపకరణాలు దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి



**బీర్కూర్ ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ జూన్ 22** ప్రభుత్వం దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఉచితంగా అందించనుందని అర్హులైన దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలని దివ్యాంగుల హక్కుల సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమ్మరి సాయిలు పేర్కొన్నారు మోటార్ వాహనాలు, బ్యాటరీ వీల్ చైర్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్, బ్యాటరీ మినీ ఆటో హైబ్రిడ్ వీల్ చైర్, లాప్టాప్ ట్యాబ్, చరవానులు, ట్రై సైకిల్, సాధారణ వీల్ చైర్ మొదలగునవి ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది నిరుద్యోగులు పదవ తరగతి ఇంటర్ ఆపైన చదువుతున్న అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు %ఊా వాదీవీమీ% వెబ్సైట్లో ఈనెల 27 తారీకు వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# రైతుగా మారి అరక పట్టి పొలం దున్నిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- రైతు భరోసా డబ్బులు అర్హులైన ప్రతి రైతు కుటుంబాలకు జమ చేయబడుతున్నాయి కలెక్టర్
- జిల్లాలోని 2,54,504మంది రైతుల ఖాతాల్లో మొత్తం 207,14,20,772 రూపాయలు జమ
- జిల్లాలో ఎక్కడ విత్తనాలు ఎరువులు కొరతలేదు - నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు





**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని ఎల్లంపల్లి తాండ రైతు విట్టల్ కు సంబంధించిన పత్తి పంటను పరిశీలిస్తూ రైతుతో కలిసి కలుపు తీసే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.రైతు భరోసా డబ్బులు అర్హులైన ప్రతి రైతు కుటుంబాలకు జమ చేయబడుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ పొలం బాట పట్టారు. నిత్యం బిజీగా ఉంటూ ఆదివారాలు సెలవు రోజులను చూడకుండా ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రగతిని పరిశీలిస్తూ జిల్లాలో సుపరిపాలన లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంలో టేక్మాల్ మండలం ఎల్లంపల్లి తండా విట్టల్ కు సంబంధించిన పత్తి పంటను పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా విట్టల్ బాగున్నావా మీకు ఎంత పొలం ఉన్నది మీరూ పత్తి పంటను ఎప్పుడు వేశారు. విత్తనాలు ఎక్కడ కొన్నారు, ప్రస్తుతం ఎలాగ ఉన్నది పత్తిలో చీడపీడలు నివారణకు తీసుకుంటున్న జాగ్రత్తలు, దిగుబడి వివరాలు అడిగిన కలెక్టర్ ప్రస్తుత వాతావరణ ప్రతికూల అనుకూల పరిస్థితులు ప్రభావం తెలియజేస్తూ అరక పట్టి పొలం దున్నారు. స్వయంగా కలెక్టరే వచ్చి పత్తి పంట సాగు వివరాలు తెలుసుకోవడంతో విట్టల్ రైతు ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సరిపడ విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచామని నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతు భరోసా డబ్బులు రైతు భరోసా కింద ఆదివారం వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద జిల్లాలోని 2,54,504మంది రైతుల ఖాతాల్లో మొత్తం 207,14,20,772 రూపాయలు జమ చేసినట్లు తెలిపారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, సాగు అవసరాలకు ఈ నిధులు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.

## 24 న మెదక్‌కు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక

డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయాసాగర్



**మెదక్( ప్రజాజ్యోతి ) జూన్ 22:** ఈ నెల 24న మెదక్ జిల్లాలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటిస్తున్నారని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్,డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ లు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అట్రాసిటీ,ఎస్సీ,ఎస్టీల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నందున బాధితులు తమ సమస్యలపై పిర్యాదులు చేయాలన్నారు. జిల్లాలోని అట్రాసిటీ కేసులు,ఎస్సీ,ఎస్టీల సమస్యల పరిష్కారంకు కమిషన్ ను సంప్రదించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విన్నవించారు.

## సీఎంర్ఫ్ చెక్కును అందజేసిన మాజీ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి



**కల్హే ర్. 22.జూన్.ట ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన గోవిందు యాదయ్య ఆరోగ్యం బాగాలేనందున వారి ఆస్పత్రి కర్చుల నిమిత్తం.తుర్కాపల్లి మాజీ సర్పంచ్ కుమ్మరి పరమేశ్ ప్రత్యేక చొరవతో ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 53000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన. నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి నారాయణఖేడ్ బి. అర్. ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,తుర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ కుమ్మరి పరమేశ్. ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆరేటి శ్రీనివాస్ రెడ్డి, అల్లాపూర్ మాజీ సర్పంచ్ ఎక్ నాథ్ రావు ,కుర్మ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ,తుర్కపల్లి యువ నాయకులు చింటు నరేష్,మచ్కురి తుకారాం తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

- అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్



**అందోలు, జూన్ 22, (ప్రజా జ్యోతి):** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ అభివర్ణించారు. ఆదివారం మండలంలోని కన్సాన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు నిరుపేదలను ఆర్థిక ఊబిలో కూరుకు పోనీయకుండా ఆదుకుంటుందని, పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్నారన్నారు. మంచి ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అందని ద్రాక్షగా మారిన ప్రైవేట్ పాఠశాల విద్య

- మితిమీరుతున్న ప్రైవేట్ పాఠశాల ఫీజ్‌లు - స్టేషనరీ యూనిఫామ్ పేరు మీద అక్రమంగా వసూళ్లు
- పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి - బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్

**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 22:** మెదక్ జిల్లాలో పాఠశాల యాజమాన్యంలు నూతన సంవత్సరం అడుగు పెడుతున్న తరుణంలో విద్యార్థులకు చుక్కలు చూపిస్తున్నారని బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్ ఆరోపించారు. పాఠశాలల్ని వ్యాపార కేంద్రాలుగా చేసుకుంటు అక్రమంగా ఫీజ్ లు పెంచుతు విద్యార్థుల తల్లిదండ్రుల నుండీ డబ్బులను గుంజెసుకుంటున్నారు. పాఠశాలలో ఉన్నత విద్యను చదువుకోవాలని వచ్చిన విద్యార్థులకు పీజులు కట్టలేక చుక్కలు చూస్తున్నారు. రాజకీయ, విద్యాధికారుల అండ దండలతో మెదక్ పట్టణంలో విద్యార్థుల చదువుని కొనే విధంగా పాఠశాల యాజమాన్యలు విద్యార్థులని పిడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వధికారులు ఉన్నారా మొద్దునిద్ర పోతున్నారా? విద్యార్థులకి ఓటు హక్కు లెదని విద్యార్థులని పట్టించుకున్న పాపాన పోవటడం లేదు, ఇక్కడ ఉన్న విద్యాధికారులు ముడుపులు తీసుకొని ప్రైవేట్ పాఠశాలలో ఇష్టానుసారంగా పుస్తకాలు, బ్యాగులు, బట్టలు, చివరికి సాక్సులు కూడా బయట దొరికే దాన్ని కన్నా అధికంగా



డబ్బును విద్యార్థుల కుటుంబాల నుంచి ముక్కుపిండి జలగల్లా పిడిస్తు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా అధికారులు మొద్దునిద్రను విడి విద్యార్థులకి ఉన్నత విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు,జిల్లాలోని పాఠశాల యాజమాన్యలు విద్యార్థులల నుంచి అక్రమంగా స్టేషనరి యూనిఫామ్ పేరు మీద వసూళ్లు చేస్తే తగిన గుణపాఠం చెప్తామని బీజేవైఎం మెదక్ జిల్లా కమిటీ తరఫున హెచ్చరించారు. అక్రమంగా విద్యార్థుల దగ్గర దోచుకునే పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని లేనియెడల డిఈఓ ఆఫీస్ ముట్టడి చేస్తామన్నారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం ఫీజు రేట్లు పెంచుతున్నామని నిరుపేద తల్లిదండ్రులకు తెలియజేస్తున్న ప్రైవేట్ యాజమాన్యం మీకు నచ్చితే చదివించండి లేదంటే ఇంటికి పంపించేస్తామని నిరుపేద కుటుంబాలపై జులూమ్ చూపిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా ర్యాంక్ లని,అద్దాల మేడలను చూసి తమ పిల్లలని అడ్మిషన్ చేసి అప్పుల పాలై ప్రాణాల మీదికి తెచ్చుకోకూడదని సతీష్ కోరారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గణనీయమైన మార్పులు

- మెరుగైన సౌకర్యాలతో కస్తూర్బా గాంధీ విద్యాలయాలు - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**అల్లాదుర్గం జూన్ 22 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గణనీయమైన మార్పులు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.ఆదివారం అల్లాదుర్గం లోని ప్రభుత్వ వైద్యశాల, కేజీబీవీ పాఠశాల, ఎస్సీ వసతి గృహంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది హాజరు పట్టిక, ఓపి రిజిస్టర్ లను కలెక్టర్ తనిఖీ చేశారు.ఆస్పత్రిలోని ఓపి వార్డ్ , ఫార్మసీ, ప్రాథమిక గది, పేషెంట్ వార్డును పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ అధికారులు సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆదివారం కూడా సమయపాలన పాటిస్తున్న సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు కల్పించాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య ,రుచికరమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఆదివారం అల్లాదుర్గం లోని ఎస్సీ బాలుర హాస్టల్, కేజీబీవీ వసతి గృహంను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి మరమ్మత్తు పనులను పరిశీలించారు. అనంతరం బాలుర ఎస్సీ హాస్టల్ ను తనిఖీ చేశారు. వసతి గృహం లోని నిత్యవసర సరుకుల స్టోర్ రూమ్ ను, వంటగది, తరగతి గదులు, మరుగుదొడ్ల ను పరిశీలించారు. సందర్భంగా హాస్టల్లో ఎలాంటి సదుపాయాలు అందుతున్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని సంక్షేమ హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పిస్తుందని విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, మంచి భోజనాన్ని అందించాలని వార్డెన్ ను ఆదేశించారు. హాస్టల్లో ఎలాంటి సమస్యలు మరమ్మత్తులు ఉన్నాయని వార్డెన్, విద్యార్థులను, అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, ఎస్సీ హాస్టల్ వార్డెన్ కిషోర్ జోషి, ప్రాథమిక ఆరోగ్య సి హెచ్ ఓ సుదర్శన్, విద్యార్థులు పాల్గొన్నారు.


# ప్రపంచ క్రీడా వేదిక ఒలంపిక్

- అసంఘటిత భావాలను ఏకం చేసే అద్భుత విన్యాసాలు
- అన్ని ఆటలకు చేయూతనిచ్చే అపూర్వ కలయిక
- జడత్వం నుంచి చైతన్యానికి మార్చి శక్తిపాతం ఒలంపిక్ క్రీడలు
- జన్మభూమి కోసం త్యాగం చేసిన వీరుని స్ఫూర్తి మారతన్ పరుగు

**ప్రజా జ్యోతి రామాయంపేట జూన్ 22** మానవ జీవితంలో పోటీ లేని జీవితం నిస్సారమైందని చరిత్రలో ప్రతి ఒక్కరు ఏదో సాధించాలని పోటీ తత్వంతో రాజ్యాలను యుద్ధాలను సాగించారు పోటీ లేని జీవితం సారంలేని వంటకం వంటిది ప్రతి వ్యక్తి తాను తన స్వార్థం కోసం జీవన మనుగడ కోసం నిరంతరం మనసును ఏకీకృతం చేసి కష్టపడుతుంటాడు కానీ అతనికి ఏదో లోటు నిస్సారమైన జీవితం ఏమిటని తనం తను ప్రశ్నించుకుంటాడు అలాంటప్పుడు అతడు ఏదో ఒక వినోదమైన ఆనందమైన మార్గం కోసం అన్వేషిస్తాడు తాను పడ్డ కష్టాలు మానసిక ఒత్తిడి లోనుంచి బయటపడి తనలోని నిస్సారతను ఆనందం ద్వారా మళ్లీ తన నిత్య కృత్యంలో ముందుకు వెళుతూ శక్తిని పొందుతున్నాడు వివరంగా చెప్పాలంటే తన కార్యక్రమాలకు ముందుకు వెళ్లడానికి అతడు పొందిన ఆనందం కళల ద్వారాను క్రీడల ద్వారానో తిరిగి శక్తిని పొందుతున్నాడు ప్రపంచంలో మానవుడే కాకుండా క్రూర జంతువులైన సింహాలు పులులు విష సర్పాలు కూడా తన నిత్యజీవితంలో ఆహార సంపాదన వేట ముందు తర్వాత కూడా ఆటలు సయ్యాటలు ఆడుతూ తన తన నిత్యజీవితంలో ముందుకు వెళుతున్నది ఇది మానవునికి తర్వాతే గుర్తించడం విశేషం సృష్టిలో మానవ జననంలో యుద్ధాలు పరస్పర మారణ హోమాలు సృష్టించిన క్రూరులైన వ్యక్తులు కూడా ఆటల్లో పాలుపంచుకొని ఆనందపడటం సహజం ఫుట్బాల్ క్రీడకు అంకురం పడిన శత్రువు తలను నడుక్కొని వచ్చి తోలుతో చుట్టి రెండు జట్టులుగా మారి కాళ్ళతో ద్వేషంతో తన్నుతూ వచ్చిన నేడు ఫుట్బాల్ గా మారింది అలాగే గ్రీస్ తన చుట్టూ దేశాలతో భీకరమైన యుద్ధాలను చేస్తూ ఉండేదని యుద్దాలతో విజయాలతో అపజయాలతో అలిసిపోయిన రాజులు వీరులు తమ మధ్యలో ఒక ఒప్పందం ప్రకారం ఒకచోట క్రీడా వేదికను ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఇదే ఒలంపియా అనే స్థలంలో జరిగింది ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి క్రీస్తుపూర్వం ఎనిమిదో శతాబ్దం లో జరిగిన ఈ క్రీడా వేదిక అప్పటి క్రీడలైన గుర్రపు స్వారి కుస్తీ పోటీలు వీలు విద్య రకాల పోటీలు జరిగేవి మధ్యలో గ్రీకు రాజు వీటిని నిలిపివేయడంతో కొన్ని వందల సంవత్సరాలు ఒలంపిక్ పోటీలు నిర్మించడం జరిగింది 1896లో అదే స్థానంలో మళ్లీ క్రీడా పోటీలను వేదిక ఏర్పాటు చేయడం జరిగింది ఇలా మొదలైన ఒలంపిక్ క్రీడలు కొన్ని మాత్రమే పోటీల నిర్వహిస్తూ కొనసాగింది మొదట్లో క్రీస్తుపూర్వం పోటీలలో గెలుపొందిన వారికి అక్కడి ఆలివ్ తీగలతో చేసిన రింగులను బహూకరించేవారు దాని విలువ అత్యంత అమూల్యమైందని అప్పటివారు గర్వించేవారని మనకు తెలుస్తుంది ప్రస్తుతం ఆటలేని జీవితాలు ఏ గ్రామీణ ప్రాంతం నుంచి దేశ రాజధాని వరకు జీవితంలో భాగంగా మారింది వాటిని గ్రామీణ ప్రాంతాల నుండి జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు తీసుకువెళ్లే సత్తువ ఉన్న వేదిక ఒలంపిక్ ప్రతి ఒక్కరు ఈ విశ్వ క్రీడా కురుక్షేత్రంలో తమ యొక్క ప్రతిభను చాటి తీసుకున్న స్థానాన్ని ప్రపంచంలో ఒక చరిత్ర లిఖించబడుతున్నది ఒలంపిక్ డే సందర్భంగా రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ మరియు ఫుట్బాల్ అకాడమీ ద్వారా విద్యార్థులకు క్లబ్బు సభ్యులకు ఫుట్బాల్ ఆర్చరీ హాకీ బ్యాట్మెంటన్ పోటీలను నిర్వహిస్తూ క్రీడలు అందరు పూర్తి పొందాలని నిర్వహిస్తున్నది

## పదో తరగతి మెమో పోగొట్టుకున్న విద్యార్థి

**సిర్గాపూర్ జూన్ 22(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని జీవుల నాయక్ తండాకు చెందిన రాథోడ్ గర్బ్యా నాయక్ తండ్రి రాథోడ్ మారుతీ కి సంబందించిన పదో తరగతి మెమో నెంబర్ 2016114158 గల సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్ బ్యాగు నారాయణ్ ఖేడ్ లో పోగుట్టుకున్నారని సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చెయ్యడం జరిగింది. ఈ సందర్బంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...ఒక వ్యక్తి ఎంతో కస్టపడి చదువుకున్న పత్రాలు, పై చదువు కొరకు ఉపయోగపడే సర్టిఫికెట్ అ వ్యక్తి పై చావులకొరకు గాను జీవితంలో ఉన్నత స్థాయికి, ఉద్యోగాల కొరకు ఉపయోగపడే సర్టిఫికెట్ లు ఎవరికైనా దొరికితే సర్టిఫికెట్ కు సంబందించిన వారి అడ్రస్కు గాను, సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ కు అందించి సహాయ పడిన వారావుతారని అన్నారు.




## వీరశైవ లింగాయత్ నూతన కమిటీ సభ్యుల సన్మానం



**రాయికోడ్ జూన్ 22 (ప్రజా జ్యోతి)** మండల వీరశైవ లింగాయత్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం వీరభద్రేశ్వర ఆలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మోట్లకుంట సంగమేష్, బి. దత్తు పటేల్, డి. రవి పటేల్, బి. అమర్ పటేల్, బి. సంతూ పటేల్. బరుర్ శంకర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత - ఏఇ వెంకటేష్

**మోమిన్ పేట్. జూన్ 22. (ప్రజాజ్యోతి):** మోమిన్ పేట్ మండల కేంద్రంలో విద్యుత్తు మరమ్మత్తుల కారణంగా సోమవారం మోమిన్ పేట్ మండల పరిధిలోని అంరాదిఖుర్దు, అంరాదికలన్, కొత్త కోల్కుంద, పాత కోల్కుంద, రావులపల్లి గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ వెంకటేశం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమ్మతులలో భాగంగా విద్యుత్ తీగలకింద ఉన్నటువంటి చెట్ల కొమ్మలు తొలగించడం జరుగుతుంది. పైన పేర్కొన్న గ్రామాల విద్యుత్ నియోగదారులు సహకరించగలరని ఆయన కోరారు.

## ఘనంగా చిన్నారుల శారి ఫంక్షన్



**తాండూర్ జూన్ 22 ప్రజా జ్యోతి :** తాండూర్ మండలం చెన్గేష్పూర్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ కూతురు శారీ ఫంక్షన్ ను ఆదివారం రోజు పట్టణ శివారులోని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఇట్టి పంక్షన్ కు ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకుడు పెద్దోళ్ళ ఆనంద్ కుమార్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ వేడుకలలో వెంకట్ రాములు గౌడ్, సత్యనారాయణ గౌడ్, బాల్ రాజ్ గౌడ్, యోగి ఆనంద్, ప్రజా హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు టీ అంజన్న, బాలయ్య గౌడ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నరేష్ కుమార్, మల్లప్ప, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## మంచినీరు కలుషితమవుతున్న పట్టించుకోరా

- ఎక్కడ చూసిన లీకేజీలే - జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తాం
- జనసేన పార్టీ సీనియర్ నాయకుడు అమ్రేష్ ముదిరాజ్





**తాండూర్ జూన్ 22 ప్రజాజ్యోతి :** తాండూర్ మండలం అంతారం గ్రామ పంచాయతీ పరిధిలో గల అనుబంధ గ్రామమైన దస్తగిరి పేట గ్రామంలో మంచినీటి సరఫరాకు ఇబ్బందులు అవుతున్న ఎక్కడ చూసినా లీకేజీలు ఏర్పడిన కూడా గ్రామపంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని జనసేన పార్టీ సీనియర్ నాయకుడు అమ్రేష్ ముదిరాజ్ గుర్తు చేశారు. ఎన్నో రోజులుగా మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న మంచి నీళ్లలో మురికి నీళ్లు వస్తున్నాయని గ్రామస్తులు పలుమార్లు విన్నపం చేసిన పట్టించుకోలేదన్నారు. అలాగే మంచినీటి బోర్ నుంచి కూడా మురికి నీరు వస్తుందన్నారు. చాలా రోజులుగా వీధి దీపాలు అమర్చకపోవడం రోజు అంధకార పరిస్థితిలే ఉన్నాయన్నారు. ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. రానున్న వర్షాకాలంలో ప్రజలు రోగాల బారిన పడితే అధికారులే బాధ్యత వహించాలన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలు

- రచ్చ కట్ట సమావేశంలో బిజెపి నాయకులు





**తాండూర్ జూన్ 22 ప్రజాలజ్యోతి :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని బిజెపి సీనియర్ నాయకులు గుర్తు చేశారు. ఆదివారం రోజు పాత తాండూర్ తెలుగు గడ్డ ప్రాంతంలో స్థానిక ప్రజల సమక్షంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, కార్యదర్శి బంటారం భద్రీశ్వర్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని రచ్చ కట్ట సమావేశంలో స్థానిక ప్రజలకు వివరించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం నిరంతరం పేదల సంక్షేమం కోసమే పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు మంతటి రాజు, 169.170.171.172 భూతు స్థాయి కమిటీ అధ్యక్షులు వన్నాడి శ్రీకాంత్,కటిక ఉద్యయకిరణ్, ఎరం అనిల్, అల్లాపురం రాజు, యువ నాయకులు గడుగు రవి, గొల్ల శ్రావణ్,జంగం నర్సింహ, నరేష్, పల్లె నరేందర్, పలువురు బిజెపి కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**బషీరాబాద్ జూన్ 22 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్లో ఆదివారం రోజు 2003 -04 పదవ తరగతి చదివిన సుమారు 45 మంది పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 21 సంవత్సరం తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవాలని ఆలోచనతో గత వారం రోజుల్లో నుంచి పూర్వ విద్యార్థుల ప్రణాళిక రూపొందించుకొని ఈరోజు పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు, హనుమంతరావు రాములు సార్, హనుమంతు పిటి, ఆనందు, నాగరాజ్, అశోక్, సతీష్, చంద్రప్ప, పవన్, జగదేవి మేడం, మాధురి మేడం, వెంకటస్వామి, నాగరాజ్, అంబ ప్రసాద్ యాంకర్, చదువులు బోధించిన గురువులకు, మెమొంట్, శాలువాతో, ఘనంగా సత్కరించి, బాల్యంలో తాము చదువుకున్న పాఠశాలల్లో తీపి గుర్తులను నెమరు వేసుకొని అప్పటి బాల్య స్నేహితులను తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన పలవరు పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతగానో ఆనందాన్ని ఇచ్చిందని తమ ఉపన్యాసంలో పేర్కొన్నారు. మా పదవ తరగతి బ్యాచ్ లో ఏ ఒక్కరికి ఏ సమస్య వచ్చినా మేమందరం తోడుగా ఉంటామని అన్నారు, ఈ సందర్భంలో పాఠశాల మౌలిక సదుపాయాలకు తమ వంతు కృషి చేస్తామని ఆర్థిక సాయం అందజేస్తామని పూర్వ విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు, ప్రజెంట్ ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీ

- ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కోల్పోతున్న ప్రజలు
- ప్రైవేటు బాటపడుతున్న ఉద్యోగస్తులు
- పుస్తకాలు,దుస్తుల విక్రయాలు చేస్తున్నారని
- ప్రజా సంఘాల ఆరోపణలు

**తాండూర్ జూన్ 22 ప్రజాజ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ప్రభుత్వ ఉద్యోగస్తులే గండి కొడుతున్నారని ప్రజాసంఘాల నాయకులు సిఐటియు జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు బుసచంద్రయ్యలు విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగస్తులుగా కొనసాగుతూ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఉద్యోగస్తుల పిల్లలను చేర్పించడంతోనే ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు వ్యాపారస్తులతో కుమ్మక్కై అధిక ఫీజులు, దుస్తులు స్టేషనరీ వంటి సామగ్రిని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆరవ తరగతి నుండి ప్రభుత్వం గుర్తించిన పాఠ్యాంశాలనే బోధించాల్సి ఉండగా అదనంగా మరో మూడు సబ్జెక్టులను (కంప్యూటర్, జీకే, ఎన్విరాన్మెంట్ సైన్స్)ను విక్రయిస్తు అధిక ధరలతో విక్రయిస్తూ పుస్తకాల దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు ఒక్కో పాఠశాలలో ఒక్కో పాఠ్యాంశాలను కొనసాగిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కాకుండా ఉద్యోగస్తులు, ప్రజాప్రతినిధుల పిల్లలు ప్రైవేటు విద్యాసంస్థల్లో చేర్పించడంతో ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రజలకు పూర్తిగా నమ్మకం కోల్పోతున్నారని సిఐటియు, ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ హక్కుల పోరాట సంఘం ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. తాండూరు పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో అధిక ఫీజుల దోపిడిని బుక్స్, యూనిఫామ్స్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల జేబులను కాళీ చేస్తున్న దోపిడి వ్యవస్థను అరికట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాధికారి (డీఈవో) కలెక్టర్ స్పందించి ప్రైవేటు పాఠశాలలు కలశాలలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా నామమాత్రంగా ప్రభుత్వం ద్వారా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం కంటే ప్రభుత్వ ఉద్యోగులు,ఎంపీ,ఎమ్మెల్యే, ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ల



పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కే చంద్రయ్య,కే ఎన్ పి ఎస్ జిల్లా నాయకులు జి రత్నం తదితరులు ఉన్నారు.

## గంధంగూడలో రెచ్చిపోతున్న కబ్జా రాయళ్లు

- కొత్త చెరువులో మట్టిని నింపుతూ కబ్జాజ
- పట్టించుకోని హైడ్రా, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు
- హైడ్రా అధికారులు కొత్త చెరువును కాపాడేనా ?
- అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు- స్థానికులు
- చెరువు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి- స్థానికులు





**రాజేంద్రనగర్, జూన్ 22 (ప్రజా జ్యోతి) :** కబ్జా రాయళ్లకు చెరువులు, కుంటలు, నాళాలు ప్రభుత్వ భూములు తమ కెవి కావు అతీతం అంటూ యదేచ్ఛగా రెచ్చిపోతూ ఏకంగా చెరువులోనే మట్టిని నింపుతూ కబ్జా చేస్తున్న అధికారులు మాత్రం కన్నెత్తి చూడడం లేదు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడ లోని సర్వేనెంబర్ 66 లో 4 ఎకరాల 13 గుంటల విస్తీర్ణంలో కొత్త చెరువు ఉంది. అయితే గత కొన్ని రోజులుగా కొత్త చెరువులో ఆక్రమణలు జరుగుతున్నాయని అధికారులకు స్థానికులు అనేకమార్లు ఫిర్యాదు చేశారు అయితే ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు మాత్రం పట్టించుకోలేదు దీన్ని అదునుగా చేసుకున్న కబ్జా రాయులు యదేచ్ఛగా రెచ్చిపోతూ పట్టపగలే టిప్పర్లతో మట్టిని తెచ్చి చెరువులో మట్టిని పూసి నింపుతున్నారు. అయితే ఈతంగంపై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఒక్క అధికారి కూడా గంధం కూడా లోని కొత్తచెరువును పరిశీలించిన దాఖలాలు లేవన్నారు. పేదవాడు ఉండడానికి గుడిసె వేసుకుంటే వెంబడే అధికారులు వచ్చి దాన్ని కూల్చివేస్తారు కానీ కోట్ల విలువైన భూమి చెరువులో మట్టిని పోసి నింపి కబ్జా చేస్తుంటే మాత్రం అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. చెరువులు, కుంటలు అన్యాక్రాంతమవుతున్నాయని వాటిని కాపాడడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైడ్రా కమిటీని తీసుకువచ్చిన చెరువుల కబ్జాలు మాత్రం ఆగడం లేదు. పేదవాడికొక న్యాయం పెద్దవాడికి ఒక న్యాయమా అని స్థానికులు వాపోతున్నారు ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు గంధం గూడా లోని కొత్తచెరువు కబ్జాను పరిశీలించి చెరువులో మట్టిని నింపి కబ్జాకు యాత్నించిన కబ్జా రాయలపై క్రిమినల్ కేసు నమోదు చేసి చెరువును కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. కొత్త చెరువు కబ్జాపై ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదు- స్థానికులు గండిపేట మండలం గంధం గూడాలు ఉన్న కొత్తచెరువు లో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు మట్టిని తెచ్చి నింపి కబ్జార్ చేస్తున్నారని గతంలోని రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో పాటు హైడ్రాధికారులకు కూడా ఫిర్యాదు చేశామని అయినా ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి కూడా కొత్తచెరువును పరిశీలించిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరువుల కుంటలు కాపాడడానికి హైడ్రా కమిటీని తీసుకువచ్చామని గొప్పలు చెబుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం చెరువులు కుంటలు కాపాడే ప్రయత్నం జరగడం లేదన్నారు. ఇప్పటికైనా హైడ్రా అధికారులు గంధం కూడా లోని కొత్తచెరువును పరిశీలించి చెరువులో మట్టి పోసి కబ్జా చేసిన కబ్జారాయులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చెరువును కాపాడాలని కోరుతున్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## రాజేంద్రనగర్‌లోని ప్లాస్టిక్ చైర్ కంపెనీలో అగ్నిప్రమాదం



- మంటలు గమనించి బయటికి పరుగులు తీసిన కార్మికులు
- మంటలు అర్పిన అగ్నిమాపక సిబ్బంది
- తప్పిన పెను ప్రమాదం, భారీగా ఆస్తి నష్టం



**రాజేంద్రనగర్, జూన్ 22 (ప్రజాజ్యోతి) :** ప్లాస్టిక్ చైర్స్ కంపెనీలో మంటలు చెలరేగి కంపెనీలో ఉన్న ప్లాస్టిక్ చేలు పూర్తిగా దగ్ధమైన ఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాస్త్రిపురంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ శాస్త్రీపురంలోని ఓ ప్లాస్టిక్ చైర్ల కంపెనీలో మంటలు చెలరేగి పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడడంతో అందులో పనిచేస్తున్న కార్మికులు మంటలను గమనించి బయటికి పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకున్నారు. వెంటనే అగ్నిపాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న రెండు ఫైల్ ఇంజన్లు అగ్నిమాపక సిబ్బంది వెంటనే మంటలను ఆర్పి వేశారు. అప్పటికే కంపెనీలో ఉన్న ప్లాస్టిక్ చైర్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. కానీ కంపెనీలో ఉన్న చైర్లు పూర్తిగా కాలిపోవడంతో ఆస్తి నష్టం జరిగింది. ఘటన స్థలానికి చేరుకున్న మైలార్దేవుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా వి105ఏ ఆధ్వర్యంలో యోగా,బ్లడ్ క్యాంప్

**శేరిలింగంపల్లి, జూన్ 22 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025 సందర్భంగా కాన్ఫిడెంట్ ఫ్రైడ్ ,ఫ్రెండ్స్ కాలనీ, చందానగర్ క్లబ్ హౌస్‌లో యోగా టీచర్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్ వి 105ఎ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అయిన కందుల అనురాధ లక్ష్మి.యోగ సాధన అంతర్జాతీయ యోగఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్,షుగర్ టెస్ట్ మిత్ర బ్లడ్ సెంటర్ వారి చేత నిర్వహించడం జరిగింది.ఈ బ్లడ్ క్యాంప్‌లో 26 మంది బ్లడ్ డొనేట్ చేశారు.ఈకార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా వి105 ఏ డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జ్ అమ్మకు గౌరమ్మ, కందుల గోపాల కృష్ణారావు రీజియన్ 8,రీజియన్ 9 రీజియన్ చైర్ పర్సన్‌లు ఆత్మకూరు హరి శివరామకృష్ణ,ఆత్మకూరి హరిగా వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా వి 105ఏ గవర్నర్ ఇరుకుల ప్రదీప్ కుమార్,



అతిధిగా వైస్ గవర్నర్ సిల్వర్ కెసిఎఫ్ సముద్రాల కృష్ణమూర్తి, చందానగర్ ఆర్య వైశ్య సంఘం పెద్దలు వనమా శ్రీనివాస్ రీజియన్ 8,9లో వున్న ఐపిసి మనోజ్, డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ పచ్చిపులుసు శ్రీనివాస్, జోన్ ఛార్ పర్సన్‌లు, క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శిలు, కోశాధికారులు,



మాజీ అధ్యక్షులు, మాజీ కార్యదర్శులు, మాజీ కోశాధికారులు, సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.రక్తదాతలకు అభయ హస్తం యూనివర్సల్ ట్రస్ట్ వారు కాంప్లిమెంట్ కిట్ ,మిత్ర బ్లడ్ సెంటర్ వారు ఆక్యుప్రెషర్ టూల్స్ యోగ సాధకులకు అందించారు.

## ఆపరేషన్ కగారును తక్షణమే ఆపాలి

- మావోయిస్టులతో చర్చలు జరపాలి
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెలపల్లి శ్రీనివాసరావు





**రాజేంద్రనగర్, జూన్ 22 (ప్రజా జ్యోతి) :** ఆపరేషన్ కగారును తక్షణమే నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు కొనసాగించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెలపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో ఓ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలులతో కలిసి ఆయన మాట్లాడారు. మధ్య భారతంలో మావోయిస్టుల మీద దారుణమైన హింసాకాండ కొనసాగించడం భారీ బలగాలను మోహరించి వారిని హతమార్చాలని కుట్ర కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని ఆయన హితవు పలికారు. మావోయిస్టులు కూడా ఈ దేశ పౌరులేనని వారిని ఉగ్రవాదుల మాదిరిగా చూడకుండా వారు ఒక సైదాంతిక విధానం మీద పోరాటం చేస్తున్న ఉద్యమకారులు లాగా చూడాలని ఆయన అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తప్పిదం కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాల మీద నింద వేయడం సరైనది కాదని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి కుంభకోణాలపై సమగ్ర విచారణ చేసి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యా సంస్థలు కాన్వెంట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేసి విద్యాసంస్థలను వ్యాపార కేంద్రాలుగా మార్చడం దారుణమైన చర్యా అని ఆయన మండిపడ్డారు. విద్యను అంగట్లో సరుకు లాగా మార్చిన ఈ ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను కళాశాలలను అభివృద్ధి చేయడంలో వెనుకబాటు పడుతున్నాయని ఆయన అన్నారు.భవిష్యత్తులో ప్రజా సమస్యల మీద ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, సహ కార్యదర్శి అన్నెపు ప్రభు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి థియేటర్ రోడ్డులో వెంటనే బాగు చేయాలి

- గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమ్మిరి శెట్టి సాయి బాబా

**శేరిలింగంపల్లి,జూన్ 22 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లోని శ్రీదేవి థియేటర్ రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలని చందానగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరనంది శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దేవి థియేటర్ రోడ్డు ర్యాలీ లో పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా.ఈ సందర్భంగ సాయిబాబా మాట్లాడుతూ ...శ్రీ దేవి థియేటర్ నుండి రాజేందర్ రెడ్డి కాలనీ వైపు వెళ్ళే రోడ్డు అస్తవ్యస్తంగా మారింది, దీనివల్ల వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు రోడ్డు అడుగడుగునా గుంతలే ఉన్నందున ద్విచక్ర వాహనదరులు ముఖ్యంగా మహిళలు బండి అదుపు తప్పి కింద పడిపోవడం గాయల పాలవడం జరుగుతుంది.వచ్చేది వర్షా కాలం కనుక మరింత ఇబ్బందులు ఎదొరకావాల్సి వస్తుంది కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని రోడ్డు మరమ్మత్తు పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పరనంది శ్రీకాంత్ మిద్దెలమల్లారెడ్డి,రవి యాదవ్,సతీష్ రావు,వాళ్ళ హరీష్ రావు,కిరణ్ యాదవ్,గోపరాజు శ్రీనివాస్ రావు,రామకృష్ణ గౌడ్,ఎండీ సలీమ్,మల్లేష్ యాదవ్,దొంతి చిన్న,ఎండీ అప్సర్,ఉపేందర్,రవి తేజ,మనోహర్ రెడ్డి,బాబు మోహన్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.






# రైతు నేస్తం ఆరుద్ర పురుగు

- కొన్ని గ్రామాల్లో కనిపించిన ఆరుద్ర పురుగులు - ఇవి ఎక్కువగా కనబడితే ఆ సంవత్సరం సంవృద్ధిగా వర్షాలు పడతాయి అని రైతుల నమ్మకం
- అంతరించి పోతున్న "ఆరుద్ర పురుగు" ఆరుద్ర కార్తెలో మాత్రమే కనిపించె అరుదైన అతిథి ఆరుద్ర పురుగు.
- కేవలం సీజన్‌లో మాత్రమే కనబడి మళ్ళీ సంవత్సరం తరువాత కనబడే పురుగు ఆరుద్ర పురుగు మాత్రమే

**జగిత్యాల,జూన్22, ప్రజాజ్యోతి :** ఆ దేవుడీ లీలలో ఇదొకటి... కేవలం ఒక సీజన్ లో మాత్రమే కనిపించి మల్లి ఏడాది వరకు కనిపించని జీవుల్లో ఇవి ఒక జాతి.ఆరుద్ర పురుగు... ఇవి కనిపించే సీజన్ మాత్రం ఈ అరుద్రే ఇది అన్నదాతకు నేస్తం ఆరుద్ర తొలకరి జల్లులు మట్టిని తాకినవేళ పుడమి తల్లికి కుంకుమ దిద్దినట్టు పొలాల్లో కనిపించే అరుదైన కీటకం ఆదివారం రోజున ఆరుద్ర కార్తీ ప్రారంభం రోజున మా తోటలో దర్శణభాగ్యాన్ని కలిగించింది అని తాటిపెల్లి కి చెందిన కొల గంగారెడ్డి తెలిపారు. పొలాల్లో ఆరుద్రలు వచ్చేస్తున్నాయంటె.. రైతులకు ఆనందంగా ఉంటుంది వర్షాలకు శుభసూచకంగా భావిస్తారు అని అన్నారు. ఆరుద్ర కార్తెలో మాత్రమే దర్శనమిచ్చే మా అపురూప అతిథి అని కొనియాడారు ఎర్రటిఎరుపురంగులో మక్మల్ మెరుపుతో భలే ఉంటాయ్ అని ముట్టుకుంటే ముడుచుకుంటాయ్ ముద్దుగా ఉంటాయి అని మా ప్రతినిదికి చెప్పుకొచ్చారు తను మాట్లాడుతూ మేము తెలిసీ తెలియక చిన్నప్పుడు అగ్గిపెట్టెల్లో బంధించేవాళ్లం..

కాసేపు ఆడుకుని పొలంలో వదిలేసేవాళ్ళం అని చెప్పుకొచ్చారు.

కొన్ని చచ్చిపోయేవి పాపం కొన్ని బ్రతికేవి అని అన్నారు ఈ అతిథి ఏరువాక సమయంలో కుప్పలుకుప్పలుగా వచ్చేవి ఇప్పుడు ఇవి తక్కువ అయ్యాయి ఎందుకు అంటే పెస్టిసైడ్స్,ఎరువులు అధికంగా వాడకంతో ఆరుద్రజాతీ అంతరిస్తోంది అని అన్నారు ఈ ఆరుద్ర పురుగు వలన చాలా లాభాలు ఉన్నాయి అని తెలిపారు అవి ఏమి అంటే ఆరుద్ర పురుగు చేసే లాభం చాలా ఉంటుంది భూమిలో వుండే చెదలను, పనికి రాని పూరుగులని తిని భూమిని సారవంతము చేసి రైతు కు లాభం చేకూరుస్తుంది అని తెలిపారు ఈ కాలంలో వివిధ రకాల పెస్టిసైడ్స్ మూలంగా ఇవి కనిపించకుండా పోతున్నాయి అని వివరించారు అలాగే ఈ అతిసుందరజీవిని పురుగు అనాలనిపించదు మా నేస్తం అని పిలవాలి అని పిస్తుంది అని చెప్పుకొచ్చారు. ఆరుద్ర కార్తెలో మాత్రమే పలకరించే మా ఆత్మీయరైతునేస్తము అని అన్నారు. ఈ అరుద్రపురుగులు అనేవి ఇప్పటి తరానికి ఇవేవో తెలియదు.. కానీ పల్లెటూళ్లో ఉండే పెద్దవారికి ఓ 30 ఏళ్లు పైబడిన వారందరికీ ఆ పురుగులు ఏంటో అవి తీసుకొచ్చే మెసేజ్ ఏంటో స్పష్టంగా తెలుసు..ఇవి రైతులు దుక్కులు దున్నాక పొలాల్లో సందడి చేస్తాయి. వీటిని ఏ రైతు చంపడు.. ఎవ్వరినీ చంపనీయడు.. దేవతలకు , వరుణ దేవుడికి ప్రతిరూపంగా వీటిని భావిస్తారు.. కొలుస్తారు..అలాంటి ఆరుద్ర పురుగులు వర్షాలు బాగపడికాలమవుతుందనుకుంటేనే మనుషులకు కనిపిస్తాయి. ఈ పరుగులు గ్రామాల్లో కనిపించాయంటే రైతులు సంతోషంతో గంతులేస్తారు. ఎందుకంటే ఆరుద్ర పురుగులు కనిపించాయంటే ఆ సంవత్సరం సంవృద్ధిగా వర్షాలు పడుతాయని సంకేతం.. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండుతాయనే ధీమా రైతుల్లో నెలకొంటుంది. ఈ అరుద్ర పురుగులు మనకు కనిపిస్తున్నా యంటే ఈసారి కాలమైనట్టే లెక్క.. 'అరుద్ర'తో రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. బీడువారిన నేతలపై తొలకరి జల్లులు పడగానే బిలబిలామంటూ ఆరుద్ర పురుగులు నేలపైకి వచ్చేస్తాయి. అలా ఆరుద్రపురుగులు నేలపై కనిపిస్తే ఆ సంవత్సరం వర్షాలు ఎక్కువగా కురుస్తాయనీ..రైతన్నలు చక్కగా వ్యవసాయం చేసుకోవచ్చని అంటారు. అలా..ఆరుద్ర పురుగులకు, రైతులకు అవినాభావ సంబంధం ఉంది. ఎర్రగా, బొద్దుగా చూడ ముచ్చటగా ఉండే ఆరుద్ర పురుగు ఆగమనాన్ని రైతులు శుభసూచకంగా భావిస్తారు. ఇక వ్యవసాయం పనులు మొదటు పెట్టుకోవచ్చని ఆనందంగా పొలాలకేసి మళ్లుతారు. ఎర్రగా..బొద్దుగా..చక్కటి రంగులో మెరిసిపోయే ఈ అందమైన పురుగులు తొలకరి వర్షాలు కురవగానే కుప్పలు కుప్పలుగా కనిపించి కనువిందు చేస్తాయి. వ్యవసాయ పనులు మొదలు పెట్టేందుకు ఆరుద్ర కార్తె అనుకూలమైంది. ఈ కార్తెలో మాత్రమే కనబడే అరుదైన పురుగు ఆరుద్ర. అందుకే దాన్ని ఆరుద్ర పురుగు అంటారు. ఇవి ప్రకృతి నేస్తాలు. సాధారణంగా ఈ ఆరుద్ర పురుగులు ఆరుద్ర కార్తెలో కనిపిస్తాయి. ఈ పురుగులను రైతులు చూస్తే చాలు ఆనందంతో పరవశించిపోతారు. ఎందుకంటే ఆరుద్ర పురుగులు కనిపించాయంటే ఆ సంవత్సరం వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయని రైతుల నమ్మకం. మనిషి స్వార్థం కోసం విచ్చలవిలవిడి ఎరువులు, రసాయనాలు వాడుతూ పుడమి తల్లిని కాలుష్య కాసారంగా మారుస్తున్నాడు. దీంతో వీటి ఉనికికే ప్రమాదం ఏర్పడింది. ఈ ఆరుద్ర పురుగును కొన్ని చోట్ల.. పట్టు పురుగు అనీ, చందమామ పురుగు అనీ, లేడీ బర్డ్ అనీ, ఇంద్ర గోప పురుగు అని కూడా అంటారు. ఇలా చాలా పేర్లు ఉన్న ఈ పురుగు చూడటానికి ఎర్రని మఖ్మల్ బట్టతో చేసిన బొమ్మలాంటి పురుగులా ఉంటుంది. ముట్టుకుంటేనే అత్తిపత్తి చెట్టు ఆకుల్లా ముడుచుకు పోయే స్వభావం ఉన్న ఈ పురుగులు నేలమీద కాసింత ఇసుక నేలల్లో, పచ్చగడ్డి కాసింత ఉన్న చోట్లలో విరివిగా కనిపిస్తాయి. ఈ అందమైన, మెత్తనైన పురుగులు వర్షాకాలం తొలకరి వర్షాలు కురవగానే, బిల బిల మంటూ కుప్పలు కుప్పలుగా కనిపించి కనువిందు చేస్తాయి.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

- కోరుట్ల సీఐ సురేష్ బాబు




**కోరుట్ల, జూన్ 22 ప్రజాజ్యోతి ప్రతినిధి :** మద్యం సేవించి వాహనం నడిపి మీ కుటుంబలకు ఇబ్బందులకు గురి చేయకూడదని కోరుట్ల సీఐ సురేష్ బాబు సూచించారు. ఆదివారం సీఐ సురేష్ బాబు ఆదేశాలనుసారం కోరుట్ల ఏ ఎస్సై సత్తయ్య, అలీముద్దీన్‌ల నేతృత్వంలో పట్టణంలోని అయిలాపూర్ రోడ్డు రైల్వే బ్రిడ్జి వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు వాహన పత్రాలు, ఇన్సూరెన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో కోరుట్ల పోలీస్ సిబ్బంది. హెడ్ కానిస్టేబుల్ హరికృష్ణ,కానిస్టేబుల్ రాజేశ్వర్ లు పాల్గొన్నారు.

## శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో వీడ్కోలు వేడుకలు




**కోరుట్ల జూన్ 22 ప్రజాజ్యోతి ప్రతినిధి :** స్థానిక కోరుట్ల పట్టణంలోని పి .బి గార్డెన్స్ లో వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా కళాశాల కరస్పాండెంట్ ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందు ఉండాలి అని సూచించారు మరియు విద్యార్థులు కంప్యూటర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషిన్ లెర్నింగ్లలో మంచి ప్రతిభా కనబరిస్తే భవిష్యత్తు విద్యార్థులదే అని మార్గ నిర్దేశం చేశారు మరియు కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్ మాట్లాడుతూ విద్యార్థులకు కోరుట్ల నియోజకవర్గంలో నాణ్యమైన డిగ్రీ విద్య అందించే ఏకైక డిగ్రీ కళాశాల అరుణోదయ డిగ్రీ కళాశాల అని తెలపడం జరిగింది. మారుమూల పట్టణ ప్రాంతాలలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పూర్తి చేసినటువంటి విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ స్కిల్ ప్లస్ ప్రోగ్రాం ద్వారా కళాశాలలో అందించడం జరిగింది మరియు ట్రైనింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది మరియు కళాశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ కల్చరల్ ఆక్టివిటీస్ లలో గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో కేరళ స్కూల్ కరస్పాండెంట్ భారీ, బట్టు హరికృష్ణ, అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించటం సరికాదు

- డిటిఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి అవాల నరహరి, చకినాల రామ్మోహన్.
- ఇది విద్యారంగ తిరోగమన చర్య,ఉత్తర్వులు నిలిపివేయాలి

**కరీంనగర్ బ్యూరో, జూన్ 22, (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల పనితీరును పర్యవేక్షించడానికి ఎస్జీటీ, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించి బాధ్యతలు అప్పగించడం సరికాదని ఇది విద్యారంగ తిరోగమన చర్యయని, మరింత విద్యారంగా సంక్షోభానికి దారితీస్తుందని వెంటనే ఈ ఉత్తర్వులను విరమించుకోవాలని జడెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేచారు.629 మండలాలు 1, 817 క్లస్టర్ల పరిధిలో ఉన్న 24,146 పాఠశాలలను తనిఖీ చేయడానికి పది సంవత్సరాలు అనుభవం ఉన్న సుమారు రెండువేలకుపైగా ఉపాధ్యాయులకు తనిఖీ బాధ్యతలు అప్పగించి ప్రతి సంవత్సరం, విద్యా సంవత్సరం పొడవునా వారిని తనిఖీ బాధ్యతలలో ఉంచడంవల్ల ,వారు సేవలందిస్తున్న ఆయా పాఠశాలలలో బోధన స్తంభించిపోతుందని ఫలితంగా విద్యా ప్రమాణాలు కుంటు పడతాయని అన్నారు. ఒకవైపు ప్రభుత్వం రాష్ట్రమంతా అన్ని పాఠశాలలో విద్యా ప్రమాణాలకు చర్యలు తీసుకుంటామని చెబుతూనే ఇలాంటి చర్యలకు పాల్పడడం అనాలోచితమైన చర్యగా పేర్కొన్నారు. కామన్ సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి పూర్తిస్థాయి మండల విద్యాధికారులను, ఉప విద్యాశాఖ అధికారులను, జిల్లా విద్యాశాఖాధికారులను నియమించి పాఠశాలల పర్యవేక్షణ కొనసాగించాలని, తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయున్నీ నియమిచాలని డిమాండ్ చేశారు.

# పాఠశాలలో నయా దందా....

- మూడు పుస్తకాలు ఆరు పెన్నులు అంటూ విద్యార్థుల తల్లిదండ్రులపై ఆగడాలు
- డిఈఓ, ఎంఈఓ కుమ్మక్కయ్యారా అని పలువురు గుసాగుసలు...

**మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 22, ప్రజా జ్యోతి :** కొందరికి విద్య జ్ఞానం కోసం అయితే మరికొందరికి అదే విద్య డబ్బులు సంపాదించడానికి దందాగా మారింది అని బీసీ విద్యార్థి సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి నరేంద్ర ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపినారు. ఇలాంటి దందాల పరిస్థితి నేటికీల వెలుగుచూస్తున్నాయి. వివరాల్లోకి వెళితే జూన్ మాసంలో వేసవి సెలవులు ముగించుకొని పాఠశాలలు మళ్లీ తెరుచుకున్నాయి. దీనినే అదునుగా చేసుకొని ప్రైవేట్ పాఠశాలలు నయా దందాను మొదలుపెట్టాయి. వారి ఇష్టానుసారంగా ఫీజులను పెంచి పేదోడు, మధ్యతరగతి, ఉన్నవాడు అని చూడకుండా ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డిని విరుస్తున్నాయి. అలాగే వారికి సంబంధించిన పాఠశాలలోని పుస్తకాలు కూడా కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులతో చెప్పడం, విద్యార్థులతో చీటీలు రాసి పంపడం కోసమెరుపు.... ఒకవేళ తల్లిదండ్రులు వారికి తెలిసిన బుక్స్ స్టాల్ కి వెళ్లి తీసుకొస్తే మేము రాసిచ్చిన దాంట్లోనే తెచ్చుకోవాలని లేదంటే ఈ బుక్కులు పనిచేయవని చెప్పడం పాఠశాల యాజమాన్యం తీరు... కనీస వసతులు లేని అనగా పాఠశాలకి అనుమతులు సరిగా ఉండవు, పిల్లలు ఆడడానికి ప్లేగ్రౌండ్ కూడా లేని ఎన్నో ప్రైవేట్ పాఠశాలలు



ఉన్నాయి. అలాంటి పాఠశాలలను ఉన్నతాధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు అనేది ప్రశ్నగా మారింది. ఉన్నతాధికారులకు ఏమైనా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ఆమ్యామ్యాలు ముట్టయిస్తున్నారేమో అన్న అనుమానాలు ఉన్నాయి.. డి.ఈ.ఓ, ఎం.ఈ.ఓ కుమ్మక్కయ్యారు అని విద్యార్థుల తల్లిదండ్రులు గుసగుసలాడుతున్నారూ. ఇకనైనా ఉన్నతాధికారులు కల్లుతెర్చుకొని విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడాలని, విద్యార్థుల కు రానున్న రోజుల్లో ఇలాంటివి పునరుద్ధరానా కాకుండా చూసుకోవాలి లేని పక్షాన కలెక్టర్ ఆఫీస్ ముట్టడి పిలుపునిస్తామని జెట్టి నరేంద్ర అన్నారు. సమావేశంలో బీసీ విద్యార్థి నాయకులు శ్యామల దినేష్, కర్ణాల గౌతం కుమార్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో కత్తులతో యువకుల హల్ చల్..

### దాడిలో గాయపడిన ఇద్దరు యువకులు



**కోరుట్ల, జూన్ 22 ప్రజాజ్యోతి ప్రతినిధి :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో కొందరు యువకులు కత్తుల వీరంగం సృష్టించారు. శనివారం అర్ధరాత్రి కోరుట్ల పట్టణ కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఇన్ గేట్ వద్ద కొందరు యువకులు మద్యం మత్తులో కత్తులతో వీరంగం సృష్టించారు. మాదాపూర్ కాలనీకి చెందిన హైమద్, బన్నీ అనే యువకులపై కొందరు యువకులు తల్వార్లో దాడి చేశారు. ఈ దాడిలో హైమద్, బన్నీలు గాయపడగా వారిని స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పట్టణ కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఇనెగేట్ వద్ద యధేచ్ఛగా కొందరు యువకులు తల్వార్తో దాడికి పాల్పడటం కోరుట్ల పట్టణంలో చర్చానీయాంశంగా మారింది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- పట్టణ ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్.
- ఎంఐఎం పార్టీలో భారీ చేరికలు.



**కోరుట్ల, జూన్ 22, ప్రజాజ్యోతి ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కోరుట్ల పట్టణ ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్ అన్నారు. ఆదివారం కోరుట్ల ఎంఐఎం పార్టీ కార్యాలయంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ వాజిద్, యూత్ ఐకాన్ అధ్యక్షుడు హఫీజ్ ఖురేషి ల ఆధ్వర్యంలో అస్లాం హుస్సేన్ 40 మంది యువకులతో కలిసి పార్టీలో చేరడంతో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా అస్లాం హుస్సేన్ మాట్లాడుతూ కోరుట్లలో మజ్లిస్ పార్టీ చేస్తున్న సేవల ను చూసి పార్టీలో చేరడం జరిగిందన్నారు. కోరుట్ల ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్ యూత్ ఐకాన్ అధ్యక్షుడు హఫీజ్ ఖురేషిలు మాట్లాడుతూ యువత మజ్లిస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని, రాబోయే మున్సిపల్ ఎన్నికలు లో మజ్లిస్ పార్టీ 10 నుంచి 15 సీట్లలో పోటీ చేస్తోందని పేర్కొన్నారు. ఎంఐఎం పార్టీ అభ్యర్థుల గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని, పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షలో పాల్గోన్న

# మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జూన్ 22 :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు ఆదివారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హల్ లో నిర్వహించిన సమీక్షలో పెద్దపెల్లి జిల్లా నుంచి మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సమీక్షలో వర్షా భావ పరిస్థితులు, క్రాప్ బుకింగ్, సాగు వివరాలు, విత్తనాలు, ఎరువుల లభ్యత, రైతు భరోసా, ఆయిల్ పామ్ సాగు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ జరిగిన ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, బడి బాట, మధ్యాహ్న భోజనం, తదితర అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. మన పెద్దపల్లి జిల్లా నుంచి విద్యాశాఖ అధికారి డి మాధవి, వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాబోయే 3.5 సంవత్సరాల వ్యవధిలో సాచురేషన్ పద్దతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్న నిరుపేదల జాబితాను కలెక్టర్ లకు అందిస్తే ఇందిరమ్మ కమిటీ లో ద్వారా స్క్రూటినీ చేయించి, అరులైన నిరు పేదలైతే పార్టీలకతీతంగా తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.పెద్దపెల్లి జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్యాచరణ చేపట్టిందని, అవసరమైన డిజైన్ డిపిఆర్ రూపకల్పన పనులు జరుగుతున్నాయని అన్నారు .రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరికంటే రెండింతల ఆదాయం వచ్చే పంటలను రైతులకు సూచించాలని, రైతులను ఒప్పిస్తూ కూరగాయల పంట విస్తరణ చేయాలని అన్నారు. కల్తీ విత్తనాలు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి హెచ్చరించారు.విద్యా, వైద్యం, వ్యవసాయం ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, విద్యాశాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులకు అవసరమైన బోధన శిక్షణ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. బడి బాట కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు, మౌలిక సదుపాయాల కల్పన పట్ల స్థానిక ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులతో కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాలో రివ్యూ నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. కరీంనగర్ లో ఉన్న జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించి అక్కడ పరిస్థితుల పై నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు పకడ్బందీ చర్యలు జిల్లాలో చేపట్టామని అన్నారు.జిల్లాలో ఉన్న 500 పాఠశాలల్లో మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తి చేశామని, రాబోయే విద్యా సంవత్సరంలో నాణ్యతతో కూడిన విద్య ప్రతి విద్యార్థికి అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయుల బోధన పద్ధతుల పై సైతం ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని అన్నారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయ సాగు పై గ్రామాలలో సదస్సులు పెట్టి అవసరమైన సలహాలు, సూచనలు ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించామని అన్నారు. పంట మార్పిడి విధానం పట్ల విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో చాలా మంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పత్తి పంట తగ్గిపోతుందని, వరి సాగు విపరీతంగా పెరుగుతుందని అన్నారు. గ్రామాలలో శాస్త్రవేత్తలను పంపి రైతులను చైతన్యవంతం చేయాలని, వివిధ రకాల పంటల సాగు, భూ సారం పెంచడం, తప్పుడు పద్దతుల వల్ల కలిగే నష్టాల పట్ల రెగ్యులర్ గా అవగాహన కల్పించాలని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూతమ ప్రాంతంలో చేపట్టిన ఎత్తిపోతల పథకం పూర్తి చేయడం వల్ల అంతర్గం పాలకుర్తి మండలాలు తొలిసారి సాగునీరు వచ్చిందని అన్నారు. గతం కంటే రైతులకు రెండింతల పంట పండిస్తున్నారని, పూర్తి స్థాయిలో గానే మద్దతు ధరతో కొనుగోలు చేశామని, రైతులకు రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ జరిగిందని అన్నారు. విద్యారంగంలో మంచి అభివృద్ధి పెద్దపల్లి జిల్లాలో జరుగుతుందని, పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన , నూతన ఉపాధ్యాయుల నియామకం జరిగిందని అన్నారు. సింగరేణి ప్రాంతంలో పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ పై ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు. సింగరేణి, ఎన్టిపిసి, ఆర్.ఎఫ్.సి.ఎల్ , కేశోరాం సిమెంట్ వంటి సంస్థల డి.ఎం.ఎఫ్.టి నిధులు జిల్లాకు రావడం లేదని అన్నారు.సింగరేణి, ఎన్టిపిసి యాజమాన్యాల ద్వారా రామగుండం మంథని ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో అదనపు మౌలిక వస్తువుల కల్పన, అదనపు ఉపాధ్యాయుల ఏర్పాటు చేయాలని అన్నారు. ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లాలో 10 వేల ఎకరాలలో హార్టికల్చర్ పంటలు ఉన్నాయని, వీటిలో 5400 ఎకరాలలో మామిడి తోటలు సాగు అవుతున్నాయని తెలిపారు. గత 3 సంవత్సరాల 3073 ఎకరాలలో ఆయిల్ పంప్ పంటలు విస్తరించామని అన్నారు. అంతకుముందు 15 ఎకరాలలో నాటిన ఆయిల్ పామ్ పంట దిగుబడి ఈ సంవత్సరం నుంచి వస్తుందని అన్నారు.ఆయిల్ పామ్ పంట ప్రస్తుత సంవత్సరం మరో వెయ్యి ఎకరాలలో విస్తరించేందుకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నామని అన్నారు. గతంలో పెట్టిన ఆయిల్ పంప్ పంటల నిర్వహణ సబ్సిడీ నిధులు అందించామని అన్నారు. రైతు వేదికల లో సమావేశాలు క్షేత్ర స్థాయి పర్యటనల వల్ల ఆయిల్ పామ్ విస్తరిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పండ్ల తోటల పెంపకం, కూరగాయల సాగు ప్రోత్సహిస్తున్నామని అన్నారు.

వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి మాట్లాడుతూ, 54 క్లస్టర్ పరిధిలో 2 లక్షల 70 వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, 2 లక్షల 11 వేల ఎకరాల వరకు వరి పంట సాగు అవుతుందని, 55 వేల ఎకరాల పత్తి ,మొక్కకంది ఇతర హార్టికల్చర్ పంటలు మిగిలిన భూములలో సాగు అవుతాయని అన్నారు .

ఎస్సారెస్పీ ప్రాజెక్టు క్రింద లక్షా 80 వేల ఎకరాల ఆయకట్టు ఉందని అన్నారు. జూన్ నెలలో ఆరుతడి పంటల సాగు మాత్రమే జరుగుతుందని అన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు. 50 శాతం పత్తి కొనుగోలు పూర్తి చేశామని అన్నారు.

జిల్లాలో ప్రస్తుతం 55 వేల ఎకరాల వరి పంట సాగు ప్రారంభించారని, జూలై నెలలో అధికంగా సాగు ప్రారంభం అవుతుందని అన్నారు. 3 కోట్ల రూపాయలతో 6600 క్వింటాళ్ల గ్రీన్ మేన్యూర్ సబ్సిడీపై పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని అన్నారు.

జిల్లాలో 29 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని, మరో 3 వేల మెట్రిక్ టన్నులు అదనంగా బఫర్ స్టాక్ పెట్టుకుంటున్నామని, జి.పి.ఎస్ ట్రాకర్ ద్వారా ఎప్పటికప్పుడు ఎరువుల స్టాక్ పర్యవేక్షిస్తున్నామని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి, ప్రజా ప్రతినిధులు,, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం సుల్తానాబాద్ అధ్యక్షునిగా కోట రంగారెడ్డి



**సుల్తానాబాద్ జూన్ 22 (ప్రజా జ్యోతి) :** మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామానికి చెందిన రైస్ మిల్లర్ వ్యాపారి బి ఆర్ఎస్ సీనియర్ నేత కోట రంగారెడ్డి ఆదివారం ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగిన సమావేశంలో, సుల్తానాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కోట రంగారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కోట రంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కోట రంగారెడ్డి నియామకం పట్ల పూసాల గ్రామానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూ లుగు తిరుపతిరెడ్డి, పారుపల్లి సంపత్ రెడ్డి, కాసర్ల మధుసూదన్ రెడ్డి, తోపాటు కోట సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బండి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ మట్టా దయానంద్





**సత్తుపల్లి జూన్ 22 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని గౌరి గూడెం గ్రామ మాజీ సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి వారి మనవడు బండి మార్దేవ్ వెంకటేశ్వర రెడ్డి ఇటీవల మృతిచెందినారు. ఆదివారం ఆయన దిశ దినకర్మ కావడంతో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఎం ఆర్ గార్డెన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా మార్దివ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు, మందపాటి కిషోర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మాదకద్రవ్యలకు యువత దూరంగా ఉండాలి

### ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలి: కారేపల్లి ఎస్సై



**కారేపల్లి, జనవరి 22, ప్రజా జ్యోతి :** మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యంమై ఆరోగ్యకరమైన సమాజం నిర్మించాలని కారేపల్లి ఎస్సై బి. గోపి యువతకు పిలుపునిచ్చారు. ఆదివారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని కారేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో కారేపల్లి సెంటర్ లో యువతకు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అనేది వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబం, సమాజం దేశం పైన కూడా ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా నైతిక విలువలు అలవర్చుకొని ఉజ్వలభవిష్యత్తుకు పునాది వేయాలని పేర్కొన్నారు.

## కేతినేని వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక రఘునాథ పాలెం మండలం కోయచలక గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నామా వెంకటేశ్వర రావు మామగారైన కేతినేని వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.ఈ కార్యక్రమంలో నున్నా శ్రీనివాస్, కొర్లపాటి రామారావు, మాదంశెట్టి హరి ప్రసాద్, నున్నా వెంకటేశ్వర్లు, తోట వెంకటేశ్వర్లు, చెరుకూరి బిక్షమయ్య, నల్లమోతు వెంకటేశ్వర్లు, దొండపాటి వెంకటేశ్వర్లు, నున్నా గౌరీ శంకర్, నున్నా రమేష్, చలమల రామకృష్ణ, పైడిముక్కల వెంకటేశ్వర్లు, కలకోట వెంకటేశ్వర్లు, కొర్లపాటి రవి, చుంచు విజయ్ కుమార్, చావా శ్రీనివాస రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మాణిక్యారం వాసి యడ్లపల్లి సంతోష్



**కారేపల్లి, జూన్ 22, ప్రజా జ్యోతి :** రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సింగరేణి మండలం మాణిక్యారం గ్రామానికి చెందిన యడ్లపల్లి సంతోష్ నియమితులయ్యారు. ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో శనివారం జరిగిన జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశం లో యడ్లపల్లి సంతోష్ ని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భానువిబ్, జాతీయ ఇంచార్జీ కృష్ణ అల్ల ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఖలీద్ అహ్మద్ సూచన మేరకు నియామకం జరిగినట్లు తెలిపారు. గ్రామస్థాయి నుండి, జిల్లా, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అంచలంచలుగా ఎదిగి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన యడ్లపల్లి సంతోష్ ను మాణిక్యారం గ్రామస్తులతో పాటు, మండల ,జిల్లా ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు అభినందించారు.

## మధిర జమలాపురం మైలవరం విజయవాడ ఎక్స్ప్రెస్ బస్సు సర్వీస్ ప్రారంభం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోమవారం నాడు మధిర డిపో పరిధి లో గల జమలాపురం నుండి మైలవరం మీదుగా విజయవాడ కు కొత్త బస్సు సర్వీస్ ను ప్రారంభిస్తున్నట్లు మధిర డిపో మేనేజర్ %ఈ%. శంకర్ రావు గారు ఒక ప్రకటన లో తెలియజేసారు. ఈ బస్సు మధిర లో ఉ.06:00 గ ల కు బయలుదేరి జమలాపురం మైలవరం మీదుగా విజయవాడ కు 08:15 గం. లకు చేరుకొని తిరిగి విజయవాడ లో ఉ.08:30 ని. లకు బయలుదేరి మైలవరం జమలాపురం మీదుగా మధిర కు ఉ.10:45 గం. లకు చేరుకొంటుంది. తిరిగి మధిర లో ఉ.11:00 గ.లకు బయలుదేరి అదే రూట్ లో విజయవాడ వెళ్లి అక్కడి నుండి మ.13:30 గ. లకు బయలుదేరి అదే రూట్లో 15:45 ని. లకు మధిర కు చేరుకొంటుంది. తిరిగి మధిర లో సాయంత్రం 16:00 గం, లకు బయలుదేరి జమలాపురం - మైలవరం - మీదుగా విజయవాడ కు 18:15 గ. లకు చేరుకొంటుంది. తిరిగి విజయవాడ లో 18:30 గం. లకు బయలుదేరి అదే రూట్ లో మధిర కు 20:45 ని.లకు చేరుకొంటుంది. ఈ కొత్త సర్వీస్ ను ఆ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైతుల ఖాతాల్లో 373 కోట్ల 82 లక్షల రైతు భరోసా నిధులు జమ - జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు 373 కోట్ల 82 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 3 లక్షల 26 వేల 349 మంది రైతులకు 373 కోట్ల 82 లక్షల 71 వేల 666 రూపాయలను రైతు భరోసా వానాకాలం-2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అరులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కృషి
- ఏదులాపురం మునిసిపల్ పరిధిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు పొంగులేటి



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక అరులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మంత్రివర్యులు, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఏదులాపురం మున్సిపల్ ప్రాంతం నాయుడుపేట జంక్షన్ వద్ద 4 కోట్ల రూపాయలతో ఖమ్మం - మహబూబాబాద్ నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులకు, పెద్దతండ గ్రామంలో ఖమ్మం - సూర్యాపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ యోగానంద సాయి ఆశ్రమం చల్లపల్లి గార్డెన్ వరకు కోటీ 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గుదిమల్ల వాటర్ ట్యాంక్ నుండి బోడగుట్ట డొంక వరకు కోటి 21 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సంవత్సరంన్నర కాలంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేపట్టామని అన్నారు. అరులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత తాను తీసుకుంటున్నానని అన్నారు. రేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబ్, ఇఇ వి. యుగంధర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధాన్ని విరమించి శాంతి నెలకొల్పాలి



- అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలి
- కార్పొరేట్ ప్రయోజనం కోసమే ఆపరేషన్ కగార్
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు.



**పాలేరు జూన్ 22 ప్రజాజ్యోతి :** అమెరికా అండదండలతో ఇరాన్ పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేసి శాంతి నెలకొల్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు కోరారు. ఆదివారం మండలంలోని మల్లేపల్లి గ్రామంలో సిపిఎం జనరల్ బాడీ సమావేశం చీర్ల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అమెరికా అండదండలతోనే ఇజ్రాయిల్ పాలస్తీనాను ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తుందని ఇరాన్‌పై దాడి చేసి పసిపిల్లలను, మహిళలను, వృద్ధులు అని చూడకుండా చంపేస్తూ ఉన్మధంతో వ్యవహరిస్తోందన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజల నిలబడాలని పిలుపునిచ్చారు.

**ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి :** ఛత్తీస్ గఢ్ లోని అటవీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించడానికి మావోయిస్టులు, ఆదివాసీలు, అడ్డుగా ఉన్నారని కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను పట్టుకుని చిత్రహింసలకు గురిచేస్తూ అమానుషంగా చంపేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**రైతులకు ధాన్యం బోనస్ వెంటనే చెల్లించాలి:** సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్.. రైతులు పండించిన సన్నరకం ధన్యానికి రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలకు రూ.500 బోనస్‌ను ఇస్తామని ప్రకటించిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు పంట బోనస్ ఇవ్వలేదని ఆయన విమర్శించారు. ఏసంగిలో సన్నరకం దాన్యాన్ని కొనుగోలు చేసిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బోనస్ ను అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, మాజీ సర్పంచుల భారతి, తాళ్లూరి రవి,పాలేరు సోషల్ మీడియా కన్వీనర్ కార్తీక్, వీరబాబు, సాగర్, మాధవరావు, ముత్యాలు, ఉపేందర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం ఇన్స్పెక్టర్ బాలకృష్ణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదని ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన కార్యక్రమాల నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని రేవతి సెంటర్ చెందిన యువత కు అవగాహన కార్యక్రమం స్థానిక కవిత డిగ్రీ కాలేజ్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సరదా కోసం మొదలైన అలవాటు.. మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత.. ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఇప్పటికే పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. మాదక ద్రవ్యాలకు ప్రభావితమైన వారిని ఆ మహమ్మారి వ్యసనాల నుండి బయట పడేసేందుకుడి ఎడిక్షన్ కేంద్రాలు కూడా నిర్వహించబడుతున్నాయన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల బానిసలై విముక్తిపొందిన వారితో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను గురించి తెలియజేసినట్లైతే, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించవచ్చన్నారు.

## అంగన్వాడి టీచర్ మహబూబికి నివాళులర్పించిన సిపిఐ(ఎం), సిఐటియు నాయకులు






**కారేపల్లి, జూన్ 22, ప్రజాజ్యోతి :** సింగరేణి మండలం గాదెపాడు గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఇస్మాయిల్ సతీమణి మహబూబీ కామేపల్లి మండలం ముచ్చర్ల స్టేజి సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహబూబీ తీవ్రంగా గాయపడింది చికిత్స పొందుతూ శనివారం రాత్రి ఖమ్మం ఆసుపత్రిలో మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని స్వగ్రామం గాదెపాడుకు తరలించారు. మహబూబ్ విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం), సిఐటియు నాయకులు మృతదేహాన్ని ఆదివారం సందర్శించి సీఐటీయు పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే. నరేంద్ర అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సీఐటీయు, సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తగా సిఐటియూ లో మహబూబి చేసిన సేవలను కొనియాడారు. భర్త ఇస్మాయిల్ సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులుగా కొనసాగుతుండగా మహబూబి శ్రామికులు, మహిళా ఉద్యమం కోసం అంకిత భావంగా పనిచేశారన్నారు. ఆమె మరణం పార్టీకి, ఉద్యమానికి, కుటుంబానికి తీరని లోటన్నారు. నాయకులు భర్త ఇస్మాయిల్ కు సానుభూతి తెలిపారు. ఖమ్మం ఆస్పత్రిలో మహబూబి కి సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణు, కళ్యాణం వెంకటేశ్వరరావు, రమ్య నివాళులు అర్పించగా గాదెపాడు లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి కే. నరేంద్ర, నాయకులు కే. ఉమావతి, కేసగాని ఉపేందర్, భూక్య లక్ష్మణ్, వజ్జా రామారావు, కల్తి రామచంద్రయ్య, రేగళ్ల మంగయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు) నాయకురాలు దుగ్గి పాపారాణి, ఎస్. నాగమణి, శ్రీలక్ష్మి, అరుణ, రాణి తదితరులు ఉన్నారు.

## బొగ్గు టిప్పర్లతో జనం భయం.. భయం...

- పోలీసుల సూచనలు పాటించరా! - ఉదయం 8 నుంచి రాత్రి 8గంటల వరకు భారీ వాహనాలకు అనుమతి లేదు
- 4 దిక్కుల సూచికల బోర్టులు ఏర్పాటు! - ఇష్టానుసారంగా టౌన్ లోకి వస్తున్న వైనం?
- ద్విచక్ర వాహనాలు, ఆటోలు, పాదచారులకు ఇబ్బందులు - డిజిల్ కోసం వచ్చే క్రమంలో ప్రమాదాలు జరిగి అవకాశం
- బొగ్గు లారీ రివర్స్ చేసే సమయంలో జనం భయపడుతున్న వైనం? - సింగరేణి అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే కారణమా?




**ఇల్లందు, జూన్ 22, ప్రజాజ్యోతి :** ఇల్లందు పట్టణంలో బొగ్గు టిప్పర్ల సంచారం వల్ల జనం భయం.. భయంగా రోడ్లపైకి వచ్చే పరిస్థితి నెలకొంది. సాధారణంగా ఇల్లందు పట్టణంలో వివిధ అవసరాల నిమిత్తం ప్రజలు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, నడుచుకుంటూ రోడ్లపైకి రావడం జరుగుతుంది. మరి ముఖ్యంగా వివిధ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు సైకిల్, ఆటోలు, బస్సులలో వెళ్తుంటారు. ఈ విషయాలను పరిగణలోకి తీసుకున్న ఇల్లందు పోలీస్ శాఖ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఎలాంటి భారీ వాహనాలను పట్టణంలోకి అనుమతించబడవని ఇల్లందుకు 4 వైపుల సూచనలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాక సంబంధిత ప్రైవేట్ ట్రాన్స్ పోర్టు, బొగ్గు టిప్పర్ల యాజమానులకు తెలియజేశారని సమాచారం. కానీ పోలీస్ శాఖ సూచనలు మాకు వర్తించవనే ధీమాతో బొగ్గు టిప్పర్లు ఇష్టానుసారంగా పట్టణంలోని ప్రధాన రోడ్లపై సంచరించడం జరుగుతుంది. గతంలో బొగ్గు టిప్పర్లు డీజిల్ కోసం సుమారుగా ఉదయం 5 గంటల నుంచి బంక్ వద్దకు చేరుకొని ఇంధనం ఫీల్ చేసుకొని వెళ్ళేవి. కానీ ప్రస్తుతం బొగ్గు టిప్పర్లు సమయపాలన పాటించకుండా డీజిల్ కోసం పట్టణంలోకి వచ్చి వాహనాలను రివర్స్ చేసే సమయంలో ఎంతో మంది భయభ్రాంతులకు గురైన ఘటనలు లేకపోలేదు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఒకటి.. రెండు బొగ్గు టిప్పర్లు పట్టణంలోకి రావడం వల్ల పాఠశాలలు, కళాశాలలు, వ్యక్తిగత పనుల నిమిత్తం రోడ్లపైకి వచ్చే వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం సింగరేణి సంస్థ, సదరు బొగ్గు రవాణా సంస్థ అయిన బొగ్గు టిప్పర్లు ఇల్లందు పట్టణంలోకి రాకుండా నియంత్రించలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఒకవేళ బొగ్గు టిప్పర్లు ఇంధనం కోసం బంకు వద్దకు వచ్చి రివర్స్ చేసే క్రమంలో ఏమైనా ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. ఇలా బొగ్గు టిప్పర్ల వ్యవహార శైలి ప్రజలు, విద్యార్థులకు కొంత శాపంగా మారిందని, ఇకనైనా ఇల్లందు పోలీస్ శాఖ సూచనల మేరకు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు బొగ్గు టిప్పర్లను పట్టణంలోకి రాకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. పోలీస్ శాఖ అధికారులు పట్టణం నాలుగు వైపులా ట్రాఫిక్ సిబ్బందిని నియమించి ఎలాంటి భారీ వాహనాలను పట్టణంలోకి అనువదించడం లేదని, ఏదైనా ట్రాన్స్పోర్ట్ లారీలు ట్రాఫిక్ పోలీసుల మాటలు పెడచెవిన పెట్టి వస్తే వారికి జరిమానా విధిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై సిహెచ్పి అధికారిని వివరణ కోరగా బొగ్గు డిప్పర్లు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పట్టణంలోకి ఇంధనం కోసం రావడం జరుగుతుంది. ఈ విషయంపై బొగ్గు టిప్పర్ల యాజమాన్యం, డ్రైవర్లకు మరోసారి తెలియజేస్తాను. మరల ఇలా జరగకుండా చూస్తాను.



**భారీ వాహనాలకు అనుమతి లేదు: బత్తుల సత్యనారాయణ, సీఐ, ఇల్లందు :** ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు భారీ వాహనాలకు ఇల్లందు పట్టణంలోకి అనుమతి లేదు. గతంలో ఇల్లందుకు నాలుగు వైపులా సూచనల బోర్డులను ఏర్పాటు చేశాం. బొగ్గు టిప్పర్లు బైపాస్ రోడ్డులో వెళ్లి ఇన్ కమింగ్, ఔట్ గోయింగ్ కు తప్పనిసరిగా చెక్పోస్ట్ వద్ద స్టాంపు వేయించుకోవాలి. పట్టణంలో నాలుగు వైపులా ట్రాఫిక్ సిబ్బందిని నియమించి భారీ వాహనాలు రాకుండా చూస్తున్నాం. ఒకవేళ పట్టణంలోకి భారీ వాహనాలు వస్తే జరిమాణాలు సైతం విధించడం జరుగుతుంది. సింగరేణి బొగ్గు టిప్పర్ల విషయంలో అధికారులు చొరవ చూపి పట్టణంలోకి రాకుండా చూడాలి. భారీ వాహనాలు, బొగ్గు టిప్పర్ల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సహకరించాలి.

# హొర్ముజ్ జలసంధి మూసివేతకు ఇరాన్ పార్లమెంటు ఆమోదం...

## చమురు ధర భారీగా పెరిగే చాన్స్!

ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా జరిపిన దాడులకు ప్రతీకారంగా, ప్రపంచంలోని అత్యంత కీలకమైన చమురు రవాణా మార్గాలలో ఒకటైన హొర్ముజ్ జలసంధిని మూసివేయాలన్న ప్రతిపాదనకు ఇరాన్ పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు



ఆదివారం జరిగిన ఓటింగ్‌లో పార్లమెంట్ సభ్యులు ఈ నిర్ణయానికి మద్దతు పలికినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ విషయంలో తుది నిర్ణయం దేశ అత్యున్నత జాతీయ భద్రతా మండలి (సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్) మరియు దేశ అత్యున్నత నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీలదేనని స్పష్టమవుతోంది. పార్లమెంట్ ఓటింగ్ కేవలం ఒక సిఫారసు మాత్రమే. "హొర్ముజ్ జలసంధిని మూసివేయాలనే నిర్ధారణకు పార్లమెంట్ వచ్చింది. అయితే, దీనికి సంబంధించిన తుది నిర్ణయం సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ చేతిలో ఉంది" అని పార్లమెంట్ జాతీయ భద్రతా కమిషన్ సభ్యుడు, రెవల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఇస్మాయిల్ కౌసరి ఆదివారం ప్రకటించినట్లు అల్ అరేబియా, జెరూసలేం పోస్ట్ పత్రికలు తెలిపాయి.పార్లమెంట్ ఆమోదంతో, హొర్ముజ్ జలసంధి మూసివేతకు సంబంధించిన తుది చర్యను అయతొల్లా ఖమేనీ ఆమోదించాల్సి ఉంటుంది. ఇది ఆదివారం నాడే జరిగే అవకాశం కూడా ఉంది. హొర్ముజ్ జలసంధి అనేది పర్షియన్ గల్ఫ్‌ను గల్ఫ్ ఆఫ్ ఒమన్ మరియు అరేబియా సముద్రంతో కలిపే ఒక ఇరుకైన జలమార్గం. దీని ఇరుకైన ప్రదేశంలో వెడల్పు సుమారు 21 మైళ్లు కాగా, ఇరువైపులా రెండు మైళ్ల వెడల్పుతో రెండు నౌకా రవాణా మార్గాలున్నాయి. ప్రపంచ చమురు వాణిజ్యంలో దాదాపు 20 శాతం ఈ జలసంధి గుండానే సాగుతుంది. ఒకవేళ ఇరాన్ ఈ జలసంధిని మూసివేస్తే, తక్షణమే ముడి చమురు ధరలు 30 నుంచి 50 శాతం పెరిగే అవకాశం ఉందని, అదేవిధంగా గ్యాసోలిన్ ధరలు గ్యాలన్‌కు 5 డాలర్ల వరకు పెరగవచ్చని కొందరు నిపుణులు హెచ్చరిస్తున్నారు. హొర్ముజ్ జలసంధిని మూసివేయడమంటే, నౌకల రాకపోకలను అసాధ్యంగా మార్చడమే. ఇరాన్ నౌకాదళం జలాల్లో మైన్‌లను అమర్చడం ద్వారా లేదా ట్యాంకర్లపై క్షిపణులతో దాడులు చేయడం ద్వారా ఈ మార్గాన్ని అడ్డగించవచ్చు. 1980లలో ఇరాన్-ఇరాక్ యుద్ధ సమయంలో, ఇరాన్ చమురు ట్యాంకర్లు మరియు చమురు లోడింగ్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంది. ఆ చర్యలు జలసంధిని పూర్తిగా అడ్డుకోనప్పటికీ, నౌకా రవాణా బీమా ప్రీమియంలు విపరీతంగా పెరగడానికి, సముద్ర ట్రాఫిక్ ఆలస్యం కావడానికి కారణమయ్యాయి. ఇరాన్ చాలాకాలంగా హొర్ముజ్ జలసంధిని మూసివేయగలమని, దీనిని ఉద్రిక్తతలు పెంచడానికి చివరి అస్త్రంగా పరిగణిస్తోందని చెబుతూ వస్తోంది.

# కేసీఆర్, కేటీఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

## గత ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే ట్యాపింగ్

## దోషులు ఎంతటివారైనా జైలుకు పంపడం ఖాయం

## టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్


ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ అక్రమాలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ లదే పూర్తి బాధ్యత అని, వారి ప్రమేయం, కనుసన్నలతోనే ఈ మొత్తం వ్యవహారం నడిచిందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ కుంభకోణంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరూ చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సిందేనని, దోషులు ఎంతటి వారైనా జైలుకు వెళ్లడం ఖాయమని ఆయన హెచ్చరించారు.సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్, ఫోన్ ట్యాపింగ్ అంశంపై ఘాటుగా స్పందించారు. "గత ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, పలువురు పారిశ్రామికవేత్తల ఫోన్లను విచక్షణారహితంగా ట్యాప్ చేసిన పాపం బీఆర్ఎస్‌దే. కేవలం ప్రతిపక్షాలనే కాకుండా, సొంత పార్టీ నేతలను కూడా వారు వదల్లేదు. ఈ అక్రమ దందా అంతా కేసీఆర్, కేటీఆర్ ఆదేశాలు, వారి ప్రమేయంతోనే జరిగిందని మేము బలంగా విశ్వసిస్తున్నాం" అని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కు గురైన బాధితుల పేర్లను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తక్షణమే బయటపెట్టాలని ఆయన స్పష్టం చేశారు. "ఈ వ్యవహారంలో దోషులు ఎవరైనా సరే, ఎంతటి వారైనా సరే ఉపేక్షించే ప్రసక్తే లేదు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని గౌడ్ స్పష్టం చేశారు.

# పహల్గామ్ దాడి పాకిస్థానీయుల పనే..

## ఎన్ఐఏ దర్యాప్తులో కీలక పురోగతి

## ముగ్గురు ఉగ్రవాదులు లష్కరే సభ్యులుగా గుర్తింపు

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడి ఘటనలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కీలక పురోగతి సాధించింది. ఈ దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. తాజాగా, ఈ ఘాతుకానికి పాల్పడింది పాకిస్థాన్‌కు చెందిన ముగ్గురు లష్కరే తోయిబా (ఎల్ఈటీ) ఉగ్రవాదులని ఎన్ఐఏ నిర్ధారించింది. వీరికి సహకరించిన ఇద్దరు స్థానికులు పర్వేజ్ అహ్మద్ జోతార్ (బట్‌కోట్, పహల్గామ్ నివాసి), బషీర్ అహ్మద్ జోతార్ (హిల్ పార్క్, పహల్గామ్ నివాసి) లను అరెస్టు చేసినట్లు వెల్లడించింది. వారిని విచారించగా.. పహల్గామ్ దాడికి పాల్పడిన ముగ్గురు సాయుధ ఉగ్రవాదుల వివరాలను వెల్లడించారని అధికారులు తెలిపారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ జాతీయులని, నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు చెందిన వారని ధ్రువీకరించారని చెప్పారు. దాడికి ముందు పర్వేజ్, బషీర్ ఉద్దేశపూర్వకంగానే హిల్ పార్క్‌లోని ఒక సీజనల్ గుడిసెలో (ధోక్) ఈ ముగ్గురు ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారని పేర్కొన్నారు. వీరు ఉగ్రవాదులకు ఆహారం, వసతితో పాటు ఇతర లాజిస్టికల్ సహకారం కూడా అందించారని తెలిపారు. అరెస్టు చేసిన ఇద్దరు నిందితులపై చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం (యూఏపీఏ)లోని సెక్షన్ 19 (ఉగ్రవాదికి ఆశ్రయం కల్పించినందుకు శిక్ష) కింద కేసు నమోదు చేసినట్లు ఎన్ఐఏ తెలిపింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు స్పష్టం చేశారు.



# ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీదే విజయం

దేశవ్యాప్తంగా 11 ఏండ్లలో ప్రధాని మోదీ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి కనిపిస్తున్నది. మరో 11 ఏండ్లు పరిపాలించేందుకు ప్రజల మద్దతుతో భారతీయ జనతా పార్టీ ముందుకు వెళ్తోందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. నాడు యూపీఏ హయాంలో, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పాకిస్తాన్ ఎన్ని ఉగ్రదాడులు చేసిన భారత్ భరించాల్సి వచ్చేది. కానీ తిరిగి సమాధానం చెప్పే పరిస్థితి లేదని కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో ఉగ్రదాడులు జరిగితే క్యాండిల్స్‌వెలిగించేవాళ్లం. లాబీలు పెట్టే వాళ్లం. ఇప్పుడు పాక్ నుంచి ఒక్క డ్రోన్ వచ్చినా.. భారత్ నుంచి హైదరాబాద్‌లో తయారైన బ్రహ్మోస్‌క్షిపణి దూసుకొస్తదని హెచ్చరించారు. సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్స్ లో బీజేపీ సంకల్ప సభలో పాల్గొన్న కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నేతృత్వంలో.. మొట్టమొదటి కాంగ్రెస్సేతర ప్రభుత్వం 11 ఏళ్లు పూర్తి చేసుకుంది. యూపీఏ హయాంలో.. పేపర్, టీవీల్లో ప్రతిరోజూ కుంభకోణాలే కనిపించేవి. ఎటు చూసినా అవినీతి వార్తలే. దేశంలో అవినీతి ప్రభుత్వం, కీలు బొమ్మ ప్రభుత్వం ఉండకూడదని 2014లో దేశ ప్రజలు మోదీ నేతృత్వంలోని బీజేపీని గెలిపించారు. గత 11 ఏళ్ల పాలనలో ఎక్కడా అవినీతి వార్తలు లేవు. ప్రధాని మోదీ పారదర్శక పాలనను అది అద్దం పడుతోంది. మోదీ ప్రభుత్వం ఒక్క రూపాయి సైతం దుర్వినియోగం చేయలేదు. ఆనాడు మన్మోహన్ సింగ్ నేతృత్వంలో ఒక రిమోట్ కంట్రోల్ ప్రభుత్వం ఉండేది. నేడు ప్రధాని మోదీ నేతృత్వంలో.. గ్రామాల్లో స్వచ్ఛభారత్ టాయిలెట్ నుంచి చంద్రమండలంలో త్రివర్ణ పతాకం ఎగురవేసే వరకు ప్రతి రంగంలో ప్రగతి సాధించాం. గతంలో పాకిస్తాన్ ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా భారత్‌లో అన్ని నగరాల్లో ఐఎస్ఐ ఏజెంట్లను పెట్టుకునేది. హైదరాబాద్‌నగరంలో సహా, పోలీస్ అధికారులపై తీవ్రవాదులు దాడులు చేశారు. దిల్‌సుఖ్ నగర్, గోకుల్‌చాట్‌సహా నగరంలో 3 చోట్ల ఉగ్రదాడులు జరిగాయి. పాక్ ఉగ్రదాడులు చేస్తే భరించడం తప్పా, పాకిస్తాన్ ఉగ్రవాదులను ఏమీ చేయలేని దుస్థితిలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది. ప్రధాని మోదీ నాయకత్వంలో ఉగ్రవాదుపై ప్రతీకారంగా సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ చేశాం. ఆపరేషన్ సింధూర్ లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకుంది బీజేపీ ప్రపంచ దేశాలతో భారత్‌పోటీ పడుతోంది. భారత్‌బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. ప్రపంచ దేశాలు ఏ సమావేశం నిర్వహించినా.. భారత ప్రధాని మోదీని తొలి వరుసలో చూసే స్థాయికి భారత్ ఎదిగింది.



ప్రభుత్వం. ప్రపంచ దేశాలు నివ్వెర పోయేలా మన సైనికులు ఆపరేషన్‌సింధూర్ ను సక్సెస్ చేశారు. హైదరాబాద్ నుంచి.. ఎక్కడికెళ్లినా ప్రపంచస్థాయి రోడ్లు ఉన్నాయి. తెలంగాణలో కొత్తగా 33 జిల్లాలైతే చాలా తక్కువ సమయంలో 32 జిల్లాల్లో రోడ్లను జాతీయ రోడ్లకు అనుసంధానం చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లకు నిధులు, మహిళా సంఘాలకు లోన్లు జీపీలకు నిధులు, భారత దేశంలో నేషనల్ హైవేల నిర్మాణం జరిగింది.

తెలంగాణలో 1.50 లక్షల కోట్ల రూపాయలతో జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోంది. 40 రైల్వే స్టేషన్లు ఏకకాలంలో ఆధునీకరిస్తున్నాం. కాంగ్రెస్ పాలనలో ఒక్క రైల్వే స్టేషన్ ను కూడా డెవలప్ చేయలేదు. దేశవ్యాప్తంగా 1300 రైల్వే స్టేషన్లను అత్యద్భుతంగా నిర్మిస్తున్నాం. విదేశీ ఎగుమతులు, ఐటీ, డిఫెన్స్ ఎగుమతుల్లో కరోనా సమయంలో 80 కోట్ల ప్రజలకు ఈరోజు వరకు కూడా ఉచిత రేషన్ ఇస్తున్నాం. 140 కోట్ల మంది ప్రజలకు కరోనా వ్యాక్సిన్‌ఇచ్చాం . త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ ఒక కుటుంబం బారినపడి బలైంది. ధనికరాష్ట్రం లక్షల కోట్ల అప్పులపాలైంది. దాంతో కేసీఆర్ ను వద్దనుకొని ఆరు గ్యారంటీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేస్తే.. గడిచిన ఏడాదిన్నరలో ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసింది. మహిళలు, రైతులు, నిరుద్యోగ యువత, దళితులు ఇలా అందర్నీ మోసం చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. తెలంగాణకు మేలు జరగాలంటే... అమరుల త్యాగాలు ఫలించాలంటే ప్రధాని మోదీ నేతృత్వంలో బీజేపీతోనే సాధ్యం. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలంగాణలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం' అని కిషన్ రెడ్డి అన్నారు.

# రాజకీయ అక్కసు..

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ విషప్రచారం

## మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆగ్రహం

సమైక్య రాష్ట్రంలో నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను నిర్మించడానికి రెండు దశాబ్దాలు పట్టిందని, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు



నిర్మాణానికి 40 ఏండ్లు పట్టిందని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. కేసీఆర్ మూడున్నరేండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి, ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారని తెలిపారు. అద్భుతమైన ప్రాజెక్టును ఆయన కట్టి చూపితే ఆంధ్ర మీడియా, కొందరు నాయకులు విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ అక్కసుతో, కుసంస్కారంతో కాళేశ్వరాన్ని తప్పుబడుతున్నారని ఆరోపించారు. దెబ్బతిన్న మూడు పిల్లర్లను మరమ్మతు చేయకుండా ఎందుకు వదిలేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కేవలం ఆంధ్రకు మేలు చేసేలా వ్యవహరిస్తున్నదని, తెలంగాణ ప్రజలు కూడా పన్నులు కడుతున్నారనే విషయాన్ని మరువొద్దని కోరారు. టీఎంసీ, క్యూసెక్, ప్రాజెక్ట్ అంటే తెలియని వాళ్లు కాళేశ్వరం గురించి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాజెక్టు కోసం ప్రతిపాదనలు పంపగానే కేంద్రం అనుమతి ఇస్తుందని, తెలంగాణలో కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతున్నదని మండిపడ్డారు. తెలంగాణలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులకు ఈ ప్రాంత నీళ్ల గోస పట్టదా? అని నిలదీశారు. తెలంగాణ గొంతెండుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఏపీ మీద ప్రేమ ఉండొచ్చు, కానీ తెలంగాణ ఆగం అవుతుంటే పట్టించుకోరా? అని ప్రశ్నించారు. 90 శాతం పూర్తయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై ఇప్పటికీ సమీక్ష చెయ్యలేదని, పూర్తిచేసేందుకు కనీస ప్రయత్నమూ చేయడం లేదని మండిపడ్డారు. తెలంగాణ సోషల్ ఫౌండేషన్ (టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఫౌండేషన్ చైర్మన్ ఒంటెద్దు నర్సింహారెడ్డి అధ్యక్షతన 'తెలంగాణ జలవనరులు-వ్యవసాయం-నాడు, నేడు, రేపు' అన్న అంశంపై జరిగిన

ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సాగునీటి రంగనిపుణులు శ్రీధర్‌రావు దేశ్‌పాండే, ప్రముఖ పాత్రికేయులు పరాంకుశం వేణుగోపాల స్వామి, తెలంగాణ గ్రంథాలయ పరిషత్ పూర్వ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్, విశ్రాంత ఇంజినీర్ల సంఘం ప్రధాన కార్యదర్శి తన్నీరు వెంకటేశం, తెలంగాణ కల్లుగీత కార్పొరేషన్ పూర్వ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, ముక్కాల రవీందర్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు.

# సిబ్బందిని కోల్పోవడం బాధాక రం

## గుండెపోటుతో కానిస్టేబుల్ పద్మా వార్ ప్రకాష్ మృతి

## కానిస్టేబుల్ అంతః క్రియలలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్

## మ హాజన్తక్షణ సహాయం కింద కుటుం బ సభ్యులకు 30,000 ఆర్థిక సహాయం

## కుటుంబ సభ్యులకు జిల్లా పో లీస్ యంత్రాంగం

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 22, (ప్రజా జ్యోతి)ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న 1998 బ్యాచ్ కు సంబంధించి న కానిస్టేబుల్ పద్మావార్ ప్రకాష్ ఉట్నూరు నుండి ఆదిలాబా ద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు కోర్టు విధుల నిమిత్తం వస్తున్న సందర్భంలో ప్రయాణంలో బ స్సు లో గుండెపోటు రావడం తో ఇంద్రవెల్లి వద్దకు రాగానే అంబులెన్స్ లో ఆదిలాబాద్ లోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. బస్సులో ప్రయాణికులు సిబ్బంది సిపిఆర్ చేసి బతికిం చే ప్రయత్నం చేసినా ఎలాంటి ఉపయోగం లేక పోయింది. ఆ స్పత్రి వర్గాలు ప్రకాష్ మరణించినట్లు ధృవీకరించారు. ఈ సందర్భంలో ఉట్నూర్ టౌన్ కు చెందిన ప్రకాష్ అంతక్రియలలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ స్వయంగా పాల్గొని పార్తివదేహానికి పూలతో నివా ళులర్పించారు. ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బందిని కోల్పోవడం బాధా కరం అని తెలుపుతూ, యుక్త వయస్సులో ఎలాంటి అనారో గ్య బారిన పడకుండా సిబ్బంది వ్యాయామం నిర్వహిస్తూ ఆరో గ్యాన్ని కాపాడుకుంటూ ఉండా లని తెలిపారు. తక్షణ సహా యం కింద కుటుంబ సభ్యుల కు అంత్యక్రియల ఖర్చుల నిమి త్తం 30 వేల రూపాయలను అందజేశారు. కుటుంబ సభ్యు లకు ఎలాంటి అసౌకర్యం కలిగిన, ఎలాంటి సమస్యలు న్నా జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. స్వర్గస్తులైన ప్రకాష్ కు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమా ర్తె ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు సిహెచ్ కరుణాకర్ రావు, జి మొగిలి, ఎస్సై మనో హర్ సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.



# సన్నగిల్లుతున్న యూఎస్ ఆశలు

సంస్కృతి, అక్కడి ప్రభుత్వ సంస్థలు లేదా వారి సిద్ధాంతాల పట్ల శత్రుపూరిత వైఖరి ఉన్న దరఖాస్తుదారులను గుర్తిస్తారు. అలాగే అమెరికా జాతీయ భద్రతకు ముప్పు కలిగించే విధంగా ఉన్నవాళ్లను, లేదా హింసకు పాల్పడే వారిని తిరస్కరిస్తారు. అమెరికన్ యూనివర్సిటీలను సేఫ్‌గా ఉంచడం, కీలక సమాచారాన్ని అక్కడి నుంచి దొంగిలించడం, అమెరికా రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌ను మిస్‌యూజ్ చేయడం, రాజకీయ లేదా ఇతర కారణాల కోసం తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం వంటి కార్యకలాపాలను నివారించడం కోసమే ఈ




కొత్త నిబంధలను తీసుకొచ్చినట్లు స్టేట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. ఈ నిబంధనల వెనుక అంతర్జాతీయ భద్రతకు సంబంధించిన ఆందోళనలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మూడు రకాల వీసాలకు దరఖాస్తు చేసుకునే వారందరికీ ఈ కొత్త నిబంధనలు వర్తిస్తాయి. అమెరికా పౌరులు తమ దేశాన్ని, ముఖ్యంగా వీసా వ్యవస్థను సేఫ్‌గా ఉంచాలని తమ ప్రభుత్వం నుంచి ఆశిస్తున్నారని స్టేట్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది. అప్లికెంట్స్ తమ సోషల్ మీడియా అకౌంట్లను పబ్లిక్‌గా ఉంచడానికి నిరాకరిస్తే వారికి ఇబ్బందులు తప్పవని స్టేట్ డిపార్ట్‌మెంట్ స్పష్టం చేసింది. ప్రస్తుతం అప్లికేషన్ ప్రాసెస్ జరుగుతున్న వారికి కూడా ఈ కొత్త నిబంధనలు వర్తిస్తాయి. ఒకవేళ అకౌంట్లోని కొన్ని భాగాలు 'ప్రైవేట్'గా లేదా ఇతరత్రా రెస్ట్రిక్షన్స్ ఉంటే, కోరిన సమాచారాన్ని అందించడంలో అప్లికెంట్ ఫెయిల్ అయినట్లుగా పరిగణించాలని స్టేట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. ఈ నేపథ్యంలో యూఎస్ వెళ్లి చదువుకోవాలి అనుకునేవారు తమ ఆన్‌లైన్ యాక్టివిటీలతో మరింత జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఆదిలాబాద్‌లో భూమి లావాదే వీలో మోసం,

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 22, (ప్రజా జ్యోతి)ఆదిలాబాద్ లో ఓ భూమి లావాదేవీలో మోసం, బెదిరింపు కే సు నమోదైనట్లు మావల సిఐ కే స్వామి తెలిపారు. విడతల వారీగా చెల్లించిన డబ్బు తో ప్లాటు కొనుగోలు చేయగా రిజి స్ట్రేషన్ చేయకుండా మోసం చేశారని, దీంతో మావల పోలీ స్ స్టేషన్ లో ముగ్గురు పై కేసు నమోదు చేసి విచారణ జరు పుతున్నట్లు సిఐ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా మావల పో లీసులు క్రైం నం. 293/ 2025 కింద ఐపిసి సెక్షన్‌లు 420 (మోసం), 290 (ప్రజా అసౌక ర్యం), 506 (బెదిరింపు) రీడ్ వి త్ 34 ప్రకారం కేసును నమో దు చేశారు. ఈ కేసు 2011లో జరిగిన భూమి కొనుగోలు లావాదేవీకి సంబంధించిన మో సం,బెదిరింపులపై నమోదైంది.ఆదివారం సాయంత్రం 4 గం టలకు రిక్షా కాలనీ, ఆదిలా బా ద్‌కు చెందిన 46 సంవత్సరాల చేనేత పనిచేసే యములావార్ సవిత అనే మహిళ ఈ ఫిర్యా దు ఇచ్చారు.ఫిర్యాదు వివరాల ప్రకారం, 2011లో సవిత భర్త యము లావార్ నారాయణ (ఇప్పుడు మరణించినవారు) ఖానాపూర్ లోని కెఆర్ కె కాలనీ, సర్వే నం బరు 68/44లోని ప్లాట్ నం. 114 & 115ని వి. రజిని (ఆధి నాథ్ భార్య) నుండి రూ. 1,00, 000 కి కొనుగోలు చేశారు. ఈ మొత్తాన్ని ఆధినాథ్ అతని స



హచరుడు అందాల వెంకట స్వామికి విడతలుగా చెల్లించ గా, వీరి ద్దరూ వి.రజి నిలు రశీ దులు ఇచ్చారని ఫిర్యాదు దా రు తెలిపారు. ఈ లావాదేవీల న్నీ ఫిర్యాదు దారుడైన ఆమె కుమారుడు యములావార్ ప్రణయ్ కుమార్ సమక్షంలో జ రిగాయని పేర్కొన్నారు. ఫిర్యా దులో ఆమె తెలిపిన మేరకు, 2012లో ఆమె భర్త




రోడ్డు ప్ర మాదంలో మరణించారు. అ ప్పటి నుండి తాము భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి చే సిన అనేక ప్రయత్నాలు విఫల మయ్యాయి. అభియోగంలో పేర్కొన్నవారు – ఎ1) వి. రజి ని, ఎ2) ఆధినాథ్, ఎ 3) అం డా ల వెంకటస్వామి –తమ బాధ్యతను ఒప్పుకోవడంలేదు. మోసపూరితంగా వ్యవహరి స్తూ పేర్లు మారుస్తూ తప్పించు కుంటున్నారని ఆరోపించారు. తదుపరి, ఆధినాథ్ (ప్రగతి స్కూల్ ప్రిన్సిపల్) తనను అ భ్యంతరకరమైన భాషలో దూ షించి, తన కుమారుడిని తిడు తూ ప్లాట్ రిజిస్ట్రేషన్ విషయా న్ని చర్చించడానికి నిరాకరించా దని ఆమె వాపోయారు.భర్త మరణానంతరం తన కుటుం బం ఆర్థికంగా భావోద్వేగ పరం గా క్షీణించిందని, ఇటువంటి పరిస్థితుల్లో డబ్బు తిరిగి ఇ వ్వాలని చేసిన విజ్ఞప్తులను కూడా వారు పట్టించుకోలేదని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో తాము మోస పోయామ ని ఆమె గ్రహించి మిన్న కున్నా రు. ప్రాథమిక సమాచారం ప్రకా రం, ఎ1 (వి. రజిని) ఎ 2 (ఆ ధినాథ్) ఇంతకు ముందు రెం డు సుట్ కేసు లకు సంబం ధించి ముడి పడ్డట్లు అనుమా నాలు ఉన్నట్లు తెలుస్తోంది.మావల పోలీసులు కేసును ద ర్యాప్తు ప్రారంభించారు. దర్యా ప్తులో తదుపరి వివరాలు అం దించబడతాయి అని మావల సీఐ కె స్వామి తెలియజేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967